بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

బదర్ (Telugu) వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 9

సంచిక : 31-32

వార్షిక చందా 600/-రూ॥

01-08ఆగష్టు 2024 క్రీ, శ. 01-08 జహూర్ 1403 హి, శ. 25 ముహర్రం - 02 సఫర్ 1446 హి,ఖ.

**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

اِنَّ اللّٰہَ وَمَلٰٓئِکَتَہٗ یُصَلُّوۡنَ عَلَی النَّبِیِّ ؕ یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا صَلُّوۡا عَلَیۡہِ وَسَلِّمُوۡا تَسۡلِیۡمًا ﴿۵۷﴾

**అనువాదం:** అల్లాహ్, అతని దేవదూతలు నిశ్చయముగా సందేశహరుని పై దయానుగ్రహములు పంపుదురు. ఓ విశ్వాసులారా! మీరు కూడ అతనిపై దరూద్, సలాంలను తరుచుగా పంపుడు. (అహ్జాబ్: 57)

**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

# సీరతున్నబి (స) సంచిక....

**ఆధ్యాత్మికను నెలకొల్పడం దృష్ట్యా నిస్సందేహముగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదమ్‌నకు ప్రతిరూపమని, వాస్తవానికి వారే అసలైన ఆదమ్ అని కూడ చెప్పవచ్చును. ఎందుకనగా వారి ద్వారనే మానవ సర్వ సుగుణాలన్నియు అథమ స్థాయి నుండి పరిపూర్ణ స్థాయికి చేరుకున్నాయి. అదే విధముగా సత్కార్య శక్తులన్నియు తమ తమ సామర్థ్యములను ప్రదర్శించ సాగాయి. మానవ స్వాభావిక అంశాలన్నియు పరిణితి చెందాయి. కేవలం కాలరీత్య చివరిగా వచ్చినందుకే కాకుండా, నిజానికి వారి ద్వార ప్రవక్తుత్వ మహత్యములన్నియు పరిసమాప్తం చెందినందున వారు ఖాతమునబియ్యీన్‌గా నిలిచారు.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశము:**



మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యాను ప్రకటించుటలో ఒక గొప్ప సంస్కర్తగా నిలిచారు. కనుమరుగైన సత్యాన్ని మరల వారు ప్రపంచంలోకి తీసుక వచ్చారు. ఈ ఘనకార్యములో మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సాటి మరే ప్రవక్త నిలువడు. వారు ఒక గాఢాంధకారమైన ప్రపంచాన్ని పొందారు. తమ అవతరణతో అట్టి అంధాకార ప్రపంచాన్ని కాంతులు వెదజల్లు ప్రపంచంగా మార్చినారు. ఏ జాతిలో వారు అవతరించారో ఆ జాతి ప్రజలందరు అన్యారాధనల ఆలోచలన్నింటిని వీడి దైవ ఏకత్వము స్వీకరించు స్థాయి వరకు, కేవలం ఆ స్థాయికే పరిమితం కాకుండా విశ్వాసపు అత్యున్నత స్థాయికి చేరుకునే వరకు వారు మృతి చెందలేదు. వారి ద్వార నెలకొల్పబడిన విశ్వసనీయత, విధేయత, విశ్వాసపు కార్యములకు ఉదాహరణలు ప్రపంచంలో మరెక్కడ కనిపించవు. ఇంతగొప్ప విజయం, సోపానం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కాకుండ మరే ప్రవక్తకు దక్కలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వానికి ఇదే ఒక గొప్ప నిదర్శనం. ఒక యుగమే గాఢాంధకారంలో మునిగి మరియు స్వాభావికంగా ఒక సంస్కర్త కోసం తీవ్రంగా ఎదురు చూస్తున్న సమయంలో వారు అవతరించారు, ఈ లోకంలోకి వచ్చారు. ఆపై లక్షలాది మంది అన్యారాధనలను, విగ్రహారధనలను వీడి, ఏకేశ్వరుడిని మరియు సన్మార్గమును అవలంభించిన తరువాతనే ఈ ప్రపంచం నుండి వెళ్ళి పోయారు. నిజానికి ఇంత గొప్ప సంపూర్ణ సంస్కరణ వారికే సాధ్యమైనది. వారు ఒక ఆటవిక స్వాభావిక జాతికి, ఒక విచక్షణ రహిత సమాజానికి మానవత్వపు సుగుణాలను అలవర్చినారు. ఇతర పదాలలో చెప్పదల చినచో పాశవిక జాతిని మానవజాతిగా తీర్చి దిద్దినారు. మానవజాతిని విద్యావంత సమాజంగా తీర్చి దిద్దినారు. విద్యావంత సమాజాన్ని దైవజనుల సమాజంగా తీర్చిదిద్దినారు. అలా వారిలో ఆధ్యాత్మికతను నింపారు. ఆపై నిజమైన దైవంతో వారికి అనుబంధాన్ని పెంచారు. ఫలితముగా వారు దైవ మార్గంలో మేకల వలే తమను తాము సమర్పించుకున్నారు. చీమలే వలే కాలు క్రింద నలుపబడ్డారు. కాని వారు తమ విశ్వాసాన్ని వదులుకోలేదు. నిజం చెప్పదలచినచో ప్రతి క్లిష్ట సమయంలో వారు తమ విశ్వాసంను బలపర్చుకుంటూ ముందుకు వెళ్ళారు. కావున ఆధ్యాత్మికను నెలకొల్పడం దృష్ట్యా నిస్సందేహముగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదమ్‌నకు ప్రతిరూపమని, వాస్తవానికి వారే అసలైన ఆదమ్ అని కూడ చెప్పవచ్చును. ఎందుకనగా వారి ద్వారనే మానవ సర్వ సుగుణాలన్నియు అథమ స్థాయి నుండి పరిపూర్ణ స్థాయికి చేరుకున్నాయి. అదే విధముగా సత్కార్య శక్తులన్నియు తమ తమ సామర్థ్యములను ప్రదర్శించ సాగాయి. మానవ స్వాభావిక అంశాలన్నియు పరిణితి చెందాయి. కేవలం కాలరీత్య చివరిగా వచ్చినందుకే కాకుండా, నిజానికి వారి ద్వార ప్రవక్తుత్వ మహత్యములన్నియు పరిసమాప్తం చెందినందున వారు ఖాతమునబియ్యీన్‌గా నిలిచారు. వాస్తవానికి వారు దైవ లక్షణాలన్నింటికి సంపూర్ణ ప్రతీక. అందుకే వారి ధర్మశాస్త్రం హెచ్చరింపులు, శుభవార్తలతో నిండియున్నది. ఈ కారణం చేతనే వారికి ముహమ్మద్ మరియు అహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని రెండు నామములు గలవు. వారి ప్రవక్తుత్వానికి ఎలాంటి పరిధి లేదు. వారు ఆది నుండి ప్రపంచం మొత్తానికి ప్రవక్తయే.

**(లెక్చర్ సియాల్కోట్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 206)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

## సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లలాహు అలైహి వసల్లం గారి అమోఘమైన ఖ్యాతి, అద్భుతమైన వైభవం.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల ఆధారముగా.**

తమ ప్రియతమ నాయకులైన సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవమును, ఖ్యాతిని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాం గారు గుర్తించిన విధముగా మరెవరు కూడ గుర్తించలేదు. సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవమును, ఖ్యాతిని గూర్చి వారి (అ)కి లభించినంత విజ్ఞానం మరెవరికి లభించలేదు. సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి గల ప్రేమాభిమానాలను వారు (అ) చూపినంచినట్లుగా మరెవరు చూపించలేదు. ఇది కేవలం ప్రకటన మాత్రమే కాదు, వాస్తవం కూడ. ఇది ఎంత ఖచ్చితమైన వాస్తవం అనగా దీనిని ఎవరు కూడ తిరస్కరించలేరు. సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారి (అ)కి ఉన్నటు వంటి ప్రేమాభిమానాలు వారి (అ) రచనల, పద్యాల, గద్యాల రూపంలో వెలువడినట్లుగా మరెవరి నుండి వెలువడలేదు. వారి శత్రువులు కూడ వారి రచనలను, పద్యాలను చదవకుండా తమను తాము నిగ్రహించుకోలేనంతటి మాధుర్యం వాటిలో గలదు. ఒకవేళ ఎవరైన మా ప్రకటన తప్పు అని భావించినచో మేము మా ప్రకటన సత్యతకు ఆధారాలను ప్రవేశపెట్టుటకు కూడ సిద్ధముగా ఉన్నాము. వారు (అ) ఎంతో గొప్ప పరాక్రవంతుడిగా ముందుకువచ్చి సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి ధర్మముపై చేయబడిన ఆరోపణలను గత 1400ల సంవత్సరాలలో ఎవరు సహసించని విధముగా విజ్ఞతతో కూడిన సమాధానాలతో త్రోసిపుచ్చారు. ఎవ్వరు కూడ సహసించలేరు. మరెవరికి కూడ అంతటి శక్తి సామర్థ్యములు లేవు. ఎందుకనగా ఖుర్ఆన్ మరియు అహదీస్‌ల దృష్ట్యా ఈ కార్యము కేవలం వారు (అ) మాత్రమే చేయవలసి ఉండెను. ఖుర్ఆన్ సూక్తి **లి యుజ్‌హిరహు అల ద్దీని కుల్లిహీ** ని విశ్లేషిస్తూ ఉలమాలు " **ఇస్లాంకు అంతర్జాతీయ స్థాయి విజయం మహ్ది కాలంలోనే చేకూరుతుంది** " అని పేర్కొన్నారు. కావున ఏ మసీహ్ మరియు మహ్ది అవతరించెదరని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు భవిష్యవాణి చేశారో ఆ మసీహ్ మరియు మహ్దిని తానే అని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారు ప్రకటించుకున్నారు. అతను అవతరించిన తరువాత విశ్వాసాన్ని భూమండలంపై పున:స్థాపించును. కావున ఏ స్థాయిలో వారు (అ) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును కాపాడుతూ వచ్చారో, ఆ పనిని కేవలం వారు ఒక్కరు మాత్రమే చేయవలసి ఉండెను. ఇస్లాం వైభవాన్ని చాటి చెప్పడానికి వారు (అ) రచించినట్లుగా గత 1400ల సంవత్సరాల కాలంలో మరెవరు కూడ రచించలేదనే విషయాన్ని మిత్రువులు, శత్రువులు అందరు అంగీకరిస్తారు. మేము తెల్పినట్లుగా మరెవ్వరుకూడ రచించలేరు. ఎందుకనగా ఈ సామర్థ్యం, శక్తి అల్లాహ్ మరియు ప్రవక్త (స) నుండి కేవలం వారికి మాత్రమే లభించినది. నేటి కాలపు ఇమాం మసీహ్ మరియు మహ్దిని విశ్వసించు భాగ్యమును, అదృష్టమును అల్లాహ్ తాలా ముసల్మానులకు అనుగ్రహించుగాకా!. ఈ మసీహ్ మరియు మహ్ది ద్వారనే ఇస్లాంకు విజయం లభించును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నత వైభవాన్ని, స్థాయిని తెల్పునట్టి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని రచనలను క్రింది భాగంలో మేము మీ ముందు పేర్కొనుచున్నాము.

వేలాది ఆపదలు ఎదురవ్వుచున్నప్పటికి, లక్షలాది మంది శత్రువులు, వ్యతిరేకులు, భయపెట్టువారు అడ్డునిలబడినప్పటికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రవక్తృత్వ ప్రకటనపై తొలి రోజు నుండి చివరి రోజు నిలకడగా, సుస్థిరముగానే ఉన్నారు. విజయం పట్ల నిరాశను గొల్పు కష్టాలను, బాధలను కొన్ని సంవత్సరాల వరకు చవిచూశారు. రోజురోజుకు ఆ కష్టాలు, బాధలు పెరిగిపోతుండేవి. వాటిపై సహనాన్ని ప్రదర్శించినను ఏదేని ప్రాపంచిక ప్రయోజనం చేకూరుతుందా? అని చూసిన అటువైపు కూడ నిరాశయే కనిపించసాగెను. నిజానికి ప్రవక్తృత్వ ప్రకటన చేసిన తరువాత వారు స్వయముగా తమ స్వహస్తాలతో తమ పూర్వపు సన్నిహితులను కూడ కోల్పోయారు. ఒకేఒక ప్రకటన చేసి లక్షలాది విభేదాలను కొనితెచ్చుకున్నారు. వేలాది ఆపదలను తమపై వేసుకున్నారు. జన్మస్థలం నుండి వలస వెళ్ళవలసి వచ్చింది. హత్యచేయడం కోసం వెంబడించడం జరిగింది. ఇళ్ళు, సామాగ్రి నాశనం చేయబడ్డాయి. పదే పదే విష ప్రయోగం చేయబడింది. శ్రేయోభిలాషులు, దుష్టులుగా మారిపోయారు. మిత్రులు శత్రువులుగా మారిపోయారు. చాలా కాలం వరకు ఎన్నో ఇబ్బందులను, కష్టాలను భరించవలసి వచ్చింది. ఇంతకాలం నిలకడగా ఉండడం ఒక మోసకారికి, ఒక కల్పితుడికి ఏ మాత్రం సాధ్యం కాదు. చాలా సంవత్సరాలు గడిచిన తరువాత ఇస్లాంకు ఘన

## విషయ సూచిక


| ఆంశం: | పుట |
|---|---|
| సీరతున్నబి (స) | 01 |
| సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి అమోఘమైన ఖ్యాతి, అద్భుతమైన వైభవం. | 02 |
| జుమా ప్రసంగం | 03 |
| ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కంటే గొప్ప ప్రవక్త. (హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి రచనల నుండి సేకరణ) | 10 |
| అనుచరుల జీవిత చరిత్ర: హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహ్ తాలా అన్‌హు, హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజియల్లాహ్ తాలా అన్‌హు. | 14 |
| ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సద్గుణములు. | 18 |
| వైభవోపేతమైన మక్కా విజయం. | 20 |


విజయం లభించినప్పుడు, ఆ సంపన్న మరియు వైభవపు రోజులలో ఏ మాత్రం ధనంను ప్రోగుచేసుకోలేదు. ఏ భవనాన్ని నిర్మించుకోలేదు. ఎలాంటి కోటను కట్టించుకోలేదు. ఎలాంటి విలాసవంతమైన, ఐశ్వర్యమును తలపించు సామాగ్రిని ఉపయోగించలేదు. ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలను పొందలేదు. ఎంత సంపద వచ్చిన మొత్తం సంపదను పేదలలో, నిరాశ్రయులలో, వితంతువులలో, ఋణగ్రస్తులలో పంచిపెట్టి వారికి మేలు చేశారు. ఏనాడు ఒక్కపూట కూడ కడుపు నిండ భోజనం చేసినది లేదు. తమ స్వచ్ఛమైన మాటలతో దైవ ఏకత్వంను గూర్చి ప్రచారం చేస్తూ, విగ్రహారాధనలో మునిగిపోయిన జాతులన్నింటిని, వర్గీయులందరిని తమకు వ్యతిరేకులుగా చేసుకున్నారు. తమవారిని, వంశీయులను విగ్రహారాధన నుండి నిలువరించి అందరి కంటే ముందుగా వారినే శత్రువులను చేసుకున్నారు. యూదులతో కూడ సంబంధాలను తెంచుకున్నారు. ఎందుకనగా వారిని కూడ రకరకాల మానవ పూజలనుండి, సన్యాసుల పూజల నుండి, దుష్కార్యముల నుండి నిలువరించారు. ........... ఇప్పుడు న్యాయబద్ధతతో మీరే చెప్పండి, ప్రపంచాన్ని శాసించాలనుకునే వారు ఇలాంటి మార్గాలనే ఎంచుకుంటారా?.

**(బరాహీనే అహ్మదియ్య భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పేజి 108)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యున్నత స్థాయికి చెందిన ఖచ్చిత వ్యక్తిత్వం మరియు స్వచ్ఛమైన మనస్సు, దేవుని కోసం ప్రాణాలను అర్పించే తత్వం, మానవజాతి సహాయ సహకారాల నుండి ముఖము త్రిప్పుకునే స్వభావం, కేవలం అల్లాహ్ పైనే పూర్తి విశ్వాసంను కల్గిన మహోన్నతులు. వారు దేవుని అభీష్టం, ప్రీతిలో లీనమై దైవ ఏకత్వపు ప్రచారం చేసినచో ఎలాంటి కష్టాలు ఎదురైతాయో? విగ్రహారాధుల చేతిలో ఎన్ని బాధలను భరించవలసి వస్తుందో? అనే విషయాలను ఏమాత్రం పట్టించుకోలేదు. నిజం చెప్పదలచినచో అన్ని బాధలను, కష్టాలను, దౌర్జన్యాలను నిగ్రహంతో భరిస్తూ, తమ దైవపు ఆదేశాన్ని తూచ తప్పకుండా పాటిస్తూ వచ్చారు. కృషి చేయుటకు, ప్రసంగం చేయుటకు, హితోపదేశం చేయుటకు కావలసిన నిబంధనలన్నింటిని వారు పాటించారు. భయపెట్టువారెవరిని కూడ వారు లెక్కచేయలేదు. మేము నిజాన్ని చెబుతున్నాము. ప్రవక్తలందరి జీవిత ఘట్టాలలో ఇలాంటి భయంకరమైన ఘటనలు ఎవరి జీవితంలోనైన జరిగినట్లు మరల వారు అల్లాహ్‌పై పూర్తి విశ్వాసాన్ని పెంచుకుంటూ మానవ ఆరాధనను స్పష్టముగా బహిష్కరిస్తూ, ఇంతమంది శత్రువులను తయారు చేసుకుంటూ ఆపై ఇంతటి నిశ్చలత్వంతో, నిలకడతో నిలబడినట్లు ఏ ప్రవక్త జీవితం నిదర్శనంగా లేదు.

**(బరాహీనే అహ్మదియ్య భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పేజి 111)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలాయొక్క ప్రత్యేక సహాయ సహకారాలు అందుతున్నాయని నిరూపించే వేలాది సంఘటనలు సాక్ష్యముగా ఉన్నాయి. ఉదా॥ ప్రతీ జాతి సిరిసంపదలను, సైనిక బలమును, విజ్ఞానమును కల్గియున్న కాలంలో ఒక పేదవాడు, బలహీనుడు, నిరక్షరాస్యుడు, అనాథ, ఒంటరివాడు, ఖచ్చితమైన ఆధారములతో కూడిన, స్పష్టమైన వాదనలు కల్గిన ఉజ్వల విద్యను తీసుకొచ్చి అందరి నోరును మూయించడం ఆశ్చర్యమునకు గురి చేయు సంఘటన కాదా?. వివేకవంతులుగా పేరుగాంచిన గొప్పవారి, తత్వవేత్తలుగా ప్రాచుర్యం పొందిన వారి తప్పిదాలను, పొరపాట్లను వెలుగులోకి తీసుకవచ్చి, నిస్సహాయుడు, నిరాశ్రయుడైనప్పటికి తమ సామర్థ్యమును చూపి రారాజులనే వారి సింహాసనాల నుండి నేలకూర్చినారు. వారి స్థానంలో పేదవారిని కూర్చొబెట్టినారు. ఒకవేళ దేవుని సహాయ సహకారం కానిచో మరేమిటి?. దేవుని సహాయ సహకారాలు లేకుండానే విజ్ఞానం, వివేకం, అంగబలం, అర్థబలంతో ప్రపంచం మొత్తాన్ని జయించడం సాధ్యమేనా?.

**(బరాహీనే అహ్మదియ్య భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పేజి 118).**

# జుమా ప్రసంగము

ఇది రంజాన్ మాసం యొక్క ప్రాముఖ్యత, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ నెలలో మనకు పరిపూర్ణమైన ధర్మశాస్త్రాన్ని అవతరింపజేశాడు. అంతేగాకా ఈ గ్రంథంలో, ఉపవాసం యొక్క బాధ్యత మరియు అనేక ఇతర ఆరాధన పద్ధతుల గురించి మనకు బోధించడం జరిగింది.

హజ్రత్ జిబ్రాయిల్ అలైహిస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు రమజాన్ మాసంలో అప్పటి వరకు ఎంత పవిత్ర ఖురాన్ అవతరించినా దాని మొత్తాన్ని పఠింపజేసేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం కాలపు చివరి రంజాన్‌లో పూర్తి ఖుర్‌ఆన్‌ను రెండుసార్లు పఠింపజేశారు.

కావున ఎవరైతే నిజమైన చిత్తశుద్ధితో ఈ మార్గదర్శకత్వాన్ని పొందాలని కోరుకుంటారో, వారి మేధో మరియు శారీరక సామర్థ్యాలు పెరుగుతాయి. ఇది పవిత్ర ఖురాన్ యొక్క వాగ్దానం. ఈ వాగ్దానమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. రండి నేను మీకు నేర్పుతాను. దానిని అర్థం చేసుకోండి. నేను నేర్పిన విధముగా మీరు దానిని నేర్చుకోండి.

ఒక వ్యక్తి సానుభూతి పరుడిగా, శ్రేయోభిలాషిగా మరియు సున్నితముగా, అభిమానంతో అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా మరియు విశ్వాసంతో ఈ మార్గం వైపు పిలుస్తున్నందుకు అట్టి వ్యక్తిని వీరు అబద్ధీకుడు మరియు మోసగాడు అని పిలుస్తారు. వారి జాతికి ఇంతకంటే దయనీయ స్థితి ఏముంటుంది?.

దేవుడు ఉన్నాడని మరియు పాపాత్ముడు అతడి శిక్ష నుండి తప్పించుకోలేడని దృఢమైన విశ్వాసాన్ని పెంపొంది ంచుకునే వ్యక్తి (నిబంధన ఏమిటనగా సంపూర్ణ జ్ఞానం ఉండాలి కాని నామ మాత్రపు జ్ఞానం ఉండకూడదు. అట్టి వ్యక్తి) నిస్సందేహంగా పాప మార్గం నుండి తమను తాము రక్షించుకుంటాడు. పవిత్ర ఖురాన్ ద్వారా మనకు తెలుపబడిన మోక్షానికి సంబంధించిన నిజమైన తత్వశాస్త్రం ఇది. కోరుకునే ప్రతి ఒక్కరు స్వీకరించవచ్చును.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్ యొక్క బోధనలను నిజంగా అర్థం చేసుకోవడానికి మరియు ఆచరించుటకు అనుగుణమైన భాగ్యమును ప్రసాదించుగాకా!. మనం ఎల్లప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు కృతజ్ఞులుగా, అతని మార్గదర్శకాల నుండి ప్రయోజనాన్ని పొందువారలను చేయుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనలను విశ్వాసంలో, దృఢ నిశ్చయంలో మరియు దైవభీతిలో పెంచునుగాకా!. మనం రమజాన్‌కే పరిమితం కాకుండా ఎల్లప్పుడూ పవిత్ర ఖురాన్ బోధనలకు అనుగుణంగా జీవించుదుము గాకా!.

విశ్వాసం కారణంగా ఖైదు చేయబడిన పాకిస్తాన్ మరియు యెమెన్‌లోని అహ్మదీయుల కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అహ్మదీలను తన రక్షణలో ఉ ంచుకొనుగాకా!. పాకిస్తాన్‌లోని సాధారణ పరిస్థితులను నెలకొల్పుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 22 మార్చి 2024, (22 అమాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ ۗ وَمَنْ كَانَ مَرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ۗ يُرِيْدُ اللّٰهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيْدُ بِكُمُ الْعُسْرَ ۫ وَلِتُكْمِلُوا الْعِدَّةَ وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰىكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ

“ మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణములతో, సత్యాసత్యముల తారతమ్యమును వివరించు అంశములతో, ఖుర్‌ఆన్ రమజాన్ మాసములో అవతరింపబడెను. కనుక మీలో ఎవరైనను ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించవలెయును. అనారోగ్యముగా ఉన్నవారు, ప్రయాణములో ఉన్నవారు తరువాతి రోజులలో ఉపవాస నియమును పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలెను. మీకు సౌకర్యము కలిగించుట అల్లాహ్ ఉద్దేశము. మీకు కష్టము కలిగించుట కాదు. కనుక (సౌకర్యముతో) సంఖ్యను పూర్తి చేయుగు. మీరు కృతజ్ఞులగుటకు అతడు ప్రసాదించిన హితోపదేశముతో అల్లాహ్ మహిమను కొనియాడుడు. (బఖర:186)

ఈ సూక్తిలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ రమజాన్ మాసం యొక్క ప్రాముఖ్యతను “మానవజాతికి మార్గదర్శకంగా ఖురాన్ అవతరింపజేయబడింది” అనే ఆధారంతో వివరించాడు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ గ్రంథములో అన్ని అంశాలను ప్రస్తావించి, అన్ని మార్గదర్శకత్వంలను నిర్ధేశించి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపు మానవజాతి ముందుకు సాగడానికి, సాతాను మార్గాలన్నింటిని గూర్చి హెచ్చరిస్తు, ప్రస్తుత మరియు భవిష్యత్తు విషయాల పట్ల మార్గనిర్దేశం చేస్తుంది, వాటి ప్రమాదాల గురించి హెచ్చరిస్తు, మరియు వాటి నుండి రక్షించబడే మార్గాని చూపుతూ, నాస్తికత్వాన్ని అధిగమించే పద్ధతులను బోధిస్తు, విగ్రహారాధన నుండి భయపెట్టుచూ, మరియు దాని నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో సూచిస్తు, మొత్తానికి ప్రస్తుత అంశాలను, లేదా పూర్వపు కాలపు గుణపాఠములను లేదా భవిష్యత్తులో తలెత్తు అంశములన్నింటిని గూర్చి ఖుర్‌ఆన్ మజీద్‌లో ప్రస్తావించి అల్లాహ్ తాలాతో తమ అనుబంధాన్ని పెంచుకునే మరియు మార్గదర్శకాలను స్థిరముగా ఉండే అన్ని మార్గాలను ఈ చివరి మరియు సంపూర్ణమైన, పరిపూర్ణమైన ధర్మశాస్త్రములో సంక్షిప్తంగా, పొందుపర్చినాడు. కావున ఈ అద్భుతమైన గ్రంథాన్ని తమ ప్రవర్తనా నియమావళిగా చేసుకొని, తదనుగుణంగా ప్రవర్తించి, తమ ప్రాపంచిక జీవితాలను అలాగే వారి పరలోక జీవితాన్ని అలంకరించుకునే వారు అదృష్టవంతులు. మీరు సత్యాన్ని స్వీకరించి, దానిపై దృఢంగా ఉంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన దాసుల పట్ల ప్రేమతో వ్యవహరించడాన్ని మీరు చూస్తారు.

ఇది రంజాన్ మాసం యొక్క ప్రాముఖ్యత, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ నెలలో మనకు పరిపూర్ణమైన ధర్మశాస్త్రాన్ని అవతరింపజేశాడు. అంతేగాకా ఈ గ్రంథంలో, ఉపవాసం యొక్క బాధ్యత మరియు అనేక ఇతర ఆరాధన పద్ధతుల గురించి మనకు బోధించడం జరిగింది.

ఈ మాసంలో ఉపవాసం విధిగావించబడింది మరియు పవిత్ర ఖురాన్ అవతరింపబడింది ఇవే రమజాన్ ప్రాముఖ్యతలు అని మనం పరిగణించినచో సరిపోదు. ఈ పూర్తి మార్గదర్శకత్వం గురించి ఖచ్చితమైన అవగాహన పొందనంత వరకు, దానిని మన కార్యాచరణగా మార్చుకోనంత వరకు (ప్రయోజనం చేకూరదు).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన సేవకుడు మరియు మసీహ్ మౌవూద్, మహ్దీ మౌవూద్ గారు ఈ అవగాహనను మనకు అందించినందుకు అహ్మదీయులమైన మనము అదృష్టవంతులం. అందువల్ల, దీని

కోసం, మనం హుజూర్ (అ) గారి పుస్తకాలు మరియు వ్యాఖ్యానాలను తప్పక చదవాలి, తద్వారా ఈ అద్భుతమైన గ్రంథం మరియు మార్గదర్శకత్వాన్ని అర్థం చేసుకోవచ్చును మరియు దాని ప్రకారం మనం నడుచుకోవచ్చును.

రేపు మసీహ్ మౌవూద్ దినోత్సవం. ఈ సందర్భముగా మనం చాలా క్రమబద్ధంగా జల్సాలు నిర్వహిస్తాము మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వాగ్దానం ప్రకారం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమనంను గూర్చి తెల్పుతుంటారు. వివిధ కోణాలలో ప్రసంగాలు చేస్తారు. కానీ, విశ్వాసం యొక్క పురోగతి ఈ స్థాయికే పరిమితం కాకూడదు. పవిత్ర ఖురాన్ వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు అందించిన సాహిత్య సంపదను చదవడం, అందుకు అనుగుణంగా నడుచుకోవడం మరియు వాటిని మన జీవితంలో భాగం చేసుకోవడం కూడా చాలా ముఖ్యమైనది, అలా కాకుండా మన విశ్వాసం సంపూర్ణం కాజాలదు. కృప అనే దైవిక లక్షణం ద్వారా, పవిత్ర ఖురాన్ వంటి గొప్ప గ్రంథాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేసి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనపై అపారమైన ఉపకారం చేశాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు బోధించారు. ఇక ఈ అనుగ్రహం నుండి ప్రయోజనం పొందడం మరియు దానిని మన రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం మన కర్తవ్యం. కాబట్టి, మనం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

రమజాన్ మాసంలో కేవలం ఉపవాసం ఉండటం, మన రోజువారీ ప్రార్థనలు చేయడం మరియు కొన్ని ఐచ్ఛిక (నఫిల్) ప్రార్థనలు చేయడంతో మనం రంజాన్ హక్కులను చెల్లించామని భావించుకోవద్దు. బదులుగా, పవిత్ర ఖురాన్‌ను జాగ్రత్తగా చదవడం, దాని ఆజ్ఞలను శోధించడం మరియు వాటిపై ఆచరించడం కూడా చాలా అవసరం.

దాని ఆజ్ఞలను వెతకడం చాలా అవసరం మరియు చాలా ముఖ్యం. మరియు ఈ అన్వేషణనే మనల్ని భగవంతుని దయను స్వీకరించే వారి నుండి అతని దైవిక కరుణా స్వాభావంను స్వీకరించుటకు అర్హులను చేస్తుంది.

పవిత్ర ఖురాన్‌పై లోతైన అవగాహనను పొందే మార్గాలను మరియు దాని శుభముల నుండి ఎలా ప్రయోజనం పొందవచ్చో చూపడానికి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు లెక్కలేనన్ని ఉపన్యాసాలను మరియు రచనలను , ఉపదేశాలను జ్ఞాపంగా వదిలారు. వాటిని చదవడం మరియు అమలు చేయడం ద్వారా మనం వాస్తవరూపంలో పవిత్ర ఖురాన్ యొక్క శుభముల నుండి ప్రయోజనం పొందువారము అవుతాము.

నేను ఈ రచనల నుండి కొన్ని సారాంశాలను మీ ముందు చదివి వినిపిస్తాను. కాని ముందుగా పవిత్ర ఖురాన్ పఠనం యొక్క ప్రాముఖ్యత గూర్చి నేను చెప్పాలనుకుంటున్నాను. ఇది చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా రంజాన్ మాసంలో, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ పవిత్ర ఖురాన్‌లోని ఒక పూర్తి భాగాన్ని అయినా పఠించడానికి ప్రయత్నించాలి. అప్పుడే వారు రమజాన్‌లో మొత్తం ఖుర్ఆన్ పఠనాన్ని పూర్తి చేయగలరు.

హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు రమజాన్ మాసంలో అప్పటి వరకు ఎంత పవిత్ర ఖురాన్ అవతరించినా దాని మొత్తాన్ని పఠింపజేసేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం కాలపు చివరి రంజాన్‌లో పూర్తి ఖుర్ఆన్‌ను రెండుసార్లు పఠింపజేశారు. (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ ఫజాయిలేఖురాన్, బాబ్ కానా జిబ్రిలు య'రుదు ఎల్-ఖుర్ఆనా 'అలా ఎన్-నబియ్యస్, హదీస్ 4998) అందువల్ల, ప్రతి వ్యక్తి పవిత్ర ఖురాన్ పఠనం యొక్క ప్రాముఖ్యతను గుర్తుంచుకోవాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ సూక్తిని ఆధారం చేసుకొని అనగా "షహరు రమజాన ల్లజి ఉన్‌జిలా ఫీహిల్ ఖుర్ఆన్" (బఖర:186) ఇలా తెలిపారు. "ఈ ఒక్క వాక్యం ద్వారా ఈ నెల యొక్క ప్రాముఖ్యత స్పష్టంగా కనిపిస్తుంది." మరో మాటలో చెప్పాలంటే, అటువంటి మహత్తర గ్రంథం అవతరించిన ధన్యమైన మాసం ఇది. హుజూర్ (అ) ఇలా తెలిపారు. "హృదయ ప్రకాశానికి ఇది సరైన నెల అని సూఫీలు పేర్కొన్నారు, (అంటే హృదయాన్ని ప్రకాశవంతం చేయడానికి మరియు సర్వశక్తిమంతుడైన దేవుని సామీప్యాన్ని సంపాదించడానికి ఇది అనువైన నెల అని అర్థం). ఈ మాసంలో అనేక ఆధ్యాత్మిక దర్శనాలను అనుభవిస్తారు. రోజువారీ ప్రార్థనలు ఆత్మను శుద్ధి చేస్తాయి మరియు ఉపవాసం దైవిక వ్యక్తీకరణల కోసం హృదయాన్ని సిద్ధం చేస్తుంది. స్వీయ శుద్ధీకరణ అంటే ఒక వ్యక్తి శరీరానికి సంబంధించిన అంతర్గత కోరికల నుండి దూరం అవుతాడు. దీని అర్థం ఒక వ్యక్తి తన హృదయంలో తలెత్తే చెడు మరియు పాపపు ఆలోచనల నుండి దూరంగా ఉంటాడు. మరియు, దైవిక అభివ్యక్తి కోసం హృదయాన్ని సిద్ధం చేయడం అనేది దేవుణ్ణి చూడగలిగేలా దర్శనాల తలుపు తెరవడాన్ని సూచిస్తుంది. ఈ విధంగానే ఒక వ్యక్తి దేవునికి సామీప్యత పొందుతాడు." మరల ఇలా తెలిపారు. " మొత్తానికి ఉన్‌జిలా ఫీహిల్ ఖుర్ఆన్" లో ఈ విషయమే సూచించబడింది. దీని గురించి ఎటువంటి సందేహం లేదు. (మాల్ఫూజాత్ సంపుటి 3, పేజి 424)

పవిత్ర ఖురాన్ ఆదేశాలను అనుసరించడం ద్వారా మరియు ప్రార్థనలు చేయడం వలన ఈ శుభప్రదమైన స్థాయి లభిస్తుంది. మరల పవిత్ర ఖురాన్ చదవడం మరియు అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతపై మన దృష్టిని ఆకర్షిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక సందర్భములో ఇలా తెలిపారు. ""నేను 'ఖురాన్' అనే పదాన్ని పరిశీలించాను. అప్పుడు ఈ శుభప్రదమైన పదంలో ఒక అద్భుతమైన భవిష్యవాణి ఉందని నాకు స్పష్టమైంది. అదేమనగా ఈ గ్రంథం ఒక్కటే అనగా ఖురాన్ అంటే పఠించడానికి అర్హమైన గ్రంథం. ఇది మునుపటి కంటే ఎక్కువగా పఠించబడే సమయం వస్తుందని ఇందులో భవిష్యవాణి గలదు. ఖురాన్‌తో పాటు ఇతర పుస్తకాలు కూడా పఠించబడే యుగంలో, ఇస్లాం యొక్క గౌరవం రక్షించబడటానికి మరియు అసత్యాన్ని నిర్మూలించటానికి ఖురాన్ మాత్రమే పఠించడానికి అర్హమైనదిగా నిలుస్తుంది. ఇతర పుస్తకాలు పూర్తిగా వదలి వేయబడతాయి. ఫుర్కాన్ యొక్క అర్థం కూడా ఇదే. మరో మాటలో చెప్పాలంటే, ఈ పుస్తకం మాత్రమే సత్యం మరియు అసత్యం మధ్య తేడాను చూపుతుంది మరియు ఇతర హదీసుల సంకలనం లేదా ఆ విషయానికి సంబంధించిన మరే ఇతర పుస్తకమూ కూడ ఖుర్ఆన్‌తో సమానమైన విలువను లేదా పాటితనాన్ని కలిగి ఉండదు. " మరల ఇలా తెలిపారు. "ఇప్పుడు మిగతా పుస్తకాలన్నింటినీ వదిలిపెట్టి, రాత్రింబగళు అల్లాహ్ గ్రంథాన్ని చదవండి. ఖురాన్‌ను పఠించకుండా రాత్రింభగలు ఇతర పుస్తకాలను అధ్యయనం చేయడంలో నిమగ్నమై ఉండేవాడు నిజంగా విశ్వాసం లేనివాడు. మన జమాఅత్ సభ్యులు మనస్ఫూర్తిగా, చిత్తశుద్ధితో పవిత్ర ఖురాన్‌ను అధ్యయనం చేయడంలో మరియు పరిశీలించడంలో లీనమై ఉండాలి మరియు హదీస్‌లను అధ్యయనం చేయడంలో తాము ఎక్కువగా నిమగ్నమై ఉండకూడదు. హదీస్‌ల వలె పవిత్ర ఖురాన్ పట్ల శ్రద్ధ చూపకపోవడం లేదా అధ్యయనం చేయకపోవడం చాలా విచారకరం. ఈ సమయంలో, మీరు పవిత్ర ఖురాన్ అని పిలువబడే ఆయుధాన్ని ఉపయోగిస్తే, మీరు విజయం సాధిస్తారు.

ఈ వెలుగు ముందు ఏ చీకటి నిలబడదు."వాస్తవానికి, ఇది ఇప్పుడు కూడా ప్రభావవంతంగా ఉన్న ఏకైక ఆయుధం అని నేను చెప్తున్నాను మరియు అలాగే కొనసాగుతుంది. ఇస్లాం యొక్క ప్రారంభ యుగంలో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరుల చేతిలో ఇది ఒక్కటే ఆయుధం. ఈ గ్రంథాన్ని స్వీకరించి, ఎలాంటి అనుమానం, అపోహకు గురికాకుండా తమ విశ్వాసపు నిధిగా ఈ గ్రంథాన్ని గట్టిగా పట్టుకునేవారు నిశ్చయముగా అదృష్టవంతులు. వేలాది అభినంధనలు. ఎంతో ఉత్సాహంతో, ఉద్వేగంతో ముందుకు వచ్చి ఈ ఫుర్ఖాన్‌ను మరియు తేజస్సును స్వీకరించిన వ్యక్తులకు అభినందనలు. (తఫ్సీర్ హజ్రత్ మసీహ్-ఎ-మౌ'ఉద్ (అ), సంపుటి 1, పేజీలు. 647-648)

పవిత్ర ఖురాన్ చాలా అవసరం ఉన్న సమయంలో అవతరింపబడిందనే వాస్తవాన్ని వివరిస్తూ, హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: 'ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన యుగం దాని పరిస్థితులు " ఆనాటి పరిస్థితులు అనగా ఆ కాలపు స్థితి గతులు, అప్పుడు కొనసాగుతున్న ఆచర వ్యవహారాలు, సాంప్రదాయాలు. "ఒక మహోన్నతున్ని మరియు ఒక దైవ సంస్కరణ కర్తను మరియు ఒక ఆధ్యాత్మిక మార్గదర్శకుడి కోసం ఎదురు చూడసాగాయి. మరియు వారు తీసుకువచ్చిన బోధనలు ఖచ్చితంగా నిజమైనవి మరియు కాలపు అవసరాల న్నింటినీ తీర్చునట్టివి. మరియు ఆ యుగపు అవసరాలన్నింటిని కలిగి ఉన్నాయి. వారి బోధన ఎంత ప్రభావవంతంగా మరియు శక్తివంతంగా ఉందనగా, , వేలాది మంది సత్యం వైపు ఆకర్షించబడ్డారు మరియు లక్షలాది మంది హృదయాలలో లా ఇలాహా ఇల్లల్లాహు అనగా అల్లాహ్ తప్ప మరొకడు ఆరాధనకు అర్హుడు కాడు అనే సత్యం నాటుకపోయింది. మరియు ప్రవక్తత్వం యొక్క అంతిమ లక్ష్యం కూడ ఇదే. " అనగా ప్రవక్తుత్వం యొక్క పునాది ఇది. "అనగా మోక్షానికి దారితీసే బోధనలను సంపూర్ణ స్థాయిలో చేర్చి అందించడం జరిగింది. మరే ప్రవక్త గాని, మరే కాలంలోగాని బోధనలు ఇలాంటి సంపూర్ణ స్థాయికి చేరుకోలేదు. (బరాహినే అహ్మదియా, భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పేజీలు. 112-113)

ఈ విధంగా, ఈ చివరి ధర్మశాస్త్రం ఆనాటి పరిస్థితులు కోరుతున్న సమయంలో వచ్చింది మరియు ఇది వందల వేల హృదయాలను శుద్ధి చేసింది మరియు ఈ రోజు వరకు అలాగే శుద్ధి చేస్తుంది. దీని అనుగ్రహాలను పొందాలనుకునే వారు దీని కోసం కృషి చేయాలి.

పవిత్ర ఖురాన్, విజ్ఞానం మరియు ఆచరణలు పరిపూర్ణ దశకు చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇది కేవలం మాటటు మాత్రమే కాదు, నిజానికి ఈ రోజు వరకు దైవభక్తిగల ముస్లింల నడవడిక దీనికి నిదర్శనం. దీనికి సంబంధించి

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు. " కేవలం తెలివి తేటలను నమ్ముకునే వారు విజ్ఞానం, వివేకం మరియు విశ్వాసంలోనే కాకుండా ఆచరణలో, స్వచ్ఛతలో, విధేయతలో లోపభూయిష్టంగా ఉంటారని ఇక్కడ గుర్తుంచు కోవాలి. వారి వలన లక్షలాది మంది పవిత్రుల వలె విశ్వాసకులు మరియు దేవుని సేవకులుగా మారినట్లుగా నిరూపించబడినట్లు, వారి శుభములు ప్రపంచంలో చాలా స్పష్టంగా కనిపించినట్లుగా అలాంటి వారు ఎలాంటి ఉదాహరణలను సృష్టించలేదు. వారి బోధన, ఉపదేశం, ప్రార్థన, శ్రద్ధ మరియు పరస్పర సహవాసం వలన వందలాది మంది ప్రజలు స్వచ్ఛమైన ప్రవర్తన వంతులుగా మరియు దేవుని మనుషులుగా మారినట్లుగా, మరియు ప్రపంచం మరియు దాని విషయాలపై దృష్టి పెట్టకుండా పూర్తిగా తమ దేవునిలో లీనమైనట్లుగా, వారు ఈ ప్రపంచంలోని ఆనందాలు, సుఖాలు, సంతోషాలు, కీర్తి, అహంకారం, ఆస్తులు మరియు రాజ్యాల నుండి తమను తాము పూర్తిగా వేరుచేసుకున్నట్లుగా మరియు వందలాది మంది తమ ప్రాణాలను అర్పించినట్లుగా, వారు ధర్మమార్గాన్ని అనుసరించినందున (అంటే, త్యాగం యొక్క అభిరుచి వారిలో నింపబడింది. వారి విశ్వాసం మరియు ప్రభువు కోసం) వేలాది తలలు నరికివేయబడ్డాయి మరియు లక్షలాది మంది పవిత్రుల రక్తంతో భూమి తడిసిపోయింది. అయినా కూడ ఈ విపత్తులన్నిటినీ ఎదుర్కొన్నట్లుగా, వారు తమ పాదాలకు సంకెళ్ళు వేయించుకున్నప్పుడు కూడ నవ్వుతూ, ఆ బాధను అనుభవించినట్లుగా మరియు దురదృష్టాల పాలైనను కృతజ్ఞతతో వ్యవహరిస్తూ, వారు ఎంత విశ్వసనీయతను ప్రదర్శించారు. వారు ఆ ఏకేశ్వరుడి ప్రేమతో తమ ఇళ్లను విడిచిపెట్టారు, గౌరవానికి బదులుగా అవమానాన్ని ఎంచుకున్నారు, సౌలభ్యానికి బదులుగా విపత్తులను ఎదుర్కొన్నారు, సంపద స్థానంలో పేదరికాన్ని అంగీకరించారు మరియు అన్ని రకాల సంబంధాలకు మరియు బంధుత్వాలకు బదులు అసహనం, ఒంటరితనం మరియు పేదరికంతో సంతృప్తి చెందారు. వారు తమ రక్తాన్ని చిందించడానికి అనుమతించడం ద్వారా, వారి తలలు కత్తిరించబడటం మరియు వారి జీవితాలను త్యాగం చేయడం ద్వారా దేవుని ఉనికికై సాక్ష్యపు (దేవుడు ఉన్నాడు అనే) ముద్ర వేశారు. దేవుని వాక్యాన్ని నిజంగా అనుసరించే శుభముల ద్వారా, ఇతరులలో ఎన్నడూ లేనంత ప్రత్యేక కాంతి వారిలో ఉత్పన్నమైంది. ఈ వ్యక్తులు గతంలో మాత్రమే కనిపించేవారు కాదు, నేడు కూడ ఈ శ్రేష్టమైన సమూహం ఇస్లాం అనుచరుల మధ్య కనిపిస్తూనే ఉంది మరియు దాని జ్ఞానోదయంతో తన ప్రత్యర్థులను నిరాధారులను మరియు నిశ్శబ్దులను చేసింది. కావున వ్యతిరేకులపై మా సత్యనిదర్శనం కూడ పూర్తి గావించబడింది. అనగా పవిత్ర ఖురాన్ విజ్ఞానం యొక్క శ్రేణిలో ఒకరిని అత్యున్నత స్థాయికి చేరవేస్తుంది. అదే విధంగా, దాని ద్వారనే ప్రవర్తనల స్థాయిలలో కూడా పరిపూర్ణత లభిస్తుంది. సంకేతాలు, తేజస్సులు, దైవ సన్నిధిలో స్వీకరణలు వంటివి కూడ ఆయా ప్రజలపై మాత్రమే బహిర్గతం అవుతాయి. ఎవరైతే ఈ పవిత్రమైన గ్రంథాన్ని అనుసరిస్తారో వారిపై నేడు కూడ అవి బహిర్గతం అవుతాయి."

" ఒకవేళ వాస్తవరూపంలో పవిత్ర ఖుర్ఆన్‌ను అనుసరించినచో ఈ ప్రామాణికం తప్పక లభిస్తుంది. "ఇతరులపై ఎన్నడ బహిర్గతం కావు. కావున సత్యాన్వేషకులకు ఋజువు ఏమిటనగా, వారు తమ స్వీయ కన్నులతో గమనించు కోవచ్చును. ఇది చాలును. అనగా వారు దైవ శుభములను మరియు దైవ సంకేతాలను కేవలం పవిత్ర ఖుర్ఆన్‌ను అనుసరించడం వలనే పొందుతారు. " ఒకవేళ సంకేతాలను చూడాలనుకున్నచో అవి ఖుర్ఆన్ కరీంను సంపూర్ణ స్థాయిలో అనుసరించే వారిపై మాత్రమే బహిర్గతం అవుతాయి. " నిజమైన మరియు పవిత్రమైన దైవవాణిని తిరస్కరించునట్టి ఇతర మతాల వారిలో అనగా, బ్రాహ్మణులు, ఆర్యులు, క్రైస్తవులు అట్టి సత్య తేజస్సును పొందలేరు మరియు పొందజాలరు. ఈ క్రమంలో ప్రతి వ్యతిరేకి సత్య నిదర్శనంను చూపించు బాధ్యతను మేమే తీసుకుంటాము. అందుకు నిబంధన ఏమిటనగా, అతడు సదుద్దేశంతో, దృఢత్వంతో, ఓర్పుతో మరియు చిత్తశుద్ధితో సత్యాన్ని వెతకడానికి మరియు లభించిన తరువాత ఇస్లాంను స్వీకరించుటకు సిద్ధముగా ఉండాలి. (బరాహీనే అహ్మదియ్యా, భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పేజి 350-352, అనుబంధం)

కావున ఎవరైతే నిజమైన చిత్తశుద్ధితో ఈ మార్గదర్శకత్వాన్ని పొందాలని కోరుకుంటారో, వారి మేధో మరియు శారీరక సామర్థ్యాలు పెరుగుతాయి. ఇది పవిత్ర ఖురాన్ యొక్క వాగ్దానం. ఈ వాగ్దానమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. రండి నేను మీకు నేర్పుతాను. దానిని అర్థం చేసుకోండి. నేను నేర్పిన విధముగా మీరు దానిని నేర్చుకోండి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మరొకచోట ఇలా తెల్పుచున్నారు: "క్రూరులను మానవులుగా, ఆపై మానవులను దైవభక్తి గల వ్యక్తులుగా మార్చిన ఖురాన్‌ను మరియు ఇస్లామీయ విధానాలను విడిచిపెట్టి ప్రాపంచికతతో కూడిన ఒక జాతీయతను అనుసరించడం ఎంతటి ఘోరమైన అన్యాయం. " మరల ఇలా తెలిపారు. " ఇస్లాం యొక్క మెరుగైన బోధనలను వీడి, పాశ్చాత్య ప్రపంచాన్ని తమ ఆదర్శంగా చేసుకుని సజీవ విశ్వాసంగా చూడాలనుకునే వారు (అంటే పాశ్చాత్య ప్రపంచం గొప్ప పురోగతి సాధించిందని మరియు దాని నాయకత్వాన్ని అనుసరించాలని వారు భావిస్తారు) విజయం సాధించలేరు. పవిత్ర ఖురాన్‌ను అనుసరించే వారు మాత్రమే విజయం సాధిస్తారు."

వారు తమ ప్రాపంచిక జీవితంలో, ధార్మిక జీవితంలో మరియు పరలోకంలో విజయం సాధిస్తారు. ప్రాపంచిక ప్రజలు ఈ ప్రపంచంలో విజయం కోసం మాత్రమే ఆకాంక్షలు కలిగి ఉంటారు, కానీ ఎవరైనా అన్ని రకాల విజయాలను పొందాలనుకుంటే అది పవిత్ర ఖురాన్ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. మరల ఇలా తెలిపారు. " ఖురాన్‌ను విడిచిపెడితే విజయం అసాధ్యం మరియు ఊహించలేనిది. ఇలాంటి ఒక ఊహాత్మక విజయం కోసం ఈ వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు. సహచరుల ఉదాహరణలను మీ ముందు ఉంచుకోండి. సహచరులు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను అనుసరించి, ప్రాపంచిక వ్యవహారాల కంటే ధార్మికతకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి కోసం చేసిన వాగ్దానాలన్నీ నెరవేరాయి. ప్రారంభంలో, వీరు స్వేచ్ఛతో తమ ఇళ్లను దాటి బయటికి వెళ్ళలేరు కాని వారు తమకు రాజ్యాలు ఇవ్వబడతాయని పలుకుచున్నారు అని ప్రత్యర్థులు సహచరులను ఎగతాళి చేసేవారు. (వారు ఎవరి కంట పడకుండా నమాజ్‌లు చదివేవారు. అయినా కూడ తాము రాజులము అవుతామని పలుకుచున్నారు. ) " అయినప్పటికీ, సహచరులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడంలో లీనమై శతబ్దాలుగా పొందని ఎన్నింటినో పొందారు. వారు పవిత్ర ఖురాన్ మరియు అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహుఉ అలైహి వసల్లంను అభిమానించేవారు. రాత్రింభవళ్ళు ప్రవక్త మరియు ఖుర్ఆన్ విధయతలో మరియు అనుసరణలో జీవించారు. వారు అవిశ్వాసులకు చెందిన ఏ ఆచారాలు మరియు సంప్రదాయాలను అనుసరించేవారు కాదు. (వారు వాటిని పూర్తిగా విడిచిపెట్టారు.) " ఇస్లాం ఈ స్థితిలో ఉన్నంత కాలం, అది శ్రేయస్సు మరియు విజయవంతమైన యుగాన్ని అనుభవించింది. ఇందులోని రహస్యం ఏమిటంటే: ఖుదా దారీ ఛ ఘమ్ దారీ. మరల ఇలా తెలిపారు. "ముస్లింల విజయాలకు మరియు సాఫల్యతలకు మూలం కూడ ఈ విశ్వాసమే."

నేడు, విశ్వాసం యొక్క ఆ ప్రమాణాలు లేవు. కేవలం మాటలకు మాత్రమే పరిమితం. కాని, ఎవరైనా ఈప్రామాణికాన్ని పొందాలనుకుంటే, వారు తమ విశ్వాస స్థాయిని పెంచుకోవాలి. మరల ఇలా తెలిపారు. "సలాహుద్దీన్ ప్రత్యర్థుల అనేక దాడులను ఎదుర్కొన్నాడు." ఇక్కడ సలాహుద్దీన్ చక్రవర్తిని గూర్చి ఉదాహరించడం జరుగుతుంది. అతనికి వ్యతిరేకముగా అనేక మంది ప్రత్యర్థులు నిలబడ్డారు. " కానీ చివరి వరకు, ఎవరూ అతన్ని ఓడించలేకపోయారు. ఇస్లాంకు సేవ చేయాలనేది అతని ఉద్దేశం. అందుకే కొంత కాలం అతని అధికారం కొనసాగింది. తరువాత కాలపు ముస్లిం రాజులు పాపం మరియు అపవిత్ర మార్గాన్ని అనుసరించడం ప్రారంభించినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క కోపం వారిని తాకింది. క్రమంగా వారు క్షీణించడం ప్రారంభించారు. ఇప్పుడు మీరు ప్రస్తుత బలహీన స్థితిని చూడవచ్చు. నేడు ఈ వ్యాధికి " అనగా ఇస్లాం యొక్క బలహీన స్థితికి . "నిర్ధారించిన చికిత్సను నేను వ్యతిరేకిస్తున్నాను. నా దృష్టిలో, ఈ వ్యాధిని నయం చేయడానికి ప్రతిపాదించబడిన పరిహారం మరింత ప్రమాదకరమైన హానికరమని రుజువు చేస్తుంది." వారు ప్రతిపాదించే వైద్యం ఏమిటనగా ప్రాశ్చాత్య దేశాలను అనుసరించడం. ఎందుకంటే వారు అభివృద్ధి చెందాలంటే ఈ పాశ్చాత్య ప్రపంచపు విజ్ఞానమును అనుసరించాలి అనేది వారి పరిష్కారం. విజ్ఞానమును నేర్చుకోవాలి కాని పవిత్ర ఖురాన్‌ను వారి మార్గదర్శకంగా చేసుకోని అనుసరించాలి. మరల ఇలా తెలిపారు. "ముస్లింలు పవిత్ర ఖురాన్ అనుసరించేంత వరకు, వారు నిజమైన విశ్వాసాన్ని పెంపొందించుకోలేరు, వారు ఆరోగ్యంగా ఉండలేరు. గౌరవం మరియు విజయం మునుపటి కాలంలో సాధించిన మార్గంలో మాత్రమే సాధించబడతాయి. (మాల్ఫుజాత్, సంపుటి 3, పేజీలు. 50-51, ఎడిషన్ 1984)

కాబట్టి, మీ విశ్వాసం మరియు నడవడికలో పురోగతి ప్రాపంచిక వ్యక్తులను అనుసరించడం ద్వారా రాదు. అది కేవలం పవిత్ర ఖురాన్‌ను అనుసరించడం ద్వారా వస్తుంది.

మరల ముస్లింలు పవిత్ర ఖురాన్‌ను పట్టించుకోకుండా మరియు పవిత్ర ఖురాన్ చదవడంలో నిరుత్సాహంగా వ్యవహరించడను గురించి చాలా వేదనతో హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేశాడు. హుజూర్ (స) అవతరించి, ప్రపంచం ముందు మానవ మనస్సాక్షి మరియు మానవ స్వభావం కోరుకునే దైవాన్ని పరిచయం చేశాడు. ఆ పూర్తి వివరాలు పవిత్ర ఖురాన్‌లో ఉన్నాయి, ఈ ఖుర్ఆన్ మజీద్ సర్వశక్తిమంతుడైన దేవుని నిజమైన గ్రంథం." మరల ఇలా తెలిపారు. "ఈ

సమయంలో, నేను ముస్లింలు కాని వారిని వేరు చేస్తాను మరియు ముస్లింల గురించి మాత్రమే మాట్లాడతాను మరియు నేను వారిని మాత్రమే సంబోధిస్తాను. యారబ్బి ఇన్న ఖైమి త్తఖజూ హాజల్ ఖుర్ఆన మహ్జూర (ఫుర్ఖాన్:31) అనగా “ఓ నా ప్రభూ, నా ప్రజలు ఈ ఖురాన్‌ను విస్మరించబడిన వస్తువుగా భావించారు.” మరల ఇలా తెలిపారు. “పవిత్ర ఖురాన్ అన్ని నిజమైన శుభములకు మూలాధారమని మరియు మోక్షానికి నిజమైన మార్గం అని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. పవిత్ర ఖురాన్ ప్రకారం నడుచుకోకపోవడమే ఈ వ్యక్తుల తప్పు. అనుసరించని వర్గీయులలో ఒక వర్గీయులకు పవిత్ర ఖురాన్‌పై నమ్మకమే లేదు. దీనిని వారు సర్వశక్తిమంతుడైన దేవుని వాక్యంగా పరిగణించనే పరిగణించరు. ఈ వ్యక్తులు దేవునికి చాలా దూరంగా ఉన్నారు, కానీ పవిత్ర ఖురాన్ దేవుని వాక్యమని మరియు అది మోక్షానికి సాధనమని నమ్మే వారు, దానికి అనుగుణంగా ప్రవర్తించకపోతే, ఎంత విచిత్రమైన మరియు దురదృష్టకరమైన విషయమో ఆలోచించండి. తమ జీవితం మొత్తంలో ఒక్కసారి కూడ ఆ గ్రంథాన్ని చదవని వారు చాలా మంది ఉన్నారు. కాబట్టి, సర్వశక్తిమంతుడైన దేవుని వాక్యాన్ని పూర్తిగా పట్టించుకోకుండా మరియు అజాగ్రత్తగా ఉన్న వ్యక్తుల ఉదాహరణ ఎలా ఉంటుందనగా, ఒక వ్యక్తికి ఫలాన చెలిమ చాలా స్వచ్ఛమైనది, తీపిగలది, ఆహ్లాదకరమైనది మరియు దాని నీరు అమృతంను పోలి ఉన్నది మరియు అనేక వ్యాధులకు నివారణ గుణాన్ని కల్గియున్నదని ఖచ్చితమైన నమ్మకాన్ని కల్గియున్నప్పటికి, తీవ్రముగా దాహంతో ఉన్నప్పటికీ మరియు అనేక వ్యాధులతో బాధపడుతున్నప్పటికీ, ఆ చెలిమ వద్దకు వెళ్ళకుండా దూరంగా ఉన్న వ్యక్తిని పోలి ఉన్నది. ” దాహాన్ని తీర్చునట్టి మరియు జబ్బులకు చికిత్స చేయునట్టి చెలిమ ఉన్నదని తెలిసిన కూడ ఆ చెలిమ వద్దకు వెళ్ళడు. అలాంటి వ్యక్తి చాల దురదృష్ట వంతుడు. మరల ఇలా తెలిపారు. “‘కాబట్టి ఈ ప్రజలు ఎంత దురదృష్టవంతులు మరియు అజ్ఞానులు! వారు ఆ చెలిమ నుండి త్రాగి ఉండాలి, మరియు సంతృప్తి చెందిన తర్వాత, వారు ఆహ్లాదకరంను మరియు వైద్యం చేసే నీటి నుండి ఆనందాన్ని పొంది ఉండాలి. అంతటి అవగాహన ఉన్నప్పటికీ, అవగాహన లేని వారి వలే వారు చాలా దూరంగా ఉన్నారు. ” మరల ఇలా తెలిపారు. “ మరణం వచ్చి వారిని అంతం చేసే వరకు వారు దూరంగా ఉంటారు” వారిలో కొందరికి మరణం వస్తుంది, కానీ వారు పవిత్ర ఖురాన్ పట్ల ఏ మాత్రం శ్రద్ధ చూపరు. “ఈ వ్యక్తి పరిస్థితి మనకు ఒక పాఠంగా మరియు ఉపదేశంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ముస్లింల పరిస్థితి కూడ ఈ విధముగానే ఉంది. ఈ పురోగమనం మరియు పురోభివృద్ధి మూలం పవిత్ర ఖురాన్ అని వారికి తెలుసు, దానికి అనుగుణంగా నడుచుకోవాలని వారు భావిస్తారు. కానీ వారు దాని గురించి ఏ మాత్రం పట్టించుకోరు. ఒక వ్యక్తి సానుభూతి పరుడిగా, శ్రేయోభిలాషిగా మరియు సున్నితముగా, అభిమానంతో అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా మరియు విశ్వాసంతో ఈ మార్గం వైపు పిలుస్తున్నందుకు అట్టి వ్యక్తిని వీరు అబద్ధీకుడు మరియు మోసగాడు అని పిలుస్తారు. వారి జాతికి ఇంతకంటే దయనీయ స్థితి ఏముంటుంది?.

అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్ బోధనలను వ్యాప్తి చేయడానికి ఈ యుగంలో అవతరింపజేశాడు. వారిని అబద్ధాలకోరు అని, మోసగాడని, అసత్యవంతుడని ప్రచారం చేస్తున్నారలు.. దూషిస్తున్నారు. తీవ్రముగా వ్యతిరేకిస్తూ పోతున్నారు. ఇలాంటి వారి పిరిస్థితి ఇంతకు మించిన దయనీయ స్థితిని మించి ఉంటుందా?. మరల ఇలా తెలిపారు. “ ముసల్మానులు నేటికైన ఆ చెలిమను ఒక అసాధారణమైన అనుగ్రహంగా భావించి దానికి తగిన విలువను ఇచ్చినచో బాగుంటుంది. ఆ తరువాత ఆపై సర్వశక్తిమంతుడైన దేవుడు వారి సమస్యలను మరియు కష్టాలను ఎలా తొలగిస్తాడో చూడండి. బహుశా ముసల్మానులు ఈ వాస్తవాన్ని అర్థం చేసుకున్నచో ఎంత బాగుండునో!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తమ కోసం ఈ సన్మార్గాన్ని సృష్టించాడని మరియు వారు దానికి అనుగుణంగా నడుచుకుంటూ దాని నుండి ప్రయోజనం పొందాలని ముస్లింలు అర్థం చేసుకున్నచో బాగుంటుంది. ” మరల ఇలా తెలిపారు. “ఎవరైతే సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను చిత్తశుద్ధితో విశ్వసించి, అతని పవిత్ర గ్రంథానికి అనుగుణంగా ప్రవర్తిస్తాడో మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల విధేయతను ప్రదర్శించినచో, అప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని అసంఖ్యాకమైన దీవెనలతో అనుగ్రహిస్తాడని ఖచ్చితంగా గుర్తుంచుకోండి. ఈ ప్రాపంచిక అనుగ్రహాల కంటే చాలా గొప్ప అనుగ్రహాలు వారికి అందించబడుతాయి. వాటిలో ఒకటి పాప క్షమాపణ కూడా.

అనగా పాపములు క్షమించబడుతాయి. “ ఎప్పుడైతే మానవుడు దేవున్ని ఆశ్రయించుతాడో, పశ్చాత్తాపం చెందుతాడో, అప్పుడు సర్వశక్తిమంతుడైన దేవుడు వారి పాపాలను క్షమిస్తాడు. ఇతరులు ఈ శుభప్రదమైన ప్రయోజనాలను పూర్తిగా కోల్పోయారు. ఎందుకంటే పశ్చాత్తాపం ద్వారా పాపాలు క్షమించబడతాయని కూడా వారు నమ్మరు. వారిలో కొందరు ఏమి జరిగినా, వారు పునర్జన్మ పొందుతారని కూడా నమ్ముతారు (ఇది కొంతమంది హిందువుల విశ్వాసం), క్షమించబడము అని భావిస్తారు. క్రైస్తవుల నియమం ప్రకారం, మీరు క్రీస్తు రక్తాన్ని విశ్వసించిన తర్వాత పాపం చేస్తే, సిలువ సిద్ధాతం వల్ల మీకు ఎటువంటి ప్రయోజనం చేకూరదు, ఎందుకంటే మసీహ్ రెండుసార్లు సిలువ వేయబడలేదు. కాబట్టి, ఈ రెండు జాతులకు క్షమాపణ మరియు మోక్షానికి మార్గం మూసివేయబడిందని స్పష్టంగా తెలియదా?. ఎందుకనగా వారి పాపములు ఆగడం లేదు. ” ఇది జరుగుతూనే ఉంటుంది. మానవులు తడబడుతూనే ఉన్నారు. “సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహాలకు కృతజ్ఞత తెలుపకపోవడము కూడ పాపమే. ఆయన ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు చెప్పకపోతే ఇది పాపం, మరియు నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడ పాపమే అనబడుతుంది. ఈ పాపాల వలన వారు పునర్జన్మ పొందుతారు, లేదా మసీహ్ రెండవసారి సిలువను ఎక్కవలసి ఉంటుంది. అందుకే వారు పూర్తిగా నిరాశలో మునిగిపోవాల్సి వస్తుంది. ” ఇతర మతాలలో, పాపం జరిగితే, క్షమాపణకు మార్గం లేనందున వారు నిరాశ చెందాలి. “ కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముస్లింలకు ఈ బోధనను ఇవ్వలేదు. వారి కోసం, పశ్చాత్తాపానికి తలుపు ఎల్లప్పుడూ తెరిచి ఉంటుంది. మానవుడు అల్లాహ్‌ను ఆశ్రయించినప్పుడు, తమ గత పాపాలను అంగీకరించి, తమ పాపాలను వారు క్షమించమని అడిగినప్పుడు మరియు ఆ తర్వాత మంచి పనులు చేయాలని నిశ్చయించుకున్నప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని క్షమిస్తాడు.

“అందుకే నేను చెప్పేది మీరు శ్రద్ధగా వినాలని నేను తెల్పుచున్నాను. అలా కాకుండా మీరు ఈ మాటలను కేవలం మీ చెవులకు వినసొంపుగా ఉన్నాయని భావించకూడదు. వాటి నుండి ఎలాంటి ప్రయోజనం పొందకుండా ఉండకూడదు. ఇవి మీ మనస్సుకు చేరకుండా ఉండకూడదు. ” అందుకే, ఈ మాటలు వినండి మరియు వాటిని మీ హృదయాల్లోకి చొచ్చుకుపోయేలా చూసుకోండి. వాటిని చెవుల వరకు మాత్రమే పరిమితం చేయవద్దు. మరల ఇలా తెలిపారు. , “అలా కాదు. పూర్తి శ్రద్ధతో వినండి, ఆ పదాలకు మీ హృదయాలలో స్థానం ఇవ్వండి మరియు మీరు వాటిని నామమాత్రంగా వినలేదని మీ ఆచరణల ద్వారా నిరూపించండి. వాటి ప్రభావం కేవలం ఆ క్షణానికే పరిమితం కాకుండా, లోతైన ప్రభావాన్ని కలిగి ఉండునట్లుగా చూసుకోవాలి.” (మాల్ఫుజాత్ సంపుటి 7, పేజీలు. 181-183, ఎడిషన్ 1984)

ఇక్కడ కూర్చొని జుమా ప్రసంగం వినునంత వరకే ప్రభావం ఉండకూడదు. ఆ తరువాత కూడ అందుకు అనుగుణముగా నడుచుకోవాలి. అందుకు అనుగుణముగా నడుచుకోవడం అనగా, పవిత్ర ఖురాన్ చదవడం, రంజాన్ సందర్భంగా ఈ అలవాటును అలవర్చుకోవడం, దానిని తమ జీవితంలో శాశ్వత భాగంగా చేసుకోవడం మరియు దాని బోధనలను అనుసరించడం.

నవూజు బిల్లాహ్, మనము పవిత్ర ఖురాన్‌ను మారుస్తాము అని అహ్మదీయులపై ఒక ఆరోపణ ఉంది. ఈ రోజుల్లో, పాకిస్తాన్‌లోని మౌల్వీలు ఈ చట్టం కింద అహ్మదీయులపై కేసులు పెడుతున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి పదాలలోనే నేను ప్రస్తావించుతాను. హుజూర్ (అ) ఇలా తెలిపారు. “పవిత్ర ఖురాన్ దైవిక చట్టాన్ని మరియు మోక్షాన్ని పొందే సాధనం. దీన్ని మార్చడం తీవ్రమైన పాపం. మనము యూదులు మరియు క్రైస్తవులపై ఇదే రకమైన ఆరోపణ చేస్తుంటాము. ఆపై ఖుర్ఆన్ విషయంలో అదే విధముగా ప్రవర్తించడం ఎంత విచిత్రంగా ఉంటుంది. క్రైస్తవులు - వాస్తవానికి మార్చబడిన మరియు చేర్పులు చేయబడిన వారి గ్రంథాన్ని అది మార్చబడలేదని వారు నిరూపించడానికి ప్రయత్నిస్తుంటారు. కాని మనము మాత్రం స్వయముగా మార్పులు చేర్పులను గూర్చి ఆలోచించడం అంటే ఇంకా ఆశ్చర్యమును, నిరాశను కల్గిస్తున్నాయి. అనగా వారి పాత గ్రంథాలు మార్చబడినవి. అయినా కూడ వాటిని వక్రీకరించలేదని వాదిస్తారు. కాని మనలోని కొందరి మాటలు మరియు చేష్టలు మనమే మార్పులు చేస్తున్నట్లుగా ఉంటాయి. మరల ఇలా తెలిపారు. “అబద్ధాలకోరు అపవిత్రుడు మరియు చెడ్డవాడు అవుతాడు. హుజూర్ (అ) తమ స్వంత అభిప్రాయాన్ని తెల్పుచున్నారు. పవిత్ర ఖురాన్ మార్చబడిందని మీరు పలుకుతున్నారు. అబద్ధమాడు వాడు అపవిత్రుడు మరియు దుర్మార్గుడు అవుతాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మాటలను మార్చడం కూడా ఒక రకమైన దుర్మార్గం అనబడుతుంది, కాబట్టి అలాంటి పనులను మానుకోవాలి.”

(మాల్ఫుజాత్ సంపుటి. 7, పేజీలు. 168-169, ఎడిషన్ 1984)

కాబట్టి, పవిత్ర ఖురాన్‌లో అన్ని రకాల మార్పులకు దూరంగా ఉండాలనేది మన బోధన. ఎందుకనగా మార్పులు చేసేవాడు అపవిత్రుడు మరియు దుర్మార్గుడు అనబడుతాడు. కాబట్టి, హుజూర్ (అ) ఇలా తెలిపారు. మార్పులు చేసి మేము అపవిత్రులము మరియు దుర్మార్గులుగా పరిగణించబడాలని లేదా మారాలని మేము ఎందుకు కోరుకుంటాము? అని మాపై ఆరోపణలు చేసేవారు ఆలోచించాలి.

పవిత్ర ఖురాన్ పరిపూర్ణ గ్రంథం అని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. "నేను ఖురాన్, ఖురాన్ ఆదేశాలను అనుసరింపజేయడం మరియు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన మతం యొక్క సేవకోసం అంకితమయ్యాను. మరియు నా జీవితం మొత్తాన్ని ఈ మార్గం కోసం అంకితం చేసాను. పవిత్ర ఖురాన్ సంపూర్ణమైన మరియు సమగ్రమైన గ్రంథమని, ఖురాన్ పట్ల మరియు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహు అలైహి వసల్లం పట్ల పూర్తి విధేయత ప్రదర్శించనిచో మోక్షం అస్సలు సాధ్యం కాదని నేను గట్టిగా నమ్ముతున్నాను. అదే విధముగా ఖురాన్‌లో మార్పులు చేర్పులు చేసేవాడు లేదా ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల విధేయతను తిరస్కరించే వాడు అవిశ్వాసి మరియు మతభ్రష్టుడని నేను నమ్ముతున్నాను. (మాల్ఫుజాత్, సంపుటి 10, పేజి 394, ఎడిషన్ 1984)

ప్రత్యర్థులు మనపై చేసే ఆరోపణలన్నింటికి ఇది సమాధానం.

మరల ఇలా తెలిపారు. పవిత్ర ఖురాన్ బోధనల నుండి మోక్షానికి మార్గం మరియు తేజస్సును లభిస్తుంది. పవిత్ర ఖురాన్ కాకుండా మార్గనిర్దేశాన్ని సూచించగల మరియు తేజస్సును అందించు మరొక గ్రంథం లేనే లేదని హుజూర్ (అ) ఎంతో స్పష్టముగా తెలియజేశారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. "నిజమైన మార్గదర్శి పవిత్ర ఖురాన్. పవిత్ర ఖురాన్‌ను అనుసరించడం ద్వారా, ఈ ప్రపంచంలోనే మోక్షపు తేజోవంతమైన మార్గాలను చూపుతుంది. మరియు అత్యున్నతమైన భాగ్యమును ప్రసాదిస్తుంది. వమన్ కాన ఫీ హాజిహీ అఅమా ఫహువ ఫిల్ ఆఖిరతి అఅమా వ ల్లు సబీల (బనీ ఇస్రాయీల్:73) అనగా ఈ ప్రపంచంలో గుడ్డివాడైన వాడు పరలోకంలో కూడ గుడ్డివాడై ఉంటాడు మరియు మరింత దారి తప్పుతాడు. మన్ కాన ఫీ హాజిహీ అఅమా ఫహువ ఫిల్ ఆఖిరతి అఅమా వ అఅజల్లు సబీల ఇలా తెలిపారు. " నిజమైన పరిజ్ఞానాన్ని పొందడం కోసం ప్రయత్నించాలని కోరుకునే వ్యక్తిపై మరియు కేవలం శబ్ద సంప్రదాయాలకే పరిమితం కాని వ్యక్తిపై, ఆధ్యాత్మిక అనుగ్రహాలను సాధించడానికి ఒకే ఒక మార్గం ఉందని ఎంతో స్పష్టముగా బహిర్గతం అవుతుంది. అనగా హ్జ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణముగా అనుసరించడం మరియు పవిత్ర ఖురాన్ యొక్క బోధనలను మార్గదర్శిగా మరియు నాయకుడిగా చేసుకోవడం." హుజూర్ (అ) ఇక్కడ అరబి పదాలను ఉపయోగించారు. మరల ఇలా తెలిపారు. పూర్తి స్థాయిలో ప్రయత్నించాలి. అంతేగాని కేవలం మౌఖిక సంప్రదాయాలకు (నోటి మాటల వరకు) మాత్రమే పరిమితం కాకూడదు. అనగా ఎల్లప్పుడూ హదీసుల ప్రస్తావనలే చేయకూడదు. అలాంటి వారిపై ఆధ్యాత్మిక అనుగ్రహాలను సాధించుటకు ఒకే ఒక మార్గం ఉన్నదని స్పష్టమవుతుంది. అనగా హ్జ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణముగా అనుసరించడం మరియు పవిత్ర ఖురాన్ యొక్క బోధనలను మార్గదర్శిగా మరియు నాయకుడిగా చేసుకోవడం. "ఈ కారణంగా, క్రైస్తవులు మరియు హిందువులలో చాలా మంది తమ శక్తిని వివిధ సాధనాలు మరియు యోగాలలో ఖర్చు చేస్తారు, దీని కారణంగా వారు తమ శరీరాలను పనికిరానివిగా మార్చుకుంటారు. ఏళ్ల తరబడి అడవిలో గడిపి ఈ కసరత్తుల్లో అంత్య భాగాలకు వెళ్తుంటారు. (వారు విస్తృతమైన వ్యాయామాలు చేస్తారు.) వారు అన్ని రకాల అనుభూతుల నుండి పూర్తిగా దూరమైపోతారు. అయినా కూడ తక్కువ వ్యాయామాలు చేసినప్పటికీ, సన్యాసం పాటించకపోయినా, ముస్లింలకు ప్రసాదించబడే ప్రత్యేక కాంతి వారికి లభించదు. "వారు ఆ లక్షణాలను పొందలేరు, కానీ పవిత్ర ఖురాన్‌ను అనుసరించినట్లయితే వాటిని పొందగలరు." కాబట్టి, పవిత్ర ఖురాన్ బోధించే బోధనలే సరైన సన్మార్గంను సూచిస్తాయని స్పష్టమవుతుంది.

ఒక వ్యక్తి మనస్ఫూర్తిగా పశ్చాత్తాపం చెందుతూ, ఖురాన్ ఆజ్ఞల ప్రకారం పది రోజులు గడిపినట్లయితే, వారు తమ హృదయాలపై తేజస్సు దిగడాన్ని చూస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇస్లాం మతానికి సంబంధించిన ఈ అంశం నిరూపితమైంది. ఇది పరీక్షించాల్సిన విషయం కాదు. కేవలం మాటలు చెప్పారు, నిరూపించబడలేదు అనే ప్రశ్నే లేదు. "వందలాది మంది సహృదయులు ఈ మార్గం నుండి ప్రయోజనాన్ని పొందారు. (మక్తుబాతే అహ్మద్, సంపుటి. 1, పేజి. 549, రెండవ ఎడిషన్)

ఈ పద్ధతిని ప్రయత్నించి దాని పుణ్యఫలాన్ని పొందిన వందల ఉదాహరణలు ఉన్నాయి. ఇది కేవలం మౌఖిక వాగ్దానం కాదు. దానికి అనుగుణముగా నడిచిన వారు దీవెనలు పొందారు. మరియు అలాంటి ఉదాహరణలు వందల వేల సంఖ్యలో ఉన్నాయి. కాబట్టి, ఈ విషయం గురించి ఇంతకు ముందు కంటే ఎక్కువగా ఆలోచించవలెను మరియు మన సంతానంలో దీని ప్రాముఖ్యతను కలిగించ వలసిన బాధ్యత కూడ మనపై ఉన్నది.

సర్వశక్తిమంతుడైన దేవునిపై ప్రజలకు సాధారణంగా నిజమైన విశ్వాసం లేదని మరియు దేవునిపై విశ్వాసం ఉందని చెప్పుకునే వ్యక్తులు కూడా బలహీనమైన స్థితిలో ఉన్నారనే విషయాన్ని కూడ తెల్పుచున్నారు. హుజూర్ (అ) మానవ మనస్తత్వ శాస్త్రాన్ని దృష్టిలో ఉంచుకుని మరియు పవిత్ర ఖురాన్ బోధనలపై రుజువులను ఆధారం చేసుకుంటూ, ఇలా చెప్పారు: "ప్రియమైన మిత్రులారా! మానవుడు ధైర్యవంతుడు కావడానికి కారణం, నిష్కపటమైన మనిషికి సర్వశక్తిమంతుడైన దేవుడిపై నిజమైన నమ్మకం మరియు అతడు శిక్షిస్తాడు అనే భయం లేకపోవడమే. నిజానికి స్వభావరీత్యా, మనిషి పిరికివాడు." మనిషి సాధారణంగా పిరికితనాన్ని ప్రదర్శిస్తాడు. ఒక ఉదాహరణ ఇస్తూ, హుజూర్ (అ) ఇలా తెల్పుచున్నారు: "ఒకే ఇంటికి చెందిన ఒక పైకప్పు క్రింద కొద్దిమంది వ్యక్తులు కూర్చుని ఉండగా, అకస్మాత్తుగా భూకంపం వచ్చినట్లయితే, వారిలో ప్రతి ఒక్కరు బయటికి పారిపోతుంటారు. దీనికి కారణం ఏమిటంటే, వారు పైకప్పు క్రింద మరికొన్ని నిమిషాలు కూర్చుని ఉంటే, మరణం నిశ్చయమని వారిలో ప్రతి ఒక్కరికి నమ్మకం ఉంది." పైకప్పు వారిపై వచ్చి పడుతుంది. " కాని పాపం చేసేవారికి భగవంతుని ఉనికిపై నమ్మకం ఉండదు, ఆయన శిక్షపై నమ్మకం ఉండదు కాబట్టి, వారు నిర్మొహమాటంగా పాపం చేస్తారు. " మరల ఇలా తెలిపారు. "మోక్షాన్ని పొందేందుకు కల్పిత మరియు స్వాభావిక మార్గాలలో మోక్షాన్ని కోరుకునే వారు పాపం చేయడంలో మరింత ధైర్యంగా ఉంటారు. ఎందుకంటే కల్పిత మార్గాలు ఎలాంటి నమ్మకాన్ని కల్గించవు. కానీ దేవుడు ఉన్నాడని మరియు పాపాత్ముడు అతడి శిక్ష నుండి తప్పించుకోలేడని దృఢమైన విశ్వాసాన్ని పెంపొంది ంచుకునే వ్యక్తి (నిబంధన ఏమిటనగా సంపూర్ణ జ్ఞానం ఉండాలి కాని నామ మాత్రపు జ్ఞానం ఉండకూడదు. అట్టి వ్యక్తి) నిస్సందేహంగా పాప మార్గం నుండి తమను తాము రక్షించుకుంటాడు. పవిత్ర ఖురాన్ ద్వారా మనకు తెలుపబడిన మోక్షానికి సంబంధించిన నిజమైన తత్వశాస్త్రం ఇది. కోరుకునే ప్రతి ఒక్కరు స్వీకరించవచ్చును. (చష్మా-ఎ-మారిఫత్, రుహాని ఖాజాయిన్, సంపుటి 23, పేజీలు. 422-423)

కావున సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవాలి. అదే విధముగా పరిపూర్ణ విశ్వాసాన్ని పెంపొందించడానికి ప్రయత్నించిన వారే రక్షించబడతారు, లేకుంటే, చాలా కష్టం. హుజూర్ (అ) ఇలా తెలిపారు. " భగవంతుని కొరకు తమ అంతరంగముతో యుద్ధం చేసేవారు ధన్యులు. మరియు తమ అంతరంగము కొరకు దేవునితో యుద్ధం చేస్తూ, ఆయన చిత్తానికి వ్యతిరేకంగా నడుచుకునే వారు దౌర్భాగ్యులు. ఏ వ్యక్తి అయితే తన అంతరంగము కొరకు దేవుని ఆదేశాన్ని దాటవేస్తాడో అతడు స్వర్గంలో ప్రవేశించడు." అంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క సామీప్యాన్ని పొందలేడు. "పవిత్ర ఖురాన్‌లోని ఒక్క చుక్క లేదా ఒక్క బింధువు కూడా మీకు వ్యతిరేకంగా సాక్ష్యమివ్వకుండా మరియు మిమ్మల్ని శిక్షించకుండా ఉండేందుకు కష్టపడండి. ఎందుకనగా చెడు యొక్క చిన్న రేణువు కూడా శిక్షార్హమైనది. సమయం తక్కువగా ఉంది మరియు ఎంతకాలం జీవించగలమో చెప్పడం కష్టం. త్వరత్వరగా నడవండి. సంధ్య సమయం సమీపంలోనే ఉన్నది. మీరు దేవుని యెదుట ఏమి సమర్పించాలో పదే పదే ఆలోచించండి, మిగిలిపోకుండా చూసుకోకండి. తిరస్కరించబడునది, అన్నిటి కంటే చెడ్డది, పనికి రానివి వంటివి రాజదర్బారులో ప్రవేశింపజేయుటకు అనర్హమైనవి ఉ ండకుండా చూసుకోండి." ( కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పేజి 25-26)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్ యొక్క బోధనలను నిజంగా అర్థం చేసుకోవడానికి మరియు ఆచరించుటకు అనుగుణమైన భాగ్యమును ప్రసాదించుగాకా!. మనం ఎల్లప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు కృతజ్ఞులుగా, అతని మార్గదర్శకాల నుండి ప్రయోజనాన్ని పొందువారలను చేయుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనలను విశ్వాసంలో, దృఢ నిశ్చయంలో మరియు దైవభీతిలో పెంచునుగాకా!. మనం రమజాన్‌కే పరిమితం కాకుండా ఎల్లప్పుడూ పవిత్ర ఖురాన్ బోధనలకు అనుగుణంగా జీవించుదుము గాకా!. ఇలా

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చోవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

నడుచుకున్నప్పుడే మనం ఆర్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియమైన శిష్యరికంలో ఇస్లాం పునరుజ్జీవనం కోసం మరియు ఖుర్ఆన్ కరీం ఆదేశాలను మనతో ఆచరింప జేయుటకు అవతరించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ హక్కును చెల్లించిన వారము అవుతాము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ రంజాన్ మాసంలో మరియు తరువాత కాలంలో కూడ పవిత్ర ఖురాన్ యొక్క బోధనల నుండి ప్రయోజనం పొందు భాగ్యంను కల్పించుగాకా!.

మీ ప్రార్థనలలో పాలస్తీనియన్లను గుర్తుంచుకోండి. యుద్ధంతో పాటు ఆకలి, అనారోగ్యం కారణంగా చిన్నారులు, అమాయకులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇజ్రాయెల్ ప్రభుత్వ క్రూరత్వం మరియు మొండితనం వల్లనే, మానవుడి చేష్టల వల్లనే ఈ కరువు ఏర్పడిందని నేడు యుఎన్ సంస్థలు కూడా చెబుతున్నాయి. ఒకవేళ మార్గాలు తెరుచుకున్నచో, సహాయం త్వరగా పంపిణీ చేయబడితే, ఇప్పుడు కూడా అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉన్నాయి.

అలాగే, సుడానీస్ ప్రజల కోసం ప్రార్థించండి. అల్లాహ్ వారి నాయకులకు మరియు అధికారంలో ఉన్నవారికి అవగాహన ప్రసాదించుగాకా!. అక్కడి ప్రజలు కూడాఆకలితో, అనారోగ్యంతో చనిపోతున్నారు. తమ వారిపైనే క్రూరత్వాలకు పాల్పడు తున్నారు. ఇదంతా ఎందుకంటే వారు తమ వ్యక్తిగత ప్రయోజనాలను నెరవేర్చు కోవడానికి ప్రయత్నిస్తున్నారు మరియు ఖురాన్ బోధనలను మరచిపోయారు మరియు వారు ఈ యుగంలో దేవుడు పంపిన వారిని అంగీకరించడానికి నిరాకరించారు.

అదేవిధంగా, అనేక ఇతర ముస్లిం దేశాలలో కూడా ఇలాగే జరుగుతోంది మరియు వారి పరిస్థితి కూడా చాలా దయనీయంగా ఉంది, ఇక్కడ ప్రభుత్వాలు వారి స్వంత ప్రజలపై క్రూరత్వంతో వ్యవహరిస్తున్నాయి. తమ వారితో పోరాడుతున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిపై దయ చూపుగాకా!.

అలాగే, విశ్వాసం కారణంగా ఖైదు చేయబడిన పాకిస్తాన్ మరియు యెమెన్‌లోని అహ్మదీయుల కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అహ్మదీలను తన రక్షణలో ఉంచుకునేలా పాకిస్తాన్‌లోని సాధారణ పరిస్థితుల కోసం ప్రార్థించండి.

జుమా నమాజ్ తర్వాత, నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ నమాజ్‌లను చదివించుతాను.

మొదటి ప్రస్తావన అమెరికాకు చెందిన డాక్టర్ జహీరుద్దీన్ అహ్మద్ సాహిబ్ గారిది. వీరు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు సాహిబ్జాది అమతుల్ రషీద్ బేగం మరియు మియాన్ అబ్దుల్ రహీం అహ్మద్ సాహిబ్‌ల కుమారుడు. వారు తల్లి వైపు నుండి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హజ్రత్ హకీమ్ మౌల్వీ నూరొద్దీన్ సాహెబ్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అనుహు గారి ముని మనుమడు కాగా, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి గారి మనవడు. వీరు తండ్రి వైపు నుండి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ ప్రొఫెసర్ అలీ అహ్మద్ రజియల్లాహు అన్హు గారి మనవడు, . మృతుడు వైద్య పట్టా పొంది సైన్యంలో కూడా పనిచేశాడు. తరువాత రబ్వాలో తన స్వంత మెడికల్ క్లినిక్‌ని తెరిచాడు. స్థానిక ప్రాంతంలోని అనేక మంది పేదలకు సహాయం చేసాడు. అతని క్లినిక్ నుండి ప్రజలు గొప్ప ప్రయోజనం పొందారు. ఖుద్దమ్-ఉల్-అహ్మదీయా మరియు అన్సరుల్లాలో ముహతమిమ్ మరియు ఖాయిద్‌గా సేవ చేసే అవకాశం వారికి లభించింది. వారు అమెరికా వెళ్ళినప్పటి నుండి, జాతీయ కార్యదర్శి తాలిమ్-ఉల్-ఖురాన్‌గా పనిచేసే అవకాశం లభించింది.

ఖిలాఫత్‌తో ప్రత్యేకమైన అనుబంధాన్ని వారు కలిగి ఉన్నారు, ప్రేమ మరియు అభిమానంతో కూడిన అనుబంధం వారిది. ఖలీఫా అయిన తర్వాత, అతను నాతో ఈ సంబంధాన్ని ఇంకా ఎక్కువ అనుబంధంతో కొనసాగించడాన్ని కూడ గమనించాను. వారు ఎల్లప్పుడూ దుఆల కోసం వ్రాస్తుండేవారు. ఏ పనిని ప్రారంభించిన ముందు దుఆ చేయమని అభ్యర్థించేవారు. వారు తాలిమ్-ఉల్-ఖురాన్ విభాగంలో చాలా శ్రద్ధగా మరియు ఉత్సాహంతో పనిచేశారు.

వారి భార్య రిజ్వానా సాహిబా ఇలా తెల్పింది "ఆయనకు పవిత్ర ఖురాన్ పట్ల అపరిమితమైన ప్రేమ ఉండేది. అతను దానిని క్రమం తప్పకుండా పఠించేవాడు.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ప్రయాణిస్తున్నప్పుడు కారులో కూడా, అతను స్వయంగా పవిత్ర ఖురాన్ పఠించేవాడు లేదా తనతో ఉన్న తన పిల్లలలో ఒకరిని పఠించమని కోరేవారు. మరియు వారి పఠనాన్ని కూడా సరిదిద్దేవారు.

అతని కుమార్తె సల్మానా ఇలా తెల్పినది. "నా వివాహం తర్వాత కూడా, వారు నాకు ఫోన్ ద్వారా పవిత్ర ఖురాన్ అనువాదాన్ని క్రమం తప్పకుండా నేర్పించేవారు. సెలవుల్లో మనవళ్లకు స్వయంగా పవిత్ర ఖురాన్ నేర్పించేవారు. వారిలోని మెచ్చుకోదగిన మరొక గుణం ఏమిటంటే, వారు చిన్నపాటి పొరపాటుకు కూడ వెంటనే క్షమాపణలు చెప్పేవారు. వారు సంతోషకరమైన సందర్భాలలో నూతన అహ్మదీయులను ఆహ్వానించేవారు. అలా చేయమని తన పిల్లలకు కూడా సలహా ఇచ్చేవారు.

వారి అల్లుడు మీర్జా నబీల్ అహ్మద్ ఇలా తెలిపాడు. "వారు ప్రతి ఒక్కరినీ అపారమైన ప్రేమ మరియు ఆప్యాయతతో పలకరించేవారు. క్రమం తప్పకుండా సామూహిక నమాజ్‌లు చేసేవారు. పవిత్ర ఖురాన్‌ను స్వయముగా పఠించేవారు మరియు మమ్మును కూడ పఠించమని మాకు సలహా ఇచ్చేవారు. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో, వారు అందరిని తమ ఇంటిలో ఏకం చేసి నమాజ్ చదివించేవారు. 'మీకేమైనా సమస్య వస్తే వర్తమాన ఖలీఫాకి ఉత్తరం రాయండి' అని ఎప్పుడూ చెప్పేవారు. వారి కుమార్తె, ముఫ్లిహా ఇలా వ్రాసింది, "ఎల్లప్పుడూ సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండండి, అల్లాపై నమ్మకం ఉంచండి, ఇతరుల గురించి సానుకూలంగా ఆలోచించండి, వినయం ప్రదర్శించండి మరియు మీ తప్పులను అంగీకరించండి అని వారు మాకు సూచించేవారు." అదేవిధంగా, వారి మేనకోడలు కూడా ఈ లక్షణాలను ప్రస్తావించారు. మరియు ఓదార్చడానికి వచ్చిన ప్రతి ఒక్కరు వారు చాలా ప్రేమగా మాట్లాడేవారని, చాలా దయమయ స్వభావం గలవారని వారిని గూర్చి అభిప్రాయం తెలిపేవారు.

ఫర్హాద్ రాణా సాహిబ్ అనే మిషనరీ ఇలా వ్రాశాడు, "నాకు 15 సంవత్సరాల వయస్సు నుండి వారు తెలుసు. నన్ను జమాత్‌తో వారే అనుసంధానం చేశారు. నిజానికి వారి వలనే నేను నా జీవితాన్ని అంకితం చేశాను." చౌదరి వసీమ్ అహ్మద్ సాహిబ్ ఇలా వ్రాశారు, "ఒకసారి, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ గారు 1974లో ఒక ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి మాకు ఒక పనిని అప్పగించారు. మృతుడు చాలా శ్రద్ధతో మరియు వినయంతో పనిచేశాడు. కొన్నిసార్లు, అతను రాత్రంతా మేల్కొని పని చేసేవాడు. రోగులకు ఎంతో శ్రద్ధ వహించి సేవలందించాడు. వారి చికిత్సకు డబ్బు చెల్లించడమే కాకుండా, మందులు కొనడానికి కూడా డబ్బు ఇచ్చేవాడు. అతను ముఖ్యంగా పేదలకు చేయుతను ఇవ్వడాన్ని మరియు ఆతిథ్యం ఇవ్వడాన్ని నేను వారి ఇంటికి వెళ్ళినప్పుడు చూశాను. వారు మా పిన్నమ్మ కుమారుడు కాఆవున నేను వారి ఇంటికి వెళ్ళేవాడిని. జల్సా జరిగే రోజుల్లో కూడా, వారి తల్లిదండ్రులు తమవంతుగా ఆతిథ్యాన్ని ప్రత్యేకంగా అందించేవారు. నిజానికి, తల్లిదండ్రులు ఇద్దరూ ఇలాగే ఉన్నప్పుడు, అది పిల్లలపై సానుకూల ప్రభావం చూపుతుంది. జల్సాలు జరిగే రోజుల్లో ఇంటిని ఖాళీ చేసి అతిథుల కోసం రిజర్వ్ చేసి, బయట టెంట్‌లో పడుకునేవారు. వారి ఇల్లు మొత్తం అతిథులతో నిండి ఉండేది. ఈ పుణ్యప్రవృత్తి అతనికి కూడా చేరింది.

రెండవ ప్రస్తావన కెనడాలో నివసిస్తున్న సిరియన్ మిత్రులు హసన్ అబిదీన్ అఘా సాహిబ్ గారిది. వీరు 80 ఏళ్ల వయసులో ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

అతని కుమారుడు అబ్దుల్ ఖాదిర్ అబిదీన్ ఇలా వ్రాశాడు, "నా తండ్రి సున్నీ కుటుంబంలో జన్మించాడు. ఆ తరువాత, అతను షియా అయ్యాడు. మా అన్నయ్య బషీర్ అబిదీన్ ఎంటీఏ ద్వారా జమాత్ గురించి తెలుసుకున్నారు. అతను జమాత్ యొక్క వ్యాఖ్యానాలు మరియు వివిధ విషయాలపై వివరణల ద్వారా ప్రభావితమయ్యాడు, ఆ తర్వాత అతను అహ్మదీయత్ యొక్క సత్యంనకు ఆకర్శితుడైనాడు. ఆ తర్వాత ఇంట్లో దీని గురించి మాట్లాడటం మొదలుపెట్టాడు. మేము కూడా సంతృప్తి చెంది, బైఅత్ కోసం ఫారమ్‌ను నింపే వరకు మా నాన్న, సోదరుడు మరియు నేను సుమారు రెండు నెలల పాటు చర్చలు జరిపాము. అతను ఇంకా వ్రాశాడు, "నా తండ్రిని నా సోదరీమణులు చాలా గౌరవించేవారు, మరియు నా తండ్రి కారణంగా, వారు కూడా అహ్మదీయత్‌ను అంగీకరించారు మరియు మొత్తం కుటుంబం జమాత్‌లో చేరారు." తరువాత, వారి ఇల్లు అక్కడ జమాత్‌కు ప్రధాన కార్యాలయంగా మారింది. అక్కడ, వారు అహ్మదీయత్ సందేశాన్ని బోధించేవారు. నమాజ్‌లు చేసేవారు మరియు జుమా నమాజ్‌కు కూడా చేసేవారు. సిరియాలోని హాల్బ్ చాప్టర్‌కు స్థానిక అధ్యక్షుడిగా కూడా పనిచేసే అవకాశం లభించింది. అతను క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్ సలిపేవారు. మరియు జమాత్ పుస్తకాలను కూడా రోజూ చదివేవాడు. అతను అద్భుతమైన నైతిక లక్షణాలను కలిగి ఉన్నాడు మరియు ఖిలాఫత్‌ను గాఢంగా ప్రేమించాడు. అతను మిషనరీల

పట్ల గొప్ప గౌరవ మర్యాదలను కల్గి ఉండేవారు. అతను సాధారణ జీవితాన్ని గడిపాడు మరియు చాలా ఆతిథ్య మర్యాధలు చేసేవారు.

అతని భార్య జుబైదా సాహిబా ఇలా తెల్పింది. "అతను ఉన్నతమైన నైతికతను కలిగి ఉన్నాడు మరియు గొప్ప భర్త. ఇంటిలో నా పనుల్లో నాకు సహాయం చేసేవాడు. అతను నా తోబుట్టువులు మరియు దగ్గరి బంధువులతో ప్రేమపూర్వక సంబంధాన్ని కొనసాగించాడు. అతను ఎల్లప్పుడూ జమాఅత్ పిల్లలకు నిజాయితీగా, విశ్వసనీయంగా ఉండాలని మరియు ఇతరులతో ప్రేమతో వ్యవహరించమని సలహా ఇచ్చేవాడు. ఆతిథ్యం ఇవ్వాలని కూడా సలహా ఇచ్చేవాడు. అతను క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్ సలిపేవాడు. వారిలో క్షమాగుణం అధికముగా ఉండేది.

అతని మనవడు ఒకరు జామియా అహ్మదీయాలో చదువుతున్నాడు. అతను ఇలా తెలిపాడు. "మా తాత చాలా వినయంగా, ఓపికగా మరియు సంతృప్తిగా ఉండేవాడు. అతను క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజు చదవడాన్ని నేను చూశాను. అతను క్రమం తప్పకుండా పవిత్ర ఖురాన్‌ను పఠించేవాడు మరియు ప్రతి ఒక్కరిపై ప్రేమను చూపించేవాడు. అతను అసాధారణంగా క్షమించేవాడు మరియు ఇతరుల తప్పులను పట్టించుకునేవాడు కాదు.

ముస్లే షన్బూర్ సాహిబ్ అనే మిషనరీ ఇలా వ్రాశాడు, "అతని ప్రముఖ లక్షణాలలో ఒకటి అతను పరిమిత వనరులతో సంతృప్తి చెందడం. ఆర్థిక ఇబ్బందుల్లో కూడా ఎవరినీ సాయం అడగలేదు. నిజానికి, తన వద్ద కొంత డబ్బు ఉంటే, అతను దానిని చందాగా ఇచ్చేవాడు. అతను ఎవరిపైనా ఆధారపడాలని ఎప్పుడూ అనుకోలేదు. అతను ఎప్పుడైనా ఎక్కడికైనా, ఏదైనా కొనడానికి మార్కెట్‌కి వెళ్లవలసి వస్తే, మేము అతనిని మా కారులో తీసుకువెళతామని చాలాసార్లు చెప్పాము. అయినా చలికాలంలో కూడా నడుచుకుంటూ బజారుకు వెళ్లేవాడు. అలా కాకుండా, అతని చివరి రోజుల్లో కూడా, అతనికి నడవడం కష్టంగా మారినప్పుడు, కూడ అతను చలిలో మార్కెట్‌కి నడుచుకుంటూ వెళ్లడం నేను చూశాను. అతను ఎవరిపై ఆధారపడటానికి ఇష్టపడలేదు మరియు అతను చాలా కృతజ్ఞత గల వ్యక్తి.

హాఫీజ్ అబ్దుల్ వహీద్ భట్టి సాహిబ్ ఇలా వ్రాశాడు, "హసన్ అబిదీన్ సాహిబ్ గారిలో ఎల్లప్పుడు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారి దైవవాణి **యద్ఊన లక సులహాఉల్ అరబి వ అబ్దాలు ష్షామి** పూర్తి గావడంను చూశాను. అతను నన్ను కౌగిలించుకున్నప్పుడల్లా, 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను ఎందుకంటే నువ్వు మహ్ది అలైహిస్సలాలం గారి సమాజానికి చెందినవాడివి అని పలికేవాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రస్తావన వచ్చిన ప్రతిసారి నిరభ్యంతరంగా అలైహిస్సలాతు వస్సలాం అని పలికేవారు. పైగా అతని కళ్ళు కన్నీళ్లతో నిండేవి. మరల ఇలా అనేవారు. నేటి కాలంలో ఎటు చూసిన అంధాకారపు పొగ కమ్ముక పోయింది. కాని నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిజమైన ఇస్లాం ద్వారా మమ్ములను ప్రకాశించునట్లు చేశారు. ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానమును చూపించేవారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతన్ని మన్నించుగాకా!. కరుణించుగాకా!. అతని స్థానాన్ని ఉన్నతీ కరించుగాకా!.

తదుపరి ప్రస్తావన ఉస్మాన్ హుస్సేన్ ముహమ్మద్ ఖైర్ సాహిబ్, అతను ఇటీవల 60 సంవత్సరాల వయస్సులో మరణించాడు. అతను స్వీడన్‌కు చెందిన వాడు కాని సౌదీ అరేబియాలో నివసిస్తున్నాడు. అతను 2007 లో ఎంటిఏ ద్వారా జమాత్ గురించి తెలుసుకున్నాడు, ఆ తర్వాత అతను బైఅత్ చేశాడు. అతను మొదట సూడాన్ నుండి వచ్చాడు మరియు తరువాత అక్కడికి తిరిగి వెళ్ళాడు.. అతను ఇంట్లో ఎంటిఏ డిష్ అమర్చుకున్నాడు మరియు అతని కుటుంబం మరియు తోబుట్టువులకు బోధించడం ప్రారంభించాడు. అతని కుటుంబంలోని మిగిలిన వారు కూడా అహ్మదీయత్‌ను అంగీకరించారు. ముగ్గురు సోదరులు, ఒక సోదరి, అతని భార్య మరియు పిల్లలు. అతనికి తన బైఅత్ అంగీకార లేఖ అందనందున అతను తన తోబుట్టువులతో పాటు తన బైఅత్‌కు చెందిన మరొక లేఖ రాశాడు . అతను బైఅత్ అంగీకార లేఖను పొందిన తరువాతయే తేలికగా ఉన్నాడు. అతని ఇల్లు సూడాన్‌లోని జమాత్ కేంద్రంగా పనిచేసింది మరియు అక్కడే జుమా నమాజ్‌లు చేసేవారు. ఎంటిఏ వీక్షించేవారు మరియు బోధనలు కూడా ఇవ్వబడేవి. మరియు తఫ్సీర్-ఎ-కబీర్ చదివి వినిపించేవారు. జమాత్ కోసం ఖర్చు చేయడంలో చాలా ఉదారంగా ఉండేవాడు. అహ్మదీయులు సందర్శించుటకు వచ్చినప్పుడు అతను చాలా సంతోషించేవాడు. అతను ఎన్నడు కూడ ఖర్చుల కోసం జమాత్ నుండి ఎటువంటి సహాయం కోరలేదు. తన జేబులో నుండే ఖర్చు చేసేవాడు. అదేవిధంగా, అతను జమాత్‌లో ఏ పదవిని, ఏ బాధ్యతను స్వీకరించలేదు. ఒక బాధ్యతను లేదా పదవిని తీసుకోమని తనను కోరినప్పుడల్లా, దానిని యువతకు అందించాలని, తద్వారా వారు నేర్చుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని బదులిచ్చారు. మృతుడి భార్య మరియు పిల్లలను అతనిలాగే సేవ చేస్తుంటారు. అతని కుమార్తెలలో ఒకరు డాక్టర్, అతని కుమారుడు ఆర్థిక శాఖలో పనిచేస్తున్నారు. అతని ఇల్లు ఇప్పటికీ ప్రధాన కార్యాలయంగా ఉపయోగించబడుతోంది, అయితే ఆ దేశ ప్రజల అంతర్యుద్ధం కారణంగా అహ్మదీయులు వేర్వేరు ప్రాంతాలకు వలస వెళ్ళారు. అలా కమ్యూనికేషన్ నిలిపివేయబడింది. నేను ఇంతకు ముందు కూడా చెప్పాను, వారి పరిస్థితులు మెరుగుపడాలని మరియు జమాత్ మరోసారి అక్కడ సమావేశమయ్యేలా దుఆలు చేయండి. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

తదుపరి ప్రస్తావన అల్ జజీరాకు చెందిన ముహమ్మద్ జహరావీ సాహిబ్ గారిది. అతను ఇటీవల 48 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వారి జమాఅత్ సదర్ గారు ఇలా వ్రాసారు. "మృతుడు క్యాన్సర్‌తో బాధపడ్డాడు. ఆయనకు జమాత్ అంటే చాలా ఇష్టం. అతను చాలా ఆతిథ్యం ఇచ్చేవాడు మరియు ఖిలాఫత్‌కు విధేయుడై ఉండేవాడు. అతను సైన్యంలో పనిచేశాడు. అతని స్నేహితులు అతని ఇంటిని సందర్శించడానికి వచ్చినప్పుడు ఆనందించేవాడు. అతను పేదరికంలో ఉన్నప్పటికీ, అతను వారికి చాలా గొప్పగా ఆతిథ్యం ఇచ్చేవాడు. అతను చట్టపరమైన కేసును కూడా ఎదుర్కోవలసి వచ్చింది, ఆ సమయంలో న్యాయమూర్తి అతనిని అడిగారు, 'మీలాంటి అల్జీరియన్ ఒక భారతీయ వ్యక్తిని ఎలా అనుసరించగలిగారు?' అందుకు అతను సమాధానంగా, ఒక అల్‌జజీరాకు చెందిన దేశం ఒక భారతీయ వ్యక్తిని చూసి ఎందుకు అంతగా భయపడుతుంది?. అని ప్రశ్నించాడు. అనగా ఒకవేళ హజ్రత్ ఇమాం మహ్ది అలైహిస్సలాంను చిన్నచూపు చూస్తున్నచో, ఎందుకు అంతగా భయపడ్డారు?. ఇదీ నేటి ముల్లాల పరిస్థితి. వాళ్ళు మనకి భయపడకపోతే, మనల్ని బహిరంగంగా మాట్లాడటానికి ఎందుకు అనుమతించరు?. మనల్ని బోధించకుండా ఎందుకు ఆపుతున్నారు? మేము చెప్పేది నిజం కాబట్టి ప్రజలు దానిని అంగీకరిస్తారని వారు భయపడుతున్నారు, అందుకే వారు జమాత్ మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై తప్పుడు మరియు అబద్ధపు విషయాలను ఆపాదించడానికి ప్రయత్నిస్తున్నారు.

ఖిలాఫత్‌తో తనకున్న అనుబంధం గురించి ఇలా వ్రాసారు, అల్ జజీరాలో జమాత్‌ని స్వచ్ఛంద సంస్థగా నమోదు చేయమని నేను వారికి చెప్పినప్పుడు, అలా చేయకూడదనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తపరిచారు. అందుకు వారితో అతను ఇలా అన్నాడు, "వర్తమాన ఖలీఫా ఆదేశం వచ్చింది. మీరు మీ వాదనలను ఆపండి మరియు పని ప్రారంభించండి. అప్పుడు అతను జమాత్ అధ్యక్షుడితో, "మేము మీకు సహకరిస్తాము కొనసాగండి" అని చెప్పాడు.

తదుపరి ప్రస్తావన రబ్వాకు చెందిన అబ్దుల్ హే వాడెచ్ సాహిబ్ కుమారుడు సయీద్ అహ్మద్ వాడెచ్ సాహిబ్ గారిది. ఆయన ఇటీవల మరణించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన వారి ముత్తాత ద్వారావారి కుటుంబంలో జమాఅత్ స్థాపించబడింది. నజరత్ ఉమూరే-ఆమ నివేదిక ప్రకారం అతనిపై చట్టపరమైన కేసులు కూడా ఉన్నాయి. ఆ కేసు ప్రవక్తను దూషించాడనే తప్పుడు అభియోగం గలదు. దాని ఫలితంగా అతన్ని అదుపులోకి తీసుకున్నారు మరియు కేసు కొనసాగింది మరియు తరువాత అతను గౌరవప్రదంగా విడుదల చేయబడ్డాడు. మూడు సంవత్సరాల రెండు నెలల పాటు జైలులో ఉన్న ఘనత ఆయనకు దక్కింది. అయితే, వ్యతిరేకత చాలా తీవ్రంగా ఉంది, విడుదలైన తర్వాత కూడా అతను ఇంటికి తిరిగి రాలేకపోయాడు మరియు అతను రబ్వాహ్‌లోనే ఉన్నాడు.

తదుపరి ప్రస్తావన అహ్మద్ ఖాన్ గొందాల్ సాహిబ్ కుమారుడు షాబాజ్ గొందాల్ సాహిబ్ గారిది. అతను కూడా రబ్వాకు చెందినవాడు మరియు ప్రస్తుత రోజుల్లో హాలండ్‌లో నివసిస్తున్నాడు. అతను ఇటీవల హాలండ్‌లో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

వారి కుటుంబంలో అహ్మదియ్యత్ రెండవ ఖలీఫా గారి కాలంలో వారి తాత గారైన ఖుషీ ముహమ్మద్ సాహెబ్ ఆప్ నవాబాషా గారి ద్వారా చేరుకున్నది. వారికి 1992లో అల్లాహ్ మార్గంలో ఖైదీగా మారిన ఘనత దక్కింది. వారిని కూడ అదుపులోకి తీసుకున్నారు. వారిపై కూడ ప్రవక్తను దూషించాడనే మరియు ప్రచారం చేసాడనే తప్పుడు ఆరోపణలు చేయబడ్డాయి. అతని కేసు పదేళ్లపాటు కొనసాగింది. రెండు మూడు నెలలు జైలులో ఉన్న తర్వాత అతను విడుదలైనప్పటికీ, కేసు మాత్రం పదేళ్లపాటు కొనసాగింది. క్రమం తప్పకుండా ఐదు పూటల నమాజ్‌లతో పాటు తహజ్జుద్ నమాజ్ కూడ చదివేవాడు. జమాత్ సేవలో ముందంజలో ఉండేవాడు, ఏ పని ఇచ్చినా సంతోషంగా నెరవేర్చేవాడు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ మృతులందరిని, మన్నించుగాకా!, కరుణించుగాకా!, వారి స్థాయిని పెంచును గాకా!. నమాజ్‌ల తరువాత వీరందరి పరోక్ష జనాజ నమాజ్‌ను చదివించుతాను.

సమాప్తం

# " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కంటే గొప్ప ప్రవక్త "

## హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్హు రచనల నుండి సేకరణ:

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహ్ ఇలా తెల్పుచున్నారు:

ఈ పదాల (కౌసర్–నాఫిల్) యొక్క మొదటి అర్థమేమనగా, ప్రవక్తృత్వపు అద్భుతాలన్ని శ్రేష్టమైన స్థితిలో లభించడం. అధికముగా లభించడం. ఈ అంశానికి అంతము అనేది లేదు. దేవుడు తప్ప మరేవరు కూడ ఈ అంశాన్ని పూర్తి స్థాయిలో వివరించలేరు. కాని ఉదాహరణలతో కొన్ని విషయాలను నచ్చజెప్పవచ్చును. ఈ విషయంలో మనం అన్నింటి కన్న ముందు హుజూర్ (స) చేసిన వాగ్దానం ఏమిటి? అనే విషయాన్ని తెలుసుకోవాలి. ఎందుకనగా ఎవరివైన ప్రత్యేకతలను తెలుసుకోదలచినచో వారు చేసిన ప్రకటనను గూర్చి తప్పకుండా తెలుసుకోవలసి ఉంటుంది. ఉదా॥ ఒక వ్యక్తి మన వద్దకు వచ్చి నేను చాలా కండలు తీరిన ఉస్తాద్‌ను అని ప్రకటించుకున్నప్పుడు అతనిలో ఒక ఉస్తాద్‌కు ఉండవలసిన లక్షణాలు అన్ని ఉన్నాయా? లేవా? అని చూస్తాము. ఒకవేళ ఆ నిబంధనలు ఇతరుల కంటే ఎక్కువగా ప్రకటన చేసిన వ్యక్తిలో ఉన్నట్లు నిరూపితమైనచో వాస్తవానికి ఆ వ్యక్తియే చాలా కండలు తీరిన ఉస్తాదని నమ్మగలము. కాని ఒక వ్యక్తి వచ్చి నేను ఉస్తాద్‌ను అని ప్రకటించినప్పుడు, అందుకు నీలో ఏయే ఏయే ప్రత్యేకతలు ఉన్నాయని ప్రశ్నించినప్పుడు ఉదా॥ ఆ వ్యక్తి నేను కోడి గ్రుడ్లు ఎక్కువగా తింటాను అని సమాధానమిచ్చినచో ప్రతి ఒక్కరు అతడిని మూర్ఖుడని భావించును. లేదా అతడు నేను ఎక్కువ గుంజీలు ఎక్కువగా తీస్తాను అని సమాధాన మిచ్చినచో అందరు అతనిని చూసి నవ్వుకొంటారు. కాని ఒకవేళ అతడు నేను గొప్ప యోదుడిని అని తెల్పి, ఆ తరువాత నేను ఎక్కువ ఆహారాన్ని తింటాను, ఎక్కువ బరువులను మోయగలను, ఎన్నో రకాల శారీరక ఆసనాలను వేయగలను అని చెప్పినచో అప్పుడు అతడు నిజాన్నే చెప్తుతున్నాడని నమ్మగలము. అంతేగాని ఆ తరువాత నీకు కేంట్ తత్వం తెలుసునా? అని ప్రశ్నించము. ఒకవేళ మనం అతనిని నీకు కేంట్ తత్వం తెలుసునా? అని ప్రశ్నించినచో అందుకు అతడు వెంటనే తత్వంతో నాకే పని, నేను యోధుడను అని ప్రకటించుకున్నాను గాని తత్వవేత్తను అని ప్రకటించుకోలేదని బదులిచ్చును. కావున ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు నేను అందరి కంటే గొప్పవాడిని అని ప్రకటన చేసినప్పుడు వారు చేసిన ప్రకటన ఏమిటి? వారి వలే ఎవరెవరు ప్రకటనలు చేశారు?, వారి మధ్య పోటి నిర్వహించి , వాస్తవానికి వారు గొప్పవారా? కాదా? తెలుసుకుందాము అని మాత్రమే చూచెదము. కావున మనం ఈ దృష్టితోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏం ప్రకటన చేశారని పరిశీలించి చూసినచో పవిత్ర ఖుర్‌ఆన్ మనకు ఈ సూక్తిని గూర్చి తెల్పుతుంది:

**ఇన్నా అర్‌సల్‌నా ఇలైకుం రసూలన్ షాహిదన్ అలైకుం కమా అర్‌సల్‌నా ఇలా ఫిర్‌అవ్‌న రసూల**

అనగా: ఓ ప్రజలారా! మేము మీ వైపు ఒక వ్యక్తిని సందేశహరుడిగా పంపినాము. అతడే మీ పర్యవేక్షకుడు. ఆ సందేశహరుడు ఏ విధముగానైతే మేము ఫిర్‌అవ్‌న్ వైపు మూసా (అలైహిస్సలాం)ను సందేశహరుడిగా పంపినామో అలాంటి వాడే. (ముజ్జమ్మిల్ :16).

ప్రపంచములో అవతరించిన ప్రవక్తలందరిలో ఎక్కువగా మూసా అలైహిస్సలాం పరంపరలో అవతరించిన ప్రవక్తలే ఎక్కువ పరిచయస్తులు. హజ్రత్ శ్రీకృష్ణుడు, హజ్రత్ శ్రీరామ చంద్రులు అలైహిముస్సలాముల ప్రవక్తృత్వమును ఇతర ముస్లిములు స్వీకరించరు. కేవలం మనమే విశ్వసించుతాము. కాని మన వద్ద వారి చరిత్ర సురక్షితముగా లేదు. వారు ఏం బోధించారు? అనే వాస్తవాలు మనకు తెలియవు. కేవలం భగవద్గీతను హజ్రత్ శ్రీకృష్ణుడి బోధనలు అని మాత్రము తెల్పుతారు. కాని అందులో కూడ సాధారణముగా యుద్ధాలను గూర్చి, చారిత్రాత్మక ఘట్టాలను గూర్చి మాత్రమే గలవు. వారు (అ) చేసిన ప్రకటనల గురించి అందులో ఎలాంటి సమచారం లేదు. మొత్తానికి ఇస్రాయీల్ ప్రవక్తల గురించి చారిత్రాత్మక పరంగా కొంత మేరకు ఆధారాలు సురక్షితముగా ఉన్నాయి. వారి నాయకుడు హజ్రత్ మూసా (అ). అల్లాహ్ తాలా రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశిస్తూ నీవు కూడ మూసా వంటి ప్రవక్తవే అని తెల్పినాడు. అనగా హజ్రత్ మూసా అలైహిస్సలాం కూడ హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వంటి విశిష్టతలు కల్గినటు వంటి ప్రవక్తయే. కావున ఇప్పుడు హజ్రత్ మూసా అలైహిస్సలాంకు ఎలాంటి అద్భుతాలను కల్గిన ప్రవక్తుత్వం లభించినదో అంతకంటే ఎక్కువ అద్భుతాలను కల్గిన ప్రవక్తుత్వం ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించినదని నిరూపించినచో నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కౌసర్ లభించినదని నిరూపించబడుతుంది. ఎందుకనగా దేవుడు కేవలం హజ్రత్ మూసా అలైహిస్సలాం మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే కోవకు చెందిన ప్రవక్తలు అని గాని, వారి (స) అద్భుతాలు హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి అద్భుతాలతో పోలి ఉండునని ఎక్కడ చెప్పలేదు. అల్లాహ్ తాలా ఇన్నా అఅతైనాక అల్ కౌసర్ అని మాత్రమే చెప్పాడు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించినటు వంటి స్థానం నిశ్చయముగా ఇతరులకంటే గొప్పది. అనగా హజ్రత్ మూసా అలైహిస్సలాంకు లభించిన అద్భుతాలు కూడ వారి (స)కి లభించాయి. మరల అంతకు మించి లభించాయి. ఇప్పుడు మనం హజ్రత్ మూసా (అ) విషయంలో జరిగిన గొప్ప గొప్ప అద్భుతాలను చూద్దాం. ఆ తరువాత వాటిని హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతాలతో పోల్చి చూద్దాం. తద్వారా అల్లాహ్ తాలా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఏ విధముగా కౌసర్‌ను అనుగ్రహించాడో తెలుసుకోవచ్చును. ఈ విషయంలో మనం హజ్రత్ మూసా అలైహిస్సలాం జీవిత కాలంను పరిశీలించినచో మనకు ఈ క్రింది విషయాలు తెలుస్తాయి.

(1) హజ్రత్ మూసా అలైహిస్సలాం దైవగ్రంథాన్ని వ్యాపింప జేయడం మరియు ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని నేర్పించుట కొరకు అవతరించ బడ్డారు. ప్రాపంచిక విజ్ఞానం ఈ కార్యనిర్వాహణలో చాలా దోహద పడుతుందనే విషయం ఇక్కడ స్పష్టమవుతుంది. విద్యావంతులు విద్యను బోధించుట చాలా తేలికైన పని. కావున హజ్రత్ మూసా అలైహిస్సలాం ప్రవక్తగా అవతరించు సమయానికి చదువుకొని ఉన్నారు. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు తౌరాత్ రెండు గ్రంథాల ద్వారా మనకు ఈ విషయం తెలుస్తుంది. అనగా హజ్రత్ మూసా అలైహిస్సలాంను ప్రవక్తగా అవతరించినప్పుడు వారికి ప్రాపంచిక ఆయుధం అందుబాటులో ఉండెను. అనగా వారు చదువుకున్నారు. ఎంతో ఉత్తమముగా తమ బాధ్యతను నెరవేర్చగలరు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై దైవ వాణి అవతరించడం ప్రారంభించనప్పుడు వారు నిరక్షరాసులు. వారు నిరక్షరాసులు అయినా కూడ వారు హజ్రత్ మూసా అలైహిస్సలాం కన్న ఎక్కువ విజయాలను సాధించారు. హజ్రత్ మూసా అలైహిస్సలాం పైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించినటు వంటి ఒక గొప్ప విశిష్టత ఇది.

(2) హజ్రత్ మూసా అలైహిస్సలాం సాంప్రదాయ బద్ధమైన సమాజం కొరకు అవతరించబడ్డారు. వారు ఈజిప్ట్‌లో అవతరించిన కాలంలో ఈజిప్ట్‌ల జాతి అత్యున్నతమైన ఖ్యాతిగడించిన జాతిగా పేర్కొనబడేది. పైగా ఇస్రాయీలీల జాతి కూడ వారితోనే కలసి మెలసి ఉండేది. కావున ఇస్రాయీలీల జాతి కూడ సాంప్రదాయ బద్ధమైన, విద్యావంతమైన జాతిగా కొనసాగేది. సాంప్రదాయ బద్ధమైన జాతికి ధార్మిక విజ్ఞానంను నేర్పించడం చాలా సులువైన పని. వారిలో వ్యవస్థను ఏర్పాటు చేయడం, వారిలో సామాజిక దృక్పథాన్ని పెంపొందించడం ఇతరుల కన్న సులువైన పని. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయ రహిత, పూర్తిగా ప్రాపంచిక విజ్ఞాన రహితమైన సమాజంలో అవతరించారు. ఈ క్రమంలో హజ్రత్ ఉమర్ రజి కాలంలో జరిగిన ఒక ఘటనను వివరించెదను. ముసల్మానులు ఈరాన్ రాజరికంతో యుద్ధం చేయుచు న్నప్పుడు ఒకసారి కిస్రా తన ఆస్థాన పండితులకు " మీరు ముసల్మానులను నావద్దకు తీసుకరమ్ము. మీరు వారితో చక్కగా వ్యవహరించడం లేదని అర్థమవుతుంది. కావున నేను వారికి ధనమును ఇచ్చెదను. ఫలితముగా వారు సంతోషంతో యుద్ధంను వీడి వెళ్ళిపోవుదురు" అని సలహా ఇచ్చెను. ఈ క్రమంలోనే ఇస్లామీయ సైన్యానికి నాయకత్వం వహిస్తున్న జనరల్‌కు "మీ బృందాన్ని నా వద్దకు పంపించగలవు" అని కిస్రా సందేశాన్ని పంపించెను. ఆ బృందం రాజమందిరంలోకి చేరుకోగానే వారితో కిస్రా " మీరు అడవి మనుషులు, మృతజీవరాసులను భుజించేవారు మరియు పేడ తిని బ్రతుకేవారు. మీకు రాజరికాలతో ఏం పని? అని ప్రశ్నిస్తూ, నేను మీకు డబ్బులు ఇస్తాను. మీరు మీ గృహాలకు వెళ్ళి ఆ డబ్బును ఖర్చుచేసుకుంటూ ఇళ్ళలో ప్రశాంతముగా కూర్చోండి. ఒకవేళ మీరు యుద్ధాన్ని వీడి ఇంటికి వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నచో నేను మీ ప్రతి నాయకునికి రెండు అష్రఫీలు (రూపాయలు) ప్రతి సైనికునికి ఒక అష్రఫీ (రూపాయి) ఇస్తానని ప్రమాణం చేస్తున్నాను అని హేళనగా మాట్లాడెను. కిస్రా తన అభిప్రాయాన్ని వినిపించిన తరువాత ఒక అనుచరుడు (రజి) ఆ బృంద నాయకుడిగా వ్యవహరిస్తున్నందున వారు సమాధానముగా ఇలా అన్నారు: మీరు చెప్పినది నిజమే. నిజానికి మేము అలాగే జీవించే వారము. మేము మృగాళవలే జీవించేవారము, మృతజీవరాసులను భుజించేవారము, పేడను కూడ తినేవారము, అనాథల పట్ల

చెడుగా వ్యవహరించే వారము. మేము మా తండ్రులు విడాకులు ఇచ్చిన అన్య భార్యలను వివాహం చేసుకునేవారము. మాలో ఇలాంటి లోపాలు ఎన్నో ఉండేవి. కాని అల్లాహ్ తాలా మావైపు ఒక సందేశహరుడిని పంపినాడు. వారిని మేము విశ్వసించాము. కావున నేడు మా స్థితిగతులు గత స్థితిగతులకు పూర్తి భిన్నముగా ఉన్నాయి. ఇప్పుడు మేము ఇలాంటి ఆశలకు అమ్ముడు పోయేవారము కాదు. మా మధ్య, మీ మధ్య యుద్ధం ప్రారంభమైనది. దీని పరిష్కారము యుద్ధ మైదానంలోనే జరుగును. అంతేగాని అష్రఫీలు గాని మరేవిధమైన ఆశాలతో పరిష్కారము కాదు. మేము మీ సైన్యాన్ని హతమార్చేదము లేదా ఆ యుద్ధంలోనే మేము వీరమరణం పొందెదము అని సమాధానము ఇచ్చారు. అందుకు చక్రవర్తి తన సైనికునితో వెళ్ళి ఒక బస్తా నిండా మట్టిని నింపుకొని రమ్ము అని ఆదేశించెను. ఆ సైనికుడు వెళ్ళి ఒక బస్తాలో మట్టిని నింపుకొని వచ్చెను. కిస్రా ఆ అనుచరుడిని “ కొంచం ముందుకు రా” అని పిలిచెను. అందుకు ఆ అనుచరుడు ముందుకు వచ్చెను. వెంటనే ఆ చక్రవర్తి ఆ మట్టిబస్తాను అతని నెత్తిపై పెట్టుము అని ఆదేశించెను. ఆ అనుచరుడు తిరస్కరించ వచ్చును. కాని ఎంతో వినయంతో ముందుకు వంగిపోయెను. అలా ఆ బస్తాను తలపై ఎత్తుకొనెను. అప్పుడు కిస్రా “ వెళ్ళిపోండి, నేను మీకు ఏమి ఇవ్వడానికి సిద్ధముగా లేను. ఈ మట్టినే మీపై పోస్తున్నాను” అని హేళనగా పలికెను. ఆ అనుచరుడు పరుగు పరుగునా అక్కడి నుండి బయటికి వస్తూ తన మిత్రులతో “ పదండి! చక్రవర్తి తన స్వహస్తాలతో ఈరాన్ రాజ్యమును మనకు అప్పగించాడు. ” అని అనెను. ఆ చక్రవర్తి విగ్రహారాధకుడు. విగ్రహారాధకులు అనుమానంను కల్గి ఉంటారు. అతడు ఆ అనుచరుడి పదాలను విని కంపించి పోయెను. వెంటనే తన ఆస్థాన సైనికులకు “ పరుగెత్తి వారిని వెనుకకు తీసుకొని రండి! ” అని ఆదేశించెను. కాని అప్పటి వరకే వారు గుర్రాలపై స్వారి చేస్తూ చాలా దూరము వరకు వెళ్ళిపోయారు. మొత్తానికి హజ్రత్ మూసా అలైహిస్సలాం సాంప్రదాయబద్ధమైన జాతిలో, ప్రాంతంలో తమ ప్రవక్తృత్వ బాధ్యతలను నిర్వర్తించారు. ఆయా జాతుల పురాతన కట్టడాల ద్వారా ఈ విషయం మనకు తెలుస్తుంది. ఆ కాలం నాటి భవనాల ముందు నేటి భవనాలకు ఎలాంటి ప్రాధాన్యతే లభించదు. శాస్త్రీయ పరంగా చూసిన కూడ వారు ఆ కాలంలోనే శవాలకు మసాలాలు పూసి భద్రముగా దాచిపెట్టేవారు. నేడు వాటిని చూసినచో సజీవంగానే ఉన్నారని అనిపిస్తుంది. ఆ మమ్మీలను నేను కూడ చూశాను. ఆ శవంపై నుండి వస్త్రాన్ని తీసి చూసినచో ఇప్పటికి కూడ ఒక వ్యక్తి నిద్రిస్తున్నట్లుగా అనిపిస్తుంది. సన్నగా మాత్రమే కనిపిస్తాడు. యురోపియన్‌లు నేటికి అలా భద్రపర్చడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. కాని ఈ విషయంలో వారు సఫలీకృతులు కాలేక పోయారు. అందువలన వారు ఆ మమ్మీల నుండే మసాలాలు తీసి నేటి కాలపు శవాలకు పూసి వాటిని ఒక స్థాయి వరకు భద్రపర్చుటలో విజయం సాధించారు. అయినా కూడ వారికి ఆ మసాలలు కేవలం 10 నుండి 12 సంవత్సరాల వరకే పని చేస్తున్నాయి. కాని ఈజిప్ట్ శవాలు మాత్రం వేలాది సంవత్సరాల నుండి భద్రముగా ఉన్నాయి. 3400 సంవత్సరాల కంటే పూర్వపు శవాలు కూడ నేటికి భద్రముగానే ఉన్నాయి. ఇది ఎంత గొప్ప అభివృద్ధియో చూడండి. ఆ అభివృద్ధికి నేటి కాలపు జాతులు కూడ పోటి పడలేక పోవుచున్నాయి. పైగా ఈజిప్ట్‌లు బంగారు అభరణాల తయారి విషయంలో చాలా నైపుణ్యతను సాధించినవారు. ఆ నైపుణ్యతే వారి అభివృద్ధికి ఒక స్పష్టమైన సంకేతము. కావున ఈజిప్టీయులతో ఉన్నవారు కూడ ఎంతటి సాంప్రదాయ బద్ధముగా, ప్రగతిని సాధించినవారై ఉంటారో దీనిని బట్టే అర్థం చేసుకోవచ్చును. కావున హజ్రత్ మూసా అలైహిస్సలాం సాంప్రదాయ బద్ధమైన, ప్రాపంచిక విజ్ఞానంలో ప్రగతి సాధించిన జాతిలో పని చేశారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహ అలైహి వసల్లం తమ తల్లులను కూడ గౌరవించ లేనటు వంటి మరియు తండ్రుల ఇతర భార్యలను వివాహ మాడునట్టి. ఇలాంటి అనేక లోపాలు ఉన్నటు వంటి జాతిలో అవతరించారు. అయినా కూడ వారు (స) తమ బాధ్యతలో విజయం సాధించారు. హజ్రత్ మూసా అలైహిస్సలాంను మించిన విజయాన్ని సాధించారు.

(3) హజ్రత్ ముసా అలైహిస్సలాంకు ప్రవక్తృత్వం లభించినప్పుడు వారు (అ) అల్లాహ్ తాలాతో ఇది చాలా పెద్ద బాధ్యత. నా ఒక్కడితో పూర్తి కాదు. కావున నాకు సహాయకునిగా మరొకరిని నియమించుమని వేడుకొనెను. ఆపై వజ్అల్‌ల్లి వజీరన్ మిన్ అహ్‌లి (తహ:2) ఆ సహాయకుడు కూడ నా బంధుమిత్రులలో నుండే కావాలి అని వేడుకొనెను. హజ్రత్ మూసా అలైహిస్సలాం భావనలను చూడండి. అల్లాహ్ తాలా వైపు నుండి ప్రవక్తృత్వ స్థానమును అనుగ్రహించినప్పుడు నేను ఈ పనిని చేయలేను అని తెలిపెను. దేవుడు మూసా అలైహిస్సలాంకు ఒక పనిని అప్పగిస్తాడు. కాని మూసా అలైహిస్సలాం నేను ఆ పనిని చేయలేను అని సమాధానమిస్తాడు. ఇది ఒక విధేయత అని మనం అర్థం చేసుకుంటాము. కాని విధేయతకు కూడ ఒక హద్దు ఉంటుంది కదా!. నీవు ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళుము అని పదే పదే అల్లాహ్ తాలా మూసా అలైహిస్సలాంను ఆదేశించగా, తౌరాత్ ద్వారా తెలియునదేమనగా మూసా అలైహిస్సలాం సమాధానముగా తిరస్కరిస్తూనే ఉండేవారు. ఆ తరువాత వారు తనకు ఒక సహాయకుడు కావాలని విన్నవించుకోవడం. ఆ సహాయకుడు కూడ తన కుటుంబీకులలో నుండే కావాలని కోరడం జరిగింది. వీటి ద్వారా తెలియునదేమనగా అల్లాహ్ తాలా ఆదేశించిన తరువాత కూడ మూసా అలైహిస్సలాం ప్రాపంచిక పరమైన సహాయాన్ని ఆశించారు. అందుకు భిన్నముగా చూసినచో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వంపై ఎంతో సుధీర్ఘ కాలం తరువాత అవతరించారని తెలుస్తుంది. (మూసా అలైహిస్సలాం సమీప కాలంలోనే అవతరించెను. అనగా హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం, హజ్రత్ ఇస్‌హాఖ్ అలైహిస్సలాం, హజ్రత్ యాకూబ్ అలైహిస్సలాం, హజ్రత్ యూసూఫ్ అలైహిస్సలాం, ఇలా అనేక మంది ప్రవక్తల పరంపర కొనసాగింది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం మరియు హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాంల కాలం తరువాత 2500 సంవత్సరాలకు అవతరించెను. ఈ మధ్య కాలంలో ఏ ఒక్క ప్రవక్త కూడ వారి జాతిలో అవతరించలేదు.) అయినా కూడ వారి ఘనతను చూడండి. వారి వద్దకు దేవదూత వస్తాడు. అతడు ఇఖ్రాఅ అని పలికెను. అనగా నీవు చదువుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా అనా బి ఖారిఇన్ అని అనగా నాకు చదవడం వ్రాయడం రాదు అని సమాధానం ఇస్తారు. దీని అర్థం అక్కడ ఏదైన పుస్తకంను చదవడం కాదు. ఈ పుస్తకం చదువుము అని అనడానికి జిబ్రాయిల్ అలైహిస్సలాం వద్ద ఎలాంటి పుస్తకము లేకుండెను. ఒక వ్యక్తి ఎలాంటి పుస్తకం లేకుండా వచ్చి చదువుము అని కోరినచో “ నేను చెప్పినది చెప్పినట్లు చదువుము” అనునది దాని అర్థం. దేవదూతలు హుజూర్ (స)ను చదువుము అని అన్నప్పుడు దాని అర్థం ఏమిటనగా, ఓ వ్యక్తి! (ఆ సమయంలో వారు ప్రవక్త కాదు) నేను ఉచ్చరిస్తున్న పదాలను నీవు కూడ ఉచ్చరించుము. కాని హుజూర్ (స) మా అనా బి ఖారిఇన్ అనగా నాకు చదవడం, వ్రాయడం రాదు అని సమాధాన మిచ్చారు. దీనిని వినయం అంటారు. నాకు ఒక పెద్ద బాధ్యతను అప్పగిస్తున్నారు అనే విషయాన్ని హుజూర్ (స) అర్థం చేసుకున్నారు. అందుకే అల్లాహ్ తాలా చాలా వైభవోపేతుడు, నేనొక అల్పదాసుడిని, బహుశా నేను ఆ బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేర్చలేక పోవచ్చును అని భావించి నాకు చదవడం, వ్రాయడం రాదు అని సమాధాన మిచ్చారు. దేవదూత మరల ఇఖ్రాహ్ చదువుము అని అనెను. అందుకు హుజూర్ (స) మరల మా అనా బి ఖారిఇన్ అనగా నాకు చదవడం, వ్రాయడం రాదు అని సమాధాన మిచ్చారు. మరల మూడవ సారి ఆ దేవదూత ఇఖ్రాహ్ అని అనెను. అప్పుడు హుజూర్ (స) చదవడం ప్రారంభించారు. ఇది వినమ్రత. మూసా అలైహిస్సలాం వలే వారు పదే పదే తిరస్కరించలేదు. మొత్తానికి అల్లాహ్ తాలా ఈ బాధ్యతను నాకే అప్పగించుటకు సిద్ధముగా ఉన్నాడని భావించిన తరువాత ఆ ఆదేశాన్ని వెంటనే అమలు పర్చారు. ఇకపై వ్యతిరేకించినచో అగౌరవము అనబడుతుందని భావించెను. ఆ తరువాత నాకు ఒక సాహాయకుడు కావాలని విన్నవించుకోలేదు. ఈ బాధ్యతను నేను ఒక్కడినే నిర్వర్తించాలని అల్లాహ్ తాలా కోరుకున్నప్పుడు నేను ఒక్కడినే ఈ బాధ్యతను నిర్వర్తిస్తాను అని భావించారు. ఇది వారిలో ఉన్నటు వంటి గొప్పతనం. ఈ గొప్పతనం వారి స్థాయిని ప్రత్యేకముగా సూచిస్తుంది. మూసా అలైహిస్సలాంకు ఒక చిన్న పని అప్పగించినందుకే ఒక సహాయకుడు కావాలని విన్నవించుకొనెను. కాని హుజూర్ (స)కు అంతకన్న ఎన్నో రెట్లు ఎక్కువ బాధ్యత అప్పగించినప్పటికి నేను ఒక్కడినే ఆ బాధ్యతను చేపట్టెదను అని సమాధానమిచ్చెను. అలా వారు ఎంతో విజయవంతముగా ఆ బాధ్యతను చేపట్టారు. హజ్రత్ మూసా అలైహిస్సలాంపై హుజూర్ (స) కు లభించిన గొప్ప విశిష్టత ఇది.

(4) హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ దేశం నుండి వలస వెళ్ళినప్పుడు ఫిర్‌ఔన్ వారిని వెంబడించాడు. పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా కూడ ఈ విషయం





నిరూపితమవుతుంది. వారి జాతి చాలా భయాందోళనలకు గురైనది. ఇక ఫిర్‌ఔన్ చేతిలో బంధీలు కావడం తథ్యం అని భావించారు. ఈ క్రమంలోనే వారు గట్టిగా అరుస్తూ హజ్రత్ మూసా అలైహిస్సలాంతో ఇన్నా లముద్‌రకూన్ (షుఅరహ్:4) అనగా ఓ మూసా! మనం పట్టుబడ్డాము అని పలికిరి. అప్పుడు మూసా అలైహిస్సలాం వారితో కల్లా ఇన్న మ ఇఅ రబ్బి సయహదీన్ (షుఅరహ్:4) అనగా అలా ఎన్నడు జరుగదు. దేవుడు నా వెన్నంటి యున్నాడు. అతడే మనలను శత్రువుల దాడుల నుండి రక్షించును అని సమాధానమిచ్చెను. చూసినచో అలాగే జరిగింది. అల్లాహ్ తాలా మూసా అలైహిస్సలాంను అనుచరులతో సహా కాపాడినాడు. ఫిర్‌ఔన్‌ను సైన్యంతో పాటు సముద్రంలో ముంచివేశాడు.

అదే విధముగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుటకు మక్కా నుండి బయలు దేరి సూర్ అనే గుహలో ఆశ్రయం పొందినప్పుడు శత్రువులు ఒక అనుభవజ్ఞుడైన పాదాచారి ఆధ్వర్యంలో హుజూర్ (స)ను అన్వేషిస్తూ అన్వేషిస్తూ నేరుగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు తల దాచుకున్న ఆ గుహ ముఖ ద్వారం వద్దకు చేరుకున్నారు. అప్పుడు అ వ్యక్తి మక్కావారితో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇక్కడే దాక్కొని యున్నాడు. ఒకవేళ అతడు ఈ గుహలో లేనిచో ఇక ఆకాశంపైకి వెళ్ళి ఉంటాడు అని సమాధానమిచ్చెను. ఆ సమయంలో శత్రువులు ఎంత దగ్గరలో ఉన్నారనగా వారిని చూసి హజ్రత్ అబూబకర్ రజి భయభ్రాంతులకు గురై, ఓ రసూలుల్లాహ్! శత్రువులు మనకు చాలా దగ్గరిలో ఉన్నారు. ఒకవేళ వారు క్రిందికి ఒంగి చూసినచో వారికి మనం కనిపించెదము అని అందోళనను వ్యక్తపర్చెను. అప్పుడు హుజూర్ (స) వారికి ధైర్యం చేబుతూ అబూబకర్ ఎందుకు భయపడుతావు?. ఇన్నల్లాహ మఅనా (తౌబహ్:6) అనగా అల్లాహ్ తాలా మనతో ఉన్నాడు, అతడు మనకు సహాయాన్ని అందిస్తాడు. అని అన్నారు. కావున శత్రువులు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్న చోటికి చేరుకున్నప్పటికి నిరాశ నిస్పృహలతోనే వెను దిరిగి వెళ్ళిపోయారు. హుజూర్ (స) ను పట్టుకోవడంలో విఫలులైనారు. ఒక విధముగా చూసినచో హజ్రత్ మూసా అలైహిస్సలాం కూడ అల్లాహ్ తాలా నా వెంట ఉన్నాడు. అతడే మనకు సహకరించును అని అన్నారు. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అల్లాహ్ తాలా మన వెంట ఉన్నాడు. అతడు మనకు సహాయంను అందించును అని తెల్పినారు. కాని ఇక్కడ ఆలోచించ వలసిన విషయమేమనగా, హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి శత్రువులు వినాశనమైన విధానంను చూసినచో శత్రువులు నేటికి చెప్పుకునే విషయం ఏమిటనగా, మూసా అలైహిస్సలాం మరియు వారి జాతి వారు సముద్రంలోని నీరు వెనుకకు వెళ్ళినప్పుడు సముద్రపు అంచునుండి తప్పించుకొని వెళ్ళిపోయారు. కాని ఫిర్‌ఔన్ మరియు అతని సైన్యం వారిని వెంబడిస్తున్నప్పుడు సముద్రపు నీరు అలల రూపంలో ముందకు వచ్చింది. ఫలితముగా వారు మునిగి చనిపోయారు. ఇందులో మహిమ ఎక్కడ ఉన్నది?. అని ప్రశ్నిస్తుంటారు. కాని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా ఏ విధముగా కాపాడినాడో చూడండి. శత్రువులు హుజూర్ (స) అడుగుల గుర్తులను కనిపెట్టుకుంటూ సూర్ గుహ వరకు చేరుకున్నారు. అయినా కూడ వారు హుజూర్ (స)ను చూడలేక పోయారు. నిజానికి అతడు వారి నమ్మకమైన పాదాచార అన్వేషకుడే. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిశ్చయముగా ఈ గుహలోనే దాక్కొని యున్నాడు. ఒకవేళ ఇక్కడ లేనిచో ఆకాశంపైకి వెళ్ళి ఉండవచ్చును అని సమాధానమిచ్చాడు. అతడు అంత ఖచ్చితముగా తెల్పినప్పటికి కూడ వారికి క్రిందికి ఒంగి చూసే భాగ్యము లభించలేదు. అలా వారు నిరాశ నిస్పృహలతో తిరిగి వెళ్ళిపోయారు.

ఆ తరువాత రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకొని బంధించి తెచ్చిన వారికి వంద ఒంటెలను బహుమానంగా మక్కావారు ప్రకటించారు. ఫలితముగా అంత పెద్ద బహుమానమును పొందుటకు మక్కాకు చెందిన ఖురైష్‌లు అరబ్ దేశపు నలు దిక్కులకు పరుగులు తీయడం ప్రారంభించారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి చిక్కినచో వంద ఒంటెలు బహుమానముగా లభిస్తాయని, కుటుంబ పరిస్థితులు ఆర్థిక పరంగా చక్కదిద్దుకుంటాయని అనేకులు భావించారు. వంద ఒంటెలు ఆ కాలపు దృష్ట్యా చాలా పెద్ద బహుమానం. నేటికి కూడ ఇది చాలా పెద్ద బహుమానమే అనబడుతుంది. నేడు కూడ నేరస్తులను పట్టుకోవడం కోసం ప్రభుత్వం వారు 5 నుండి 10 వేల రూపాయాల వరకు బహుమానాలను ప్రకటిస్తూ ఉంటుంది. ఒకవేళ ఆ వంద ఒంటెల విలువను ఆ కాలం దృష్ట్యా చూచినను సుమారు 60 నుండి 70 వేల రూపాయల బహుమనం అవుతుంది. మొత్తానికి ఇదొక పెద్ద బహుమానం. కావున ఆ బహుమానాన్ని పొందుటకు అనేకులు అన్వేషణలు ప్రారంభించారు. ఆ క్రమంలోనే ఒక వ్యక్తి కూడ అనుకోకుండా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా మునవ్వర ప్రాంతానికి వెళ్ళుచున్న మార్గంలో బయలు దేరాడు. ఆ వ్యక్తి దూరం నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసి, ఇక వారిని పట్టుకుంటాను, బహుమతిని పొందుతాను అని భావించుకొనెను. అలా ఆ వ్యక్తి హుజూర్ (స) సమీపంనకు చేరుకునే లోగా ఒక్కసారిగా అతని గుర్రము త్రుళ్ళి పడిపోవడం, దాని ముందు కాళ్ళు మోకాళ్ళ వరకు ఇసుకలోకి దిగిపోవడం జరిగాయి. అతడు వెంటనే అరబ్ సాంప్రదాయము ప్రకారముగా తన బాణమును తీసుకొని అంజనం వేసి ముందుకు వెళ్ళాలా? లేదా? అని పరీక్షించుకొనెను. ఆ అంజనంలో ముందకు వెళ్ళకూడదని వచ్చింది. కాని వంద ఒంటెల బహుమానం. వదులు కోలేక పోయాడు. అందుకే మరల వెంబడించడం ప్రారంభించాడు. కాని ఈ సారి గుర్రం మరల పొత్తి కడుపు వరకు ఇసుకలో దిగిపోయింది. ఫలితముగా అతడు చాలా భయభ్రాంతులకు గురై ఏదో ఒక అద్భుత మహిమ వారికి తోడు గలదని భావించెను. అందుకే అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఎంతో వినయంగా " నేను అభయంను కోరుచున్నాను. మీరు దేవుని సత్యప్రవక్త అని నేను విశ్వసించు చున్నాను. మీరు దేవుని సత్య ప్రవక్త కావున ఏదో ఒక రోజున మీరు తప్పకుండా విజయాన్ని సాధిస్తారు. కావున మీరు ఒక కాగితంపై నాకు అభయ పత్రంను వ్రాసి ఇవ్వండి. తద్వారా దేవుడు మీకు విజయం ప్రసాధించిన తరువాత నాకు రక్షణ లభించును" అని అభ్యర్థించెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే అబూబకర్ రజిను ఆదేశించారు. అందుకు వారు " అల్లాహ్ తాలా ముసల్మానులకు విజయాన్ని చేకూర్చిన తరువాత ఈ వ్యక్తితో ఉత్తమముగా వ్యవహరించ వలెయును " అని వ్రాసి ఇచ్చారు. ఈ విధముగా చూసినచో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ మూసా అలైహిస్సలాం వలే ఈ సందర్భం ఒక్కసారి మాత్రమే ఎదురవ్వలేదు. వారి విషయంలో రెండు సార్లు శత్రువులు హుజూర్ (స)ను పట్టుకొనుటకు ప్రయత్నించారు. కాని రెండు సార్లు విఫలం చెందారు. పట్టుకోలేక పోయారు. ఫిర్‌ఔన్ తన సైన్యంతో హజ్రత్ మూసా అలైహిస్సలాంను వెంబడించినప్పుడు అతడు మూసా (అ)ను చూశాడు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువులు హుజూర్ (స) ఉన్నటు వంటి ప్రదేశానికి చేరుకున్న కూడ హుజూర్ (స)ను చూడలేక పోయారు. రెండవ సారి శత్రువు హుజూర్ (స)ను పట్టుకొనుటకు ప్రయత్నించినప్పటికి, అప్పుడు కూడ పట్టుకోలేక పోయాడు. పట్టుకోవడంలో విఫలుడు కావడమే గాకుండా వారి వైభవాన్ని స్వీకరించడం జరిగింది. హజ్రత్ మూసా అలైహిస్సలాం శత్రువైన ఫిర్‌ఔన్‌కు దేవుడు ఫిర్‌ఔన్ సముద్రంలో మునుగుచుండగా కనిపించాడు. ఈ విషయమును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు. ఫిర్‌ఔన్ మునిగిపోవడం ప్రారంభించగానే అతడు వెంటనే నేను మూసా మరియు హారూన్‌ల దేవున్ని విశ్వసిస్తున్నాను అని అంగీకరించెను. అందుకు సమాధానముగా అల్లాహ్ తాలా "నీవు నీ అంతిమ ఘడియలలో విశ్వసించావు. కావున నీకు మరణం నుండి మోక్షం లభించదు. కాని నీ పార్థివ దేహాన్ని కాపాడుతాను. తద్వారా ఇతరులకు గుణపాఠం లభిస్తుంది " అని తెలిపెను. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకొనుటకు ప్రయత్నించిన శత్రువు ప్రాణాలతో ఉండడమే గాకుండా అతడు తన జీవితంలోనే మీరు దేవుని సత్య ప్రవక్త అని అంగీకరించాడు. పైగా అతడు దేవుడు మీకు విజయాన్ని చేకూర్చినప్పుడు నా పట్ల మంచిగా వ్యవహరించగలరని హుజూర్ (స)తో ఒక అభయ పత్రంను కూడ వ్రాయించుకున్నాడు. అల్లాహ్ తాలా కూడ అతనిని హుజూర్ (స)కు విజయం లభించువరకు సజీవంగానే ఉంచాడు. ముసల్మానులు వారితో ఎంతో ఉత్తమముగా వ్యవహరించారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ మూసా అలైహిస్సలాంపై లభించినటు వంటి ఈ ప్రాధాన్యత ఎంత గొప్పదో చూడండి.

(5) హజ్రత్ మూసా అలైహిస్సలాం మరియు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇరువురి మధ్య ఉన్నటు వంటి భేదం ఏమిటనగా, హజ్రత్ మూసా అలైహిస్సలాం శత్రువులు వినాశనం చెందిన తరువాత కూడ వారి ప్రాంతంపై వారికి ఆధికృత చేకూరలేదు. నిస్సందేహముగా కొందరు మూర్ఖులు తరువాత కాలంలో హజ్రత్ మూసా అలైహిస్సలాంకు వారి ప్రాంతంపై ఆధికృత లభించినదని ప్రచారం చేస్తుంటారు. ఒక సూక్తి భావాన్ని తప్పుగా పేర్కొనుచూ ఈ ఫలితాన్ని వెల్లడిస్తున్నారు. కాని వాస్తవానికి అందుకు సరైన అధారము ఎక్కడ లభించదు. ఖుర్‌ఆన్ నుండి గాని, బైబిల్ నుండి గాని నిరూపించబడలేదు. కేవలం మాటలకే వారికి ఈజిప్ట్‌పై విజయం లభించింది అని అంటూ ఉంటారు. చెప్పినంత మాత్రమున ఏం పోతుంది?. వాస్తవమేమనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెల్పినట్లుగా తరువాత వారు అడువులలో తిరుగతూ ఉండేవారు. వారు చేరుకోవలసిన లక్ష్యయాన్ని చాలా కాలం వరకు కూడ చేరుకోలేక పోయారు. కాని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి శత్రువులు ఓడిపోయినప్పుడు హుజూర్ (స) వారి ప్రాంతంపై కూడ విజయాన్ని సాధించారు. ఇది వారికి హజ్రత్ మూసా అలైహిస్సలాం పై లభించినటు వంటి గొప్ప ప్రాధాన్యత.

(6) హజ్రత్ మూసా అలైహిస్సలాంతో వారి జాతివారు **ఇజ్‌హబ్ అంత వ రబ్బుక ఫఖాతిలా ఇన్నా హాహునా ఖాఇదూన్ (మాఇదా:4).** అని సమాధానమిచ్చారు.

అందుకు అల్లాహ్ తాలా " ఓ మూసా! నీ జాతి వారు చాలా అవమానకరముగా వ్యవహరించారు. ఆ అవమానం వలన నేను మీతో చేసిన విజయాన్ని మీకు చేకూర్చడం లేదు. వెళ్ళుము! 40 సంవత్సరాల వరకు మీరు అడువులలో ఏ పని లేకుండా తిరుగుతూ ఉండుము. అలాగే మీ పాపాములకు క్షమాపణలు యాచించుకొనుము. అప్పుడే అల్లాహ్ మిమ్ము క్షమించును " అని తెలిపెను. కావున హజ్రత్ మూసా అలైహిస్సలాం జాతి వారు 40 సంవత్సరాల వరకు అడువులలో తిరుగుతూ ఉన్న తరువాత కిన్ఆన్ అనే ప్రాంతం వారికి లభించింది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు మాత్రం హుజూర్ (స) మృతి చెందిన 12 సంవత్సరాలలకే ప్రపంచములోని అత్యధిక రాజ్యాలపై విజయం లభించినది. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ మూసా అలైహిస్సలాంపై లభించిన గొప్ప ప్రాధాన్యత ఇది.

(7) మరొక ప్రత్యేక విశిష్టత ఏమిటనగా: రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ మూసా అలైహిస్సలాం కు భిన్నముగా లభించిన మరో ప్రాధాన్యత ఏమిటనగా: హజ్రత్ మూసా అలైహిస్సలాం పరంపర అంతమైపోయింది. కాని రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరంపర అంతమైపోలేదు. మూసా అలైహిస్సలాం పరంపర హజ్రత్ ఈసా అలైహిస్సలాం కాలం వరకు కొనసాగిన విషయంలో ఎలాంటి అనుమానం లేదు. ఒక విధముగా చూసినచో ఆ పరంపర హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు కొనసాగింది. కాని నామ మాత్రముగా మాత్రమే. వాస్తవానికి హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృతి చెందిన కొన్ని సంవత్సరాలకే హజ్రత్ ఈసా అలైహిస్సలాం హజ్రత్ మూసా అలైహిస్సలాం కంటే గొప్పవారని ప్రచారం చేయడం ప్రారంభించారు. అంతకు మించి వారిని దేవుని కుమారుడిగా కూడ ప్రకటించారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరంపర మాత్రం ఎన్నటికి అంతరించిపోదు. ప్రళయకాలం వరకు కొనసాగుతూనే ఉంటుంది.

(8) హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి చివరి ఖలీఫా అనగా మసీహ్ నాస్రీ అనగా క్రైస్తవులు వారిని తిరస్కరించారు. పైగా హజ్రత్ మూసా అలైహిస్సలాం గొప్పతనాన్ని ఖండించారు. అందుకు కారణం హజ్రత్ ఏసుక్రీస్తు (అ) నోటి ద్వారా కొన్ని పరిపరి అర్థాల పదాలు వెలువడినాయి. అందుకే క్రైస్తవులు మోసపోయారు. అలా వారు హజ్రత్ మూసా (అ)ను వదిలి వేసినారు. కాని మన జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ (స) పరంపర యొక్క చివరి ఖలీఫా అయినను వారు (అ) ఇలా పేర్కొన్నారు.

వో హైా మై చీజ్ క్యాహూం బస్ ఫైసల యహీ హై!

అనగా నాకు అభించినటు వంటి మహిమలు అన్నియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికం వలనే లభించాయి. అంతేగాని నేను వారికి పోటిగా అని భావించకుము. హజ్రత్ ఈసా అలైహిస్సలాంను గూర్చి వారు తనకు తానే దైవ కుమారుడిగా ప్రకటించు కున్నారు అని ప్రచారం గలదు. కాని మన జమాఅత్ స్థాపకులు మరియు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చివరి ఖలీఫా ఎంతో వినయంగా, గౌరవంతో ఇలా తెల్పినారు:

వో హైా మై చీజ్ క్యాహూం బస్ ఫైసల యహీ హై!

అనగా, నాకు నా ప్రియతమ నాయకుడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎలాంటి పోలిక లేదు. నేను వారి శిష్యుడను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక పద్య పంక్తి గలదు. దానిపై ప్రజలు అభ్యంతరాలు తెల్పుతుంటారు. కాని మాకు మాత్రం అందులో నుండి అస్వాధం లభిస్తుంది.

ఇబ్నే మరియం కే జికర్ కో చోడ్ దో

ఉస్‌సే బెహ్తర్ గులామే అహ్మద్ హై

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమను తాము మరియమ్మ కుమారుడైన ఏసుకన్న గొప్పవాడినని తెల్పుకున్నారు అని ఈ పద్యంపై ప్రజలు అభ్యంతరాలు వ్యక్తపరుస్తుంటారు. వాస్తవానికి వారు తమను తాము మరియమ్మ కుమారుడైన ఏసుకంటే గొప్పవాడినని ఈ పద్య భావంతో తెల్పుకోలేదు. ఇక్కడ అహ్మద్ సల్లల్లాహు అలైహి వస్సలాం గారి శిష్యులని అర్థం. ఈ రెండు భావాలలో చాలా వ్యత్యాసం గలదు. ఈ పద్యంలో అహ్మద్ అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు. కావున ఈ పద్యంలో వారు ఈసా అలైహిస్సలాం కంటే హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యులు గొప్పవారని తెల్పడం జరిగింది. ఎవరి శిష్యులైతే హజ్రత్ ఈసా అలైహిస్సలాం కంటే గొప్పవారో వారు కూడ స్వయముగా ఎన్నో విధాలుగా ఈసా అలైహిస్సలాం కంటే గొప్పవారనియే అర్థం. మొత్తానికి హజ్రత్ మూసా అలైహిస్సలాంపై హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉన్నటు వంటి మరొక గొప్పతనం ఏమిటనగా, మూసా పరంపరకు చెందిన చివరి ఖలీఫా జమాఅత్ తమ పరంపర స్థాపకునిపై హజ్రత్ ఈసా అలైహిస్సలాంకు ప్రాధాన్యత నిచ్చింది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చివరి ఖలీఫా తమ ప్రియతమ నాయకుని వైభవాన్ని, ఘనతను సుస్థిర పర్చాడు. ఆపై వారు ప్రపంచమంతయు ఎంతో వైభవముగా నేను పొందిన భాగ్యమంతయు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహంతోనే పొందాను అని ప్రకటన చేశారు.

(9) హజ్రత్ మూసా అలైహిస్సలాం తరువాత అవతరించిన ప్రవక్తలందరు కూడ స్వయం ప్రతిపత్తి గలవారే. అయినా కూడ వారు ఎలాంటి నూతన ధర్మశాస్త్రమును తీసుకరాలేదు. కాని వారందరు ప్రత్యక్షముగానే ప్రవక్తృత్వమును పొందారు. ఒక విధముగా చెప్పదలచినచో హజ్రత్ మూసా అలైహిస్సలాం మధ్యవర్తిత్వం లేకుండానే ఆ స్థాయిని పొందారు. మూసా అలైహిస్సలాం బోధనలు మరొకరిని ప్రవక్తృత్వ స్థాయికి చేర్చునట్టివిగా లేకుండెను. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ఘనత చేకూరుతుంది. హుజూర్ (స) ను అనుసరించి నప్పుడే వారు ప్రవక్తలైనను హుజూర్ (స) అనుగ్రహం వలనే ప్రవక్తృత్వం లభిస్తుంది. వారికి లభించు ప్రతిది ముహమ్మద్ (స) అనుగ్రహం వలనే లభిస్తుంది. హజ్రత్ ఈసా అలైహిస్సలాం హజ్రత్ మూసా అలైహిస్సలాం పరంపరలో ఒకరు అయినప్పటికి వారికి ప్రవక్తృత్వం మాత్రం ప్రత్యక్షముగానే లభించింది. మూసా అలైహిస్సలాం బోధనలలో ఒకరిని ప్రవక్తృత్వ స్థాయికి చేర్చునట్టి సామార్థ్యం లేకుండెను. కాని ఖుర్ఆన్ మజీద్‌కు ఈ విశిష్టత గలదు. ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణముగా అనుసరించు వ్యక్తిని ఖుర్ఆన్ ప్రవక్తృత్వ స్థాయి వరకు చేర్చుతుంది. అయినా కూడ వారు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్ఆన్ బోధనలకు అనుసంధానమయ్యే ఉంటారు.

(10) హజ్రత్ మూసా అలైహిస్సలాంకు ఒక చేతి కర్ర లభించెను. కొన్ని సందర్భాలలో అది పాముగా మారిపోయేది. పాము కాటు వేస్తుంది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖడ్గం వంటి గొప్ప పవిత్ర ఖుర్ఆన్ లభించింది. అది ఎల్లప్పుడు కరుణనే కురిపిస్తూ ఉంటుంది. ఆ ఖడ్గమును గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు: వ జాహిదుహుం బిహి జిహాదన్ కబీర (ఫుర్ఖాన్: 5) అనగా నీవు పవిత్ర ఖుర్ఆన్ ద్వారా జిహాద్ చేయుము. ఇనుముతో చేసిన ఖడ్గపు యుద్ధం సాధారముగానే ఉంటుంది. అది త్వరలోనే ముగిసిపోతుంది. కాని పవిత్ర ఖుర్ఆన్ ఎంత గొప్ప ఖడ్గమనగా, శత్రువుల ముందు ఎల్లప్పుడు పని చేస్తూనే ఉంటుంది. ఫలితముగా దాని ద్వారా కరుణా ప్రపూర్ణ ఫలితాలు వెలువడుతూనే ఉంటాయి. ఈ కారణం చేతనే హుజూర్ (స)కు పదే పదే సకల లోకాలకు కరుణామయుడని బిరుధు నివ్వడం జరిగింది. పైగా వారు బోధించినటు వంటి బోధనలు సున్నితత్వమును, ప్రేమను, గౌరవ మర్యాదలకు ప్రతీకారంపై ప్రాధాన్యతను కల్పించునట్లుగా గలవు. ఉదా॥ హజ్రత్ మూసా అలైహిస్సలాం బోధనలలో ఒకవేళ ఎవరైన నిన్ను చెంప దెబ్బ కొట్టినచో నీవు కూడ తిరిగి చెంప దెబ్బ కొట్టుము అని, ఒకవేళ ఎవరైన నీ కన్నును తొలిగించినచో నీవు కూడ అతని కన్నును తొలిగించుము అని, ఒకవేళ ఎవరైన నీ దంతాలు విరగగొట్టినచో నీవు కూడ అతని దంతాలను విరగ గొట్టుము అని గలదు. కాని ఇస్లాం బోధనలు మాత్రం నీవు ఏ అడుగు వేసిన ఆలోచించి, పరిస్థితులను గమనిస్తూ వేయుము, ఒకవేళ శత్రువును క్షమించడంలోనే ప్రయోజనం ఉన్నచో శత్రువును క్షమించుము. అంతేగాని అతనిని శిక్షించాలని పట్టుబట్టకుము. ఎందుకనగా కేవలం సంస్కరణయే నీ ఉద్దేశమై ఉండాలి గాని ప్రతీకారం కాకూడదు.

(11) హజ్రత్ మూసా అలైహిస్సలాం గారికి వారి చేయి తెల్లగా మారునట్టి మహిమను ఇవ్వడం జరిగింది. అనగా వారి చేయి అప్పుడప్పుడు మెరుస్తూ ఉండేది. కాని అల్లాహ్ తాలా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సిరాజే మునీర్ (అహ్జాబ్: రుకూ6) అనే గొప్ప బిరుధును ఇవ్వడం జరిగింది. అనగా ప్రకాశించే సూర్యుడు అని అర్థం. సూర్యుడు అన్ని వైపుల నుండి ప్రకాశిస్తుంటాడు కాని ఏదో ఒక వైపు నుండే ప్రకాశించడు. హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి ఒక చెయ్యి మాత్రమే మెరుస్తూ ఉం డేది. కాని హుజూర్ (స) శరీరమంతయు ప్రకాశిస్తూ ఉండేది. పైగా సూర్యుడు ఎల్లవేళలా కాంతిని వెదజల్లుతుంటాడు. అప్పుడప్పుడు కాదు. కాని హజ్రత్ మూసా అలైహిస్సలాం చెయ్యి మాత్రం అప్పుడప్పుడు మాత్రమే మెరుస్తూ ఉండేది. అనగా ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని విషయాలలో మార్గదర్శనం చేయువారు. వారి మార్గదర్శనం ఎల్లప్పుడు కొనసాగుతూనే ఉంటుంది. అంతేగాని కొన్ని సార్లు అంతమొందుతుంది. కొన్ని సార్లు ప్రారంభమవుతుంది అనేది ఉండదు.

(12) హజ్రత్ మూసా అలైహిస్సలాంను కేవలం ఇస్రాయీలీ సంతతి కొరకు మాత్రమే పంపడం జరిగింది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వమా అర్‌సల్‌నాక ఇల్లా కాఫతన్ లిన్నాసి (సబా: రుకూ3) అనగా మేము నిన్ను మానవజాతినంతటిని ఒకే తాటిపైకి తీసుకరావడం కొరకు పంపించాము. ఇది కూడ వారి గొప్పతనానికి ఒక ప్రకాశించునట్టి నిదర్శనము. **(తఫ్సీరే కబీర్ సంపుటి 10, పుట 251).**

# అనుచరుల జీవిత చరిత్ర:

## హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు తాలా అన్హు,

## హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజియల్లాహ్ తాలా అన్హు.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ

أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ . بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

**ముహమ్మదు (రసూలుల్లాహి వల్లజీన మఅహు అషిద్దాఉ అలల్ కుఫ్ఫారి రుహమాఉ బైనహుం తరాహుం రుక్కఅన్ సుజ్జదన్ యబ్‌తఘూన ఫజ్‌లన్ మినల్లాహి వ రిజ్వాన. (ఫతహ్:30)**

అనువాదం: ముహమ్మదు రసూలుల్లాహ్ అతనితో ఉన్నవారు అవిశ్వాసుల పట్ల చాలా కఠినులు, పరస్పరం అపార దయామయులు. వారిని నీవు రూకూ చేయుచు, సాష్టాంగము చేయుచుండగా చూచెదవు. వారు అల్లాహ్‌తోనే అనుగ్రహము, ప్రీతిని యాచించెదరు.

ఈ భవదీయుడు ఈ శుభసందర్భమును పురస్కరించుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులైన హజ్రత్ ఉస్మాన్ ఘని రజియల్లాహ్ అన్హు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజియల్లాహ్ అన్హు గార్లను గూర్చి మీ ముందు ప్రసంగించును. ఇన్షా అల్లాహ్.

గౌరవ శ్రోతలారా!. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి అనుగ్రహించబడిన దైవశక్తి మరియు శ్రేష్టమైన క్రమశిక్షణా విధానం ఫలితముగా అనుచరులలో ఒక గొప్ప విశిష్టాత్మకమైన ఆధ్యాత్మిక, స్వాభావిక, సామాజిక, సాంఘీక పరమైన విప్లవం జన్మించింది. ఆ విప్లవ రూపాన్ని వర్ణించుతూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

**అహ్యయితు అమ్వాతల్ ఖురూని బి జల్వతిన్**

**మాజా యుమాసిలుక బిహాజ ష్షానీ.**

అనగా నీవు శతబ్ధాలుగా మృతులుగా ఉన్నవారిని ఒకే ఒక దర్శనతో సజీవులుగా చేశావు. ఇంతటి వైభవాత్మక మార్పులో ఎవరు నీకు సమానులను తీసుకరాగలరు.

హజ్రత్ అఖ్దస్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు ఎంత గొప్పగా శిక్షణను ఇచ్చారనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఆకాశంలో తళుక్కున మెరుస్తున్న నక్షత్రాలుగా ఉదాహరించారు.

అస్‌హాబి కఅన్నుజూమి బి అయ్యిహిం ఇఖ్తదైయితుం ఇహ్‌తదైతుం.

అనగా(హుజూర్ (స) ఇలా తెలిపారు.) నా అనుచరులు నక్షత్రాలను పోలి ఉన్నారు. వారిలో మీరు ఎవరిని అనుసరించినా కూడ మీరు తప్పకుండా మార్గదర్శకంను పొందెదరు.

అనుచరుల వైభవాన్ని గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు.

**ఇన్న అస్‌హాబతు కుల్లుహుం కజ్జికాఇ**

**ఖద్ నవ్వరవూ వజ్‌హుల్ వరా బిజియాఇన్.**

అనగా అనుచరులందరు సూర్యుని పోలినట్లుఉన్నారు. వారు మానవజాతి రూపములను తమ తేజస్సుతో ప్రకాశింపజేశారు.

సభ్యులారా! అంతగొప్ప తేజస్సుగల నక్షత్రములలో ఒక నక్షత్రముగా సయ్యదినా హజ్రత్ ఉస్మాన్ రజిగారు ఉన్నారు. వీరు ఖిలాఫతే రాషిదాలో తృతియా శక్తిగా ఇస్లాం వైభవాన్ని చాటి చెప్పడానికి గొప్ప గొప్ప కార్యక్రమాలను నెరవేర్చినారు. అంతేగాకా ఇస్లాం మరియు ముసల్మానుల కొరకు తమ ప్రాణాలను కూడ అర్పించారు. రజియల్లాహు అన్‌హు వ రజూ అన్‌హు.

హజ్రత్ ఉస్మాన్ రజి ఖురైష్ వంశీయులకు చెందిన బనూ ఉమయ్యా తెగకు చెందినవారు. ఏనుగుల సంఘటన జరిగిన 5 సంవత్సరాలకు అనగా క్రీ.శ 575 సంవత్సరములో మక్కాలో జన్మించారు. వారి తండ్రి గారు వస్త్ర వ్యాపారి. చాలా సంపన్నుడు. బాల్యం నుండే వారి అభిరుచి పుణ్యకార్యముల వైపు మళ్ళింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా ఆదేశంతో ప్రవక్తుత్వ ప్రకటన చేసిన సమయానికి వారి వయస్సు 34 లేదా 35 సంవత్సరాలు ఉంటుంది. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఉన్నటు వంటి ఉత్తమ సుగుణాల కారణంగా చాలా గొప్పవారిగా భావించేవారు. పైగా హజ్రత్ అబూబకర్ రజితో హజ్రత్ ఉస్మాన్‌రజికు కూడ మంచి స్నేహబంధం ఉండేది. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అందరికంటే ముందుగా విశ్వసించారు. ఆ రోజులలో హజ్రత్ ఉస్మాన్ రజి వ్యాపార నిమిత్తం సిరియాకు వెళ్ళారు. వారు తిరిగి వచ్చిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి తమ ఇతర మిత్రులతో పాటు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజికు కూడ ఇస్లాంను స్వీకరించమని సందేశాన్ని అందించారు. ఈ క్రమంలో అందరు ఒక్కొక్కరుగా బైఅత్ చేశారు. వారిలో అందరి కంటే ముందుగా కూడ ఉస్మాన్ రజి గారే బైఅత్ చేశారు.

ప్రవక్తుత్వపు 4వ సంవత్సరం ప్రారంభ కాలంలో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బహిరంగముగా ఇస్లాం ప్రచారం చేయమని ఆదేశించాడు. ఫలితముగా చూస్తుండగానే మక్కా విధులలో ఇస్లాంను గూర్చిన చర్చలు జరుగడం ప్రారంభమైనాయి. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని మక్కాకు చెందిన ఖురైష్‌లు వ్యతిరేకించడం ప్రారంభించారు. పైగా ఇస్లాంను స్వీకరించి ముసల్మానులుగా మారిన వారిని తిరిగి తమ పూర్వపు మతంలోకి తెచ్చుకోవడం కోసం వారిపై దౌర్జన్యం చేయడం మొదలు పెట్టారు. వారి పిన్నాన్న హకమ్ బిన్ అబుల్ ఆస్ వారిని (రజి) దారుణంగా కొట్టాడు. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలువకూడదని అడ్డుకునేవాడు, అంతేగాకా వారి కాళ్ళను గొలుసులతో కట్టివేసేవాడు. వారు రజి ఎంతో సహనంను, ఓర్పును చూపారు. ఆ కష్టాలను ఏ మాత్రం లెక్కచేయలేదు. ఆ తరువాత కొన్ని రోజులకు వారి పిన్నాన్నకు కోపం వచ్చి వారిని ఇంటిని నుండి వెళ్ళగొట్టాడు.

హజ్రత్ ఉస్మాన్ రజి చాలా పుణ్యాత్ములు, గౌరవం గలవారు, అందముగా, మంచితనంతో ఉండేవారు. వారు తమ కుటుంబం నుండి వేరు చేయబడ్డారు. అందువలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తే రుకియా గారి వివాహం హజ్రత్ ఉస్మాన్ రజితో జరిపించారు.

మక్కాకు చెందిన ఖురైష్ నాయకుల పన్నాగాల వలన రోజు రోజు ముసల్మానులకు కష్టాలు పెరుగసాగాయి. హజ్రత్ ఉస్మాన్ రజికుకూడ ప్రాణాప్రాయం ఉండెను. ఈ పరిస్థితుల కారణంగా కొంత మంది ముసల్మాను పురుషులకు మరియు స్త్రీలకు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయుటకు అనుమతి లభించినది. ఆ అనుమతి లభించిన వారిలో హజ్రత్ ఉస్మాన్ రజి మరియు వారి శ్రీమతి హజ్రత్ రుకియా లు కూడ ఉన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసి వెళ్ళినప్పుడు ఆ బృంధానికి వారే నాయకులుగా వ్యవహరించారు. ఎబిసీనియాలో ఉన్నటు వంటి రోజులలో వారికి ప్రచారం చేయు భాగ్యం కూడ లభించింది. ఆ విధముగా ఇస్లాం ప్రారంభ కాలంలో అరబ్‌యేతర దేశాలలో ప్రచారం చేసిన అదృష్టవంతులలో వారు కూడ చేరిపోయారు.

ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కొక్కరికి మరియు ఇద్దరు ఇద్దరు ముసల్మానులకు యస్రబ్ (మదీనా)కు వలస వెళ్ళుటకు అనుమతి ఇచ్చినప్పుడు (కొన్ని కారణాల వలన ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిన ) హజ్రత్ ఉస్మాన్ రజి కూడ తమ శ్రీమతి రుకియాను తీసుకోని మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేశారు. మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత హజ్రత్ ఉస్మాన్ రజి గారి శ్రీమతి హజ్రత్ రుకియా రజి (అనారోగ్యకారణంగా) మృతి చెందారు. హజ్రత్ రుకియా మృతి చెందిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండవ కుమార్తే హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజి వివాహం హజ్రత్ ఉస్మాన్ రజితో జరిపించారు. ఆ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఇద్దరు కుమార్తేలను వివాహం చేసుకున్నందున హజ్రత్ ఉస్మాన్ రజిను జున్నూరైన్ అనే బిరుదుతో ప్రఖ్యాతిగాంచారు.

శ్రోతలారా! అరబ్ దేశంలో అనాధిగా బానిసల పరంపర కొనసాగుతు వస్తుంది. అయితే ఇస్లాం ఆ పరంపరను రద్దు చేసింది. పైగా బానిసను విడిచి పెట్టడంను ఒక గొప్ప పుణ్యకార్యముగా పేర్కొనడం జరిగింది. కథనాలలో పొందుపర్చిన ప్రకారం హజ్రత్ ఉస్మాన్ రజి వేలాది మంది బానిసలను ఇతరుల నుండి కొనుగోలు చేసి వారికి స్వతంత్ర్యాన్ని కల్పించారు. మదీనాలో ఎక్కడ చూసినా, ఏ వీధిలో చూసినా హజ్రత్ ఉస్మాన్ రజి కొనుగోలు చేసి విడిపించిన బానిసలే కనిపించేవారు. ఆ తరువాత కూడ ఈ పుణ్యకార్యమును కొనసాగించుటకు ప్రతి శుక్రవారం రోజున ఒక బానిసను విడిపించే పనిని చేపట్టారు.

హజ్రత్ ఉస్మాన్ రజి కొన్ని అసాధారణమైన ఆర్థిక సేవాకార్యక్రమాలను చేపట్టు భాగ్యము కూడ లభించింది. మదీనా ప్రస్థానం చేసిన తరువాత ముసల్మానులపై చాలా కష్టకాలం వచ్చిపడింది. ఈ క్రమంలో నిత్యవసరాలలో ఒకటైన త్రాగు నీరు వారికి ఒక సమస్యగా మారింది. ఒక యూదుడి ఆధీనంలో ఉన్నటు వంటి మంచినీటి బావిని ఎవరైన కొనుగోలు చేసి ముసల్మానులకు అంకితం చేయండి అని ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను ప్రోత్సహించారు. ఆ ప్రోత్సహం వలన హజ్రత్ ఉస్మాన్ రజి ఆ బావిని కొనుగోలు చేసి ముసల్మానులకు అంకితం చేశారు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ ఉస్మాన్ రజి మరియు ఇతర అనుచరులు మదీనాకు వచ్చి 6 సంవత్సరాలు గడిచిపోయాయి. మక్కాకు చెందిన అన్యారాధులు ముసల్మానులను హజ్ చేయకుండా అడ్డుకోసాగారు. ఆ పరిస్థితులలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక శుభప్రదమైన కలను చూశారు. ఆ కలలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం 1400 నుండి 1500ల మంది అనుచరులతో కలిసి కానా ఖాబా చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. కావున ఆ కలను అనుసరించి హుజూర్ (స) 1400 నుండి 1500ల మంది అనుచరులతో కలిసి కానా ఖాబాను సందర్శించుకోవడం కోసం మక్కాకు బయలుదేరినారు. మక్కాకు సమీపంలో ఉన్నటువంటి హుదేబియా ప్రాంతానికి చేరుకున్న తరువాత ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌లతో సంప్రదింపులు జరుపాలని నిర్ణయించుకున్నారు. ఈ సంప్రదింపుల ఒప్పందాన్ని ఇస్లామీయ చరిత్రలో హుదేబియా ఒప్పందంగా పేర్కొవడం జరిగింది. ఆ సమయంలో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజిను ముసల్మానుల రాయబారిగా మక్కాకు చెందిన ఖురైష్‌ల వద్దకు పంపించారు. ముసల్మానుల రాయబారిగా హజ్రత్ ఉస్మాన్ రజి హుదేబియా ఒప్పందంలో క్రియశీలక పాత్రను పోషించడం వారి జీవితంలోనే అత్యంత ప్రధానమైన సంఘటనగా పేర్కొన వచ్చును. అంతేగాకా భవిష్యత్తులో వెలువడే ఫలితాల దృష్ట్యా చూసినచో దీనిని చాలా గొప్ప సేవాకార్యక్రమముగా చెప్పవచ్చును.

హుదేబియా ఒప్పందం జరిగిన రెండు సంవత్సరాల తరువాత అల్లాహ్ తాలా యొక్క అద్భుతశక్తి ఒక మహత్యమును ప్రదర్శించింది. అనగా హిజ్రి 8వ సంవత్సరంలో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 10వేల మంది అనుచరులతో కలిసి విజయవంతముగా మక్కాలోకి ప్రవేశించారు. ఆ ఘట్టంలో హజ్రత్ ఉస్మాన్ రజి కూడ ఉన్నారు.

ఇస్లాం విస్తరించుతున్న కొద్ది ముసల్మానుల సంఖ్యా పెరుగుతూనే పోతుంది. ఫలితముగా మస్జిదేనబ్వీ నమాజ్ సల్పువారి కొరకు చిన్నదిగా మారిపోయింది. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మస్జిద్‌ను విశాలంగా నిర్మించే ఉద్దేశంతో ఒక ప్రణాళికను రూపొందించారు. ఈ క్రమంలోనే మస్జిద్‌కు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ఇళ్ళను కొనుగోలు చేసి ఆయా ప్రాంతాలను మస్జిద్‌లో కలుపాలని ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో ప్రకటన చేశారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఆర్థిక పరంగా సుసంపన్నులు. పైగా వారికి ఆర్థిక త్యాగస్ఫూర్తి కూడ చాలా ఎక్కువగానే ఉండేది. కావున వారు రజి వెంటనే 25 నుండి 30 వేల దిర్హములను ఏర్పాటు చేసి మస్జిదే నబ్వీకి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ఇళ్ళను మరియు వాటి స్థలాలను కొనుగోలు చేసి మస్జిదే నబ్వీలో కలిపివేశారు. వారు చేసిన ఈ త్యాగంను, ధార్మిక సేవను రాబోవు తరాలు వారు కూడ ప్రళయ కాలం వరకు గుర్తుంచుకుంటారు.

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం కోసం ఆర్థిక త్యాగం చేయమని అనుచరులను ప్రోత్సహించారు. ఆ సమయంలో హజ్రత్ ఉస్మాన్ రజి 1000 ఒంటెలను అందులో 100 ఒంటెలు ధాన్యముతో ఉన్నాయి, 50 లేదా 100 గుర్రాలను, అదే విధముగా 10,000ల దీనారుల నగదును ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో అప్పగించారు. అంతేగాకా మొత్తం సైన్యంలోని 1/3 వంతు సైన్యానికి కావలసిన అన్ని రకాల యుద్ధ సామాగ్రిని ఏర్పాటు చేశారు. హజ్రత్ ఉస్మాన్ రజి చేసిన ఈ త్యాగంను చూసి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సంతోషించారు. హజ్రత్ ఉస్మాన్ రజి కూడ స్వయముగా ఆ యుద్ధంలో పాల్గొన్నారు.

హజ్రత్ ఉస్మాన్ రజి ఇస్లాంకు అందించిన సేవలలో ఒక విశిష్టమైన సేవ ఖుర్‌ఆన్ కరీంను లిఖించునట్టి సేవ. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో వారు రజి దైవవాణిని లిఖించు భాగ్యమును పొందారు. హజ్రత్ ఉస్మాన్ రజికు దైవవాణి లిఖించు భాగ్యముతో పాటు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాల మేరకు సూక్తులను మరియు అధ్యాయమును క్రమబద్దీకరించు భాగ్యము కూడ లభించినది. ఈ సేవా పరంపర భాగ్యము ఖుర్‌ఆన్ కరీం పూర్తిగా అవతరించు మరియు చివరి క్రమబద్దీకరణ వరకు లభిస్తూ వచ్చింది.

హజ్రత్ ఉస్మాన్ రజికు హజ్రత్ అబూబకర్ రజి గారి ఖిలాఫత్ కాలంలో వారి ప్రధాన సహాయకుడిగా కూడ సేవచేయు భాగ్యము లభించింది. హజ్రత్ అబూబకర్ రజి గారి ఖిలాఫత్ సమయంలో వారు చాలా వీలువైన సూచనలను, సలహాలను ఇచ్చేవారు. హజ్రత్ అబూబకర్ రజి పరమపదించిన తరువాత హజ్రత్ ఉమర్ రజి రెండవ ఖలీఫాగా ఎన్నుకోబడినారు. వారు రజి ఇస్లామీయ సామ్రాజ్య సుస్థిరత కోసం వివిధ వ్యవస్థలను ప్రారంభించినప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజికు సద్కాత్ (దాన ధర్మాల) అంశాలను, లెక్కలను చూసుకొను భాగ్యము లభించింది. వారు రజి ఖిలాఫత్ యొక్క న్యాసవంతుడు అనే బిరుదుతో సత్కరించబడ్డారు.

హిజ్రి 23వ సంవత్సరం జుల్ హజ్జ్ 23వ తేదిన హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజిపై హత్యాయత్నం జరిగింది. హజ్రత్ ఉమర్ రజి ఖలీఫాను ఎన్నుకోవడం కోసం ఒక కమిటిని ఏర్పాటు చేశారు. ఆ కమిటిలో మొట్ట మొదటి పేరు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి గారిదే ఉన్నది.

హత్యాయత్నం జరిగిన నాలుగవ రోజు అనగా హిజ్రి 23వ సంవత్సరం జిల్ హజ్జ్ 27వ తేదిన హజ్రత్ ఉమర్ రజి పరమపదించారు. వారు పరమపదించిన మూడు రోజుల తరువాత హజ్రత్ ఉస్మాన్ రజిను అత్యధికులు తమ ఖలీఫాగా ఎన్నుకున్నారు.

హజ్రత్ ఉమర్ రజి ఏర్పాటు చేసిన పాలన విధానమునే హజ్రత్ ఉస్మాన్ రజి కొనసాగించారు. పాలనలో ఎలాంటి ప్రత్యేకమైన మార్పులు చేర్పులు చేయలేదు.

కొన్ని అనివార్యముల కారణంగా కొంత మంది గవర్నర్‌లను మాత్రం మార్చినారు. వారు రజి ఇస్లాం ప్రపంచం మొత్తానికి జుమా నమాజ్ వైపు ప్రత్యేక శ్రద్ధను కల్గించారు. జుమా ప్రసంగం కంటే ముందు ఇచ్చునట్టి రెండవ అజాన్ పరంపరను వారు రజియే ప్రారంభించారు.

హజ్రత్ ఉస్మాన్ రజి గారి ఖిలాఫత్ కాలంలో ఎన్నో నిర్మాణాలను చేపట్టడం జరిగింది. విశాల భవన నిర్మాణాల ప్రణాళికలు ఏర్పాటు చేశారు. ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలను చేపట్టారు. ఎన్నో ప్రజా భవనాలను నిర్మించారు. దారులు వేశారు, వంతెనలు కట్టారు. సత్రాలను ఏర్పాటు చేశారు, విశ్రాంతి భవనాలను నిర్మించారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో ఏయే ఏయే ప్రాంతాలు జయించబడ్డావో, ఆయా ప్రాంతాలలో సైనిక స్థావరాలను ఏర్పాటు చేశారు. అదే విధముగా ప్రభుత్వ కంచెలను పెంచారు. ప్రజలకు గతంలో కన్న ఎక్కువ మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరిగింది.

హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో దేశాలకు దేశాలే జయించబడ్డాయి. ప్రజలు తండోపతండాలుగా ఇస్లాంను స్వీకరించేవారు. ఆ సమయంలోనే ఇస్లామీయ దేశాలలో ఖిలాఫత్ పరంపరను మరియు ఇస్లామీయ కేంద్రీయ వ్యవస్థను కనుమరుగు చేయడం కోసం అతినీచమైన పన్నాగాల క్రమంలోనే యమన్‌కు చెందిన అత్యంత దుష్టయూదుడైన అబ్దుల్లాహ్ బిన్‌సబా నాయకత్వంలో భయంకరమైన ఆందోళనలు, అల్లరులు చెలరేగడం ప్రారంభమైనాయి. ఆయా ఆందోళనలు, అల్లరుల కారణంగానే చివరికి హజ్రత్ ఉస్మాన్ రజి వీరమరణం పొందారు.

వీరమరణం పొందేనాటికి హజ్రత్ ఉస్మాన్ రజి వయస్సు 82 సంవత్సరాలు. వారు రజి ఎంతో నిష్టాపరత గలవారు, ధార్మికత కల్గినవారు, దైవంపై పూర్తి నమ్మకం గల మహాత్ములు. వారి జీవితం మొత్తం ఇస్లాంకు సేవ చేయడం, నమాజ్‌లు చేయడం వంటి కార్యక్రమాలలోనే గడిచింది. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకముగా అభిమానించే అనుచరులలో వీరు ఒకరు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలో అనేక సార్లు హజ్రత్ ఉస్మాన్ రజి పట్ల సంతృప్తిగా ఉన్నట్లు ప్రకటించారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇద్దరు కుమార్తెలు ఒకరి తరువాత మరొకరు వారి వైవాహిక బంధంలో చేరినారు. ఆ కారణంగానే వారికి జున్నూరైన్ అనే బిరుధు లభించింది.

ఇస్లాం వైభవాన్ని చాటి చెప్పడం కోసం, ఖుర్‌ఆన్‌ను విస్తరింపజేయడం కోసం, ఖిలాఫత్ స్థాపన కోసం తమ ధనమును, ప్రాణాలను, సమయాన్ని, గౌరవాన్ని అన్నింటిని అంకితం చేశారు. ఎంతో విధేయతతో దైవకార్యములను పూర్తి చేశారు. అల్లరులు చెలరేగుతున్న సమయంలో అధికారం, శక్తి సామర్థ్యములు ఉన్నప్పటికి శాంతి స్థాపన కోసం ఎంతో సహనాన్ని, ఓర్పును ప్రదర్శించారు. రాబోవు తరాల వారు వారి ఈ పవిత్రమైన ఆదర్శమును ప్రళయ కాలం వరకు గుణపాఠముగా అలవర్చుకుంటారు. ఇన్షా అల్లాహ్.

**హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ సాహెబ్ రజి గారి ప్రస్తావన:**

నా ఈ ఉపన్యాసపు రెండవ భాగంలో సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రముఖ అనుచరులైన హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ రజియల్లాహ్ అన్‌హు గారి పవిత్రమైన జీవిత చరిత్రలో నుండి కొంత భాగాన్ని

మీ ముందు ప్రస్తావించుతాను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభప్రదమైన హస్తముపై బైఅత్ చేసిన వారి జీవిత చరిత్రను మనం చదివినచో నిస్సందేహముగా మన ముందుకు వచ్చు అంశమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల ఉత్తమోత్తమైన అలవాట్లు, సద్గుణాలన్నియు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో మనకు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలోనే హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రముఖ అనుచరులైన హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారి పవిత్ర జీవితంలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలను మీ ముందు ప్రస్తావించుతాను.

శ్రోతలారా!. హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజియల్లాహ్ తాలా అన్హు గారు ఒక గౌరవప్రదమైన ఘోరి వంశానికి చెందినవారు. వారు మాలేరుకోట్ల రాజ్యానికి రాజుగా కొనసాగేవారు. వారి పూర్వీకులలో ఒకరైన షేక్ సదర్ జహాc సాహెబ్ గారు చాలా గొప్ప దైవ మహాత్యపు జనులుగా ప్రాముఖ్యతను సాధించారు. పైగా జలాలబాద్‌లోని ఉన్నటు వంటి సరావనీ సమాజానికి చెందిన పఠాన్ తెగస్థులు. హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజి గారి తండ్రి పేరు నవాబ్ గులాం ముహమ్మద్ ఖాన్. హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారు క్రీ॥శ॥01 జనవరి 1870లో నవాబ్ భేగం సాహెబా గారికి జన్మించారు. వీరు తమ తల్లికి మొదటి కుమారుడు మరియు సోదరులందరిలో మూడవ వారు. బాల్యం నుండే వారిలో ఇస్లాం పట్ల ఆసక్తి, శ్రద్ధ ఉండేవి. వీరికి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ప్రత్యక్షముగా పరిచయం ఏర్పడడానికి ముందే హజ్రత్ నవాబ్ సాహెబ్ గారి వంశానికి చెందిన ఒక మహోన్నతునికి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో సత్సంబంధాలు కొనసాగుచుండెను. ఆ సత్సంబంధాల వలనే చివరికి హుజూర్ అలైహిస్సలాం మాలేరుకోట్లకు వెళ్ళుటకు కారణమైనాయి. 1884లో హుజూర్ అలైహిస్సలాం మాలేరుకోట్లకు వెళ్ళడానికి గల కారణం నవాబ్ ఇబ్రాహీం అలీ ఖాన్ గారు బరాహీనే అహ్మదియ్య ప్రచురణలో కొంత భాగపు బాధ్యతను తీసుకున్నారు. వారు అనారోగ్యముగా ఉన్నారనే వార్తను తెలుసుకున్నందున వారి కోసం దుఆ చేయుటకై మాలేరుకోట్లకు వెళ్ళారు. తద్వార ఆ మహోన్నతుడిని పరామర్శించినట్లుగా ఉంటుంది మరియు వారు అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెల్పినట్లుగా ఉంటుందనేది అట్టి ప్రయాణపు సంకల్పం.

హజ్రత్ నవాబ్ సాహెబ్ గారి పెంపకం బాల్యం నుండి ధార్మికపరమైన పరిసరాలలోనే జరిగింది. బాల్యంలోనే వారు తమ ఉపాధ్యాయుని నోటి వెంట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి పేరును విన్నారు. వారిపై ధార్మిక ప్రభావం చాలా ఎక్కువగా ఉండెను. అప్పటి వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎలాంటి ప్రకటన చేయలేదు. అయినా కూడ నెమ్మది నెమ్మదిగా హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం గారి పేరు వారి వరకు చేరుకున్నది. హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారు 1899లో నుండి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఉత్తర ప్రత్యుత్తరాల పరంపరను కొనసాగించారు. హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారు 1890 వ సంవత్సరంలో 20 సంవత్సరాల వయస్సులో ఖాదియాన్‌కు మొదటిసారి చారిత్రాత్మక ప్రయాణం చేశారు. అల్లాహ్ తాలా బాల్యం నుండే వారి స్వభావంలోనే సద్భావన దృక్పథంను జనింపజేసినందున వారు సత్యాన్వేషణ ఉద్దేశంతో ఈ ప్రయాణంను చేశారు. ఎందుకనగా అప్పటి వరకు వారు ఇంకా అహ్మదియ్యత్‌ను స్వీకరించలేదు. ఆ తరువాత వారిలో తలెత్తిన కొన్ని ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానాలను విన్న తరువాత వారు ఎలాంటి ఆలస్యం చేయకుండానే బైఅత్ చేస్తున్నట్లుగా లేఖ వ్రాసారు. బైఅత్ రిజిష్టర్‌లో వారి బైఅత్ సంఖ్య 210గా మరియు బైఅత్ తేది 19 నవంబర్ 1890గా పొందుపర్చబడింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచన ఇజాలే అవ్‌హామ్‌లో హజ్రత్ నవాబ్ సాహెబ్ గారిని మరియు వారి వంశాన్ని గూర్చి ప్రస్తావించారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ నవాబ్ సాహెబ్‌కు ఒక లేఖ వ్రాసారు. అందులో పదేపదే కొంత కాలం హుజూర్ అలైహిస్సలాం సాన్నిహిత్యంలో ఉండమని వ్రాస్తూ వారిని ప్రోత్సహించడం జరిగింది. హుజూర్ (అ) తమ ఒక లేఖ చివరిలో ఈ విధముగా వ్రాసారు. " ఏ విధముగానైన మీరు 27 డిసంబర్ 1892లో నిర్వహించనున్న జల్సాలో తప్పకుండా పాల్గొనాలని నేను ఆశిస్తున్నాను."

కావున హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు ఆ నాటి జల్సాలో పాల్గొన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రత్యేక శ్రద్ధ, ఆప్యాయత, దుఆల ఫలితముగా అల్లాహ్ తాలా తన అనుగ్రహాలను నవాబ్ సాహెబ్ కోసం అనుగ్రహించగా వారి కష్టాలన్నియు దూరమైపోయాయి. ఫలితముగా స్వచ్ఛమైన నిండు మనస్సుతో ఖాదియాన్‌కు ప్రస్థానం చేయు భాగ్యమును కూడ అనుగ్రహించాడు. ప్రస్థానం తరువాత " అద్దార్" కు అంటిపెట్టుకొని మట్టితో నిర్మించిన రెండు గదులలో వారు రజి నివాసం ఉన్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆప్యాయత లేక్కలేనంతగా అనుక్షణం వారిపై బహిర్గతమయ్యేది. ఖాదియాన్‌లో ఒక ఇంటిని నిర్మించుకోండి అని హుజూర్ అలైహిస్సలాం హజ్రత్ నవాబ్ సాహెబ్‌కు అనేకసార్లు సూచించారు. అల్లాహ్ తాలా వారి ఇంటికి చాలా శుభాలను కల్పించాడు. హజ్రత్ నవాబ్ సాహెబ్ గారి మొదటి భార్యకు ఇద్దరు కుమార్తేలు జన్మించారు. వారిలో ఒకరు అమతుస్సలాం కాగా, ఆ కుమార్తే కొన్ని నెలలకే మృతి చెందినది. రెండవ కుమార్తే హజ్రత్ బూ జైనబ్ భేగం సాహెబ్ గారు. వీరు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ సాహెబ్ గారి సతీమణి. వీరు 19 మే 1893లో జన్మించారు. ఆ తరువాత అల్లాహ్ తాలా వీరికి నలుగురు కుమారులను అనుగ్రహించాడు.

అల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకు క్రీ॥ శ॥ 1908లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పెద్ద కుమార్తే హజ్రత్ నవాబ్ ముబారక భేగం సాహెబా గారి నిఖా హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ సాహెబ్‌తో జరిగింది. ఈ నిఖాను హజ్రత్ మౌల్వీ నూరొద్దీన్ సాహెబ్ రజి చదివించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత 14 మార్చి 1909లో హజ్రత్ నవాబ్ ముబారక భేగం గారి అప్పగింతల కార్యక్రమం పూర్తి చేసుకొని హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారి ఇంటికి వచ్చారు. హజ్రత్ నవాబ్ సాహెబ్ గారి మొదటి భార్యకు ఒకే ఒక కూమార్తే ఉండెను. వారి పేరు హజ్రత్ నవాబ్ బూ జైనబ్ భేగం సాహెబా గారు, వీరి వివాహం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతి ప్రియమైన హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారితో 9 మే 1909లో జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సంబంధాన్ని తమ శుభప్రదమైన జీవితంలోనే నిశ్చయించారు. హజ్రత్ బూ జైనబ్ సాహెబా గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి నాయనమ్మ (తండ్రి గారి తల్లి, దాది). వాస్తవానికి నవాబ్ సాహెబ్ మరియు హజ్రత్ నవాబ్ ముబారక భేగం సాహిబాల మధ్య 27 సంవత్సరాల వ్యత్యాసం ఉన్నప్పటికి హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు హజ్రత్ నవాబ్ ముబారక భేగం సాహిబా గారి తెలివితేటలు, సంగ్రహణ శక్తి, అభిమానం, విధేయత, జీవితమును చాలా గౌరవించేవారు. వీరు ఒక పవిత్రమైన తండ్రి యొక్క శుభప్రదమైన కుమార్తే అని హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు గ్రహించారు. హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు చిన్న చిన్న విషయాలలో కూడ హజ్రత్ నవాబ్ ముబారక భేగం సాహిబా గారి శుభప్రదమైన సలహాలు, సూచనలు తీసుకోవడానికి ప్రయత్నించేవారు.

ఒకసారి నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను తీసుకవచ్చి దానిపై కొన్ని పంక్తులు వ్రాయమని హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు హజ్రత్ ముబారక భేగం సాహిబాను కోరినారు.

అందుకు హజ్రత్ ముబారక భేగం సాహిబా గారు ఆ క్యాలెండర్ పై భాగంలో ఇలా వ్రాసారు.

ఫజల్ ఖుదాక సాయా హమ్ ఫర్ రహే హమేషా
హర్ దిన్ చఢే ముబారక్ హర్ షబ్ బ ఖైర్ గుజ్‌రే.

హజ్రత్ ముబారక భేగం సాహిబా ఇలా తెలిపారు. ఈ పంక్తులను హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు ప్రతి సంవత్సరపు నూతన క్యాలెండర్‌పై వ్రాసుకునేవారు. ఆ విధముగా హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు ప్రతి సందర్భములో హజ్రత్ ముబారక భేగం సాహిబాను కొన్ని పంక్తులు వ్రాసి ఇవ్వమని కోరేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ నవాబ్ సాహెబ్‌ను పదే పదే ఖాదియాన్‌కు రమ్మని, ఖాదియాన్‌లోనే ఇంటిని నిర్మించుకొమ్మని సూచించేవారు. కావున హజ్రత్ నవాబ్ సాహెబ్ ఖాదియాన్‌కు రావడానికి ముందే దారుల్ మసీహ్‌కు తూర్పుదిశలో రెండు గదులను నిర్మింపజేశారు. కొన్ని సంవత్సరాల తరువాత వాటిని కూల్చివేసి గట్టి పునాధులతో మంచి ఇంటిని నిర్మించుకున్నారు. ఈ నిర్మాణం కూడ " అద్దార్ "లోనే అంతర్భాగమైపోయింది. ప్రథమ ఖలీఫా కాలంలో వారు రజి ఆనాటి ఖాదియాన్ జనవాసాల నుండి దూరంగా ఒక విశాలమైన ప్రాంతంలో దారుస్సలాం పేరుతో ఒక భవనాన్ని నిర్మించి, ఆ ప్రాంతంలో తోటను కూడ నాటించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ నవాబ్ సాహెబ్‌కు " ఖాదియాన్‌కు వస్తున్నప్పుడు మీరు మీ ఫోనోగ్రాఫ్‌ను కూడ వెంట తీసుకరండి, తద్వారా విదేశీయులకు అల్లాహ్ సందేశాన్ని చేరవేయు క్రమంలో కొన్ని సందేశాలను పంపించవచ్చును " అని ఒక లేఖ వ్రాసారు. కావున హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు తమ వెంట ఫోనోగ్రాఫ్‌ను కూడ ఖాదియాన్‌కు తీసుకవచ్చారు. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పద్యం " ఆవాజ్ ఆ రహిహై ఫోనోగ్రాఫ్ సే " మరియు ఇతర కొన్ని పద్యాలు, ఉపన్యాసాలను నింపారు. అలా హజ్రత్ నవాబ్ సాహెబ్ గారికి వారి ఫోనోగ్రాఫ్‌లో విధేశీయులకు చేరవేయడం కోసం

అల్లాహ్ సందేశాన్ని రికార్డు చేయు భాగ్యము లభించింది.

హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు పౌరుషంగల, గౌరవం గల, వ్యవహార పటిమ గల, విధేయత గల మహోన్నతులు. అల్లాహ్ తాలా వారికి సున్నిత మనస్థత్వంను, మేధాశక్తిని అనుగ్రహించాడు. అందువలన వారే స్వయముగా వివిధ సమస్యలను ఆధ్యాయణం చేసి పరిష్కారం చేసేవారు. కోపం, అసూయ వంటివి ఏ మాత్రం ఉండేవి కావు. నిజాన్ని ఎల్లప్పుడు నిర్భయముగా స్వీకరించేవారు. ప్రాథిమిక ధార్మిక విద్యను అభ్యసించిన తరువాత లాహోర్‌లోని ఎఛిసెన్ కాలేజిలో చేరినారు. ఆ కాలేజిని ఆనాటి ప్రభుత్వం సంపన్నుల పిల్లల విద్య కోసం ప్రారంభించింది. మహిళల సంస్కరణ కోసం వారు అంజుమన్ ముస్లేహుల్ ఖవాన్ అనే సంస్థను స్థాపించారు. అదే విధముగా ఒక పాఠశాలను కూడ ప్రారంభించారు. ఆ పాఠశాల ఖర్చు మొత్తాన్ని వారే స్వయముగా భరించేవారు. విద్యలో ఉన్నత స్థాయిని అధిగమించాలనే ఉత్సాహం వారికి ఎక్కువగా ఉండేది. మదర్స అహ్మదియ్య కోసం వారు అనేక సార్లు ఆర్థిక సహాయంను అందించారు. వారి దృఢమైన ప్రోద్భల్యంతోనే ఖాదియాన్‌లో కాలేజిని నిర్మించారు.

వారి స్వభావంలోనే దానగుణం ఉప్పొంగుతూ ఉండేది. జమాఅత్‌కు చెందిన పేదవారు వారి రజి  గారి దాతృత్వ గుణం ద్వారా సుఖ:వంతమైన జీవితాన్ని గడిపేవారు. వారు రజి ఎన్నడు కూడ దు:ఖం చెందలేదు, బాధపడలేదు. వారి ముఖము ఎల్లప్పుడు సంతోషం మరియు చిరునవ్వులతో వెలుగొందుతూ ఉండేది. అల్లాహ్ తాలాపై గట్టి నమ్మకం, విశ్వాసం ఉండేది.  వారిలో ఎంతటి వినయం ఉండేదనగా మస్జిద్ ముబారక్‌లోని చివరి వరసలో చెప్పులకు సమీపంలో వారు కూర్చునేవారు. జమాఅత్ సేవాకార్యక్రమాలలో ఎల్లప్పుడు ముందుండేవారు.

హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ తాలా పట్ల ఎంతో స్వచ్ఛత మరియు విధేయతతో కూడిన అనుబంధాన్ని పెంచుకున్నారు. ఆ కారణం చేతనే నవాబ్ సాహెబ్‌కు చివరి రెండు వారములు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ గారిని పరామర్శించడంతో పాటు వారి రజికి సేవ చేయు అద్భుత భాగ్యమును పొందారు. డాక్టర్‌లు నగరం నుండి దూరంగా ఏదేని ఆహ్లదకరమైన వాతవరణంలో ఉండమని సలహాలు ఇచ్చారు. అందువలన హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు తమ భవనంలోని ఒక భాగాన్ని ఖాళి చేసి హుజూర్ రజికు ఇచ్చారు. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి 27 ఫిబ్రవరి 1914లో  అట్టి భవనానికి చేరుకున్నారు.  ఆ ప్రాంతాన్ని చాలా ఇష్టపడ్డారు. రెండు వారముల తరువాత 13 మార్చి 1914వ తేదిన హజ్రత్ ఖలీఫ అవ్వల్ రజి దారుస్సలాంలోనే పరమపదించారు.

01 జనవరి 1903న ఉదయం కాలినడకకు వెళ్ళినప్పుడు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నవాబ్ సాహెబ్‌తో ఇలా అన్నారు. “ ఈ రోజు రాత్రి ఒక దైవ స్వప్నంలో మీ రూపం మా ముందుకు వచ్చింది. “ హుజ్జతుల్లాహ్ ” అని మీ గురించి దైవవాణి అవతరించింది. ఈ దైవవాణిని పరిశీలించగా తెలిసినదేమనగా, మీరు మీ బంధువు మిత్రులందరిని, మీ జాతి వారిని  వీడి వచ్చారు. కావున అల్లాహ్ తాలా మీకు హుజ్జతుల్లాహ్ అని నామకరణం చేశాడు. అనగా మీ ద్వారా సత్యనిదర్శనం పూర్తి గావించబడుతుంది. హజ్రత్ నవాబ్ సాహెబ్ గారు అనేకసార్లు ఆర్థిక త్యాగాలలో పాలుపంచుకున్నారు. చందాలు చెల్లించారు. భవన నిర్మాణాలకు , భవనాలను విశృత పర్చుటకు అవసరం వచ్చిన ప్రతీసారి నగదును సమకూర్చేవారు. ఈ క్రమంలో మదర్శ అహ్మదియ్య, మినారతుల్ మసీహ్, కేంద్రీయ గ్రంథాలయము వంటివి గలవు. వారురజి ఖాదియాన్ లో ఎన్నో ప్రజాప్రయోజన కార్యక్రమాలనలు చేపట్టారు. రోడ్లను విశాలంగా వేయించారు, పటిష్టమైన మురికి కాలువలను కట్టించారు. అనారోగ్యుల కోసం ఒక పెద్ద మొత్తాన్ని  సమకూర్చేవారు. ఇవియే కాకుండా జమాఅత్‌కు చెందిన ప్రప్రథమ ప్రతికా అల్ హకమ్‌కు ఆర్థిక సహాయంను అందించారు. దారుజ్జుఅఫాఅ కొరకు భూమిని, అదే విధముగా అల్ ఫజల్‌ను ప్రారంభించినప్పుడు కూడ వారు చాలా పెద్ద మొత్తంలోనే  ఆర్థిక సహాయంను అందించారు.

అల్ ఫజల్‌ను ప్రారంభించడానికి హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారు కొంత నగదును మరియు కొంత భూమిని చెల్లించారు. వాటితో పాటు తమ భవనపు క్రింది భాగాన్ని కూడ కార్యాలయం కోసం ఇచ్చారు. బెహిష్తి మఖ్బర ఏర్పాట్లను చూడడానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ మౌల్వీ నూరొద్దీన్ సాహెబ్ రజి గారి నాయకత్వంలో ఒక కమిటిని ఏర్పాటు చేశారు. 1906 జనవరిలో సదర్ అంజుమన్ అహ్మదియ్యను ప్రారంభించడం జరిగింది. అంజుమన్ సభ్యులలో  హజ్రత్ నవాబ్ సాహెబ్ రజి గారు కూడ ఒకరు. హజ్రత్ నవాబ్ రజి గారికి 1900ల నుండి 1918 వరకు అనేక రకాల జమాఅత్ బాధ్యతలను చేపట్టు భాగ్యము లభించింది. సదర్ అంజుమన్ అహ్మదియ్య స్థాపించడానికి ముందు జనవరి 6వ తేది నుండి డిసంబర్ 5, 1902 వరకు వారు రజి రివ్యూ పత్రికకు అసిస్టెంట్ ఫైనాన్షిల్ సెక్రటరిగా, ఆ తరువాత  ఫైనాన్షియల్ సెక్రటరిగా సేవలందించు భాగ్యమును కూడ పొందారు. 1909లో సదర్ అంజుమన్ అహ్మదియ్యలో న్యాసాధిపతిగా నియమితులైనారు. 1911లో వారు రజి సదర్ అంజుమన్ అహ్మదియ్య తరుపున నాజిర్ గా నియమితులైనారు.  1915 నుండి 1916 వరకు అనగా రెండు సంవత్సరాల పాటు హజ్రత్ నవాబ్ సాహెబ్ సదర్ అంజుమన్  అహ్మదియ్య జనరల్ సెక్రటరిగా బాధ్యతలు చేపట్టారు.

హజ్రత్ నవాబ్ సాహెబ్ రజి గారు ప్రతి ఒక్కరితో మర్యాదగా వ్యవహరించేవారు, పదవిదారుల స్థాయిని గౌరవించేవారు. తమ పిల్లలకు మరియు ఇతరలకు కూడ అలా వ్యవహరించాలని సూచించేవారు.

వారు రజి తమ సోదరులను, ప్రముఖ అనుచరులను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కుటుంబీకులను చాలా గౌరవించేవారు. హజ్రత్ నవాబ్  సాహెబ్ గారు ఎంతో ఓర్పును, సహనంను కల్గియుండేవారు. వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన మరియు వారు అహ్మదీయులని ప్రకటించుకున్న పరిస్థితులను చూసినచో ప్రత్యేకించబడిన వారి ధైర్యసహసాలను గూర్చి తెలుస్తుంది. వారు చాలా పవిత్రతను పాటించేవారు, మారుతున్న కాలం దృష్ట్యా కూడ వారు రజి పరదా ఆదేశాన్ని చాలా కఠినముగా పాటించేవారు. నమాజ్‌లు మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. క్రమం తప్పకుండా ఖుర్‌ఆన్ కరీం పారాయణం చేసేవారు. ఎల్లప్పుడు ధార్మిక కార్యక్రమాలలో సేవలందిస్తూ ఉండేవారు. వారు రజి సాధారణముగా రాత్రివేళ త్వరగా మేల్కొనేవారు, తహోజ్జుద్‌ను క్రమం తప్పకుండా చదివేవారు. హజ్రత్ నవాబ్ సాహెబ్ రజి గారి శ్రీమతి హజ్రత్ నవాబ్ ముబారక భేగం సహిబా రజి వారిని గూర్చిఇలా తెలిపారు.

“ వారు రాత్రివేళ తహోజ్జుద్ నమాజ్ సల్పుచున్నప్పుడు దేవుని తేజస్సు గదిలోకి వస్తున్నట్లుగా అనిపించేది.”

హజ్రత్ నవాబ్ సహెబ్ రజి ఫజర్ నమాజ్ కంటే ముందే ఖుర్‌ఆన్ మజీద్‌ను పారాయణం చేసేవారు. మరల ఇలా తెలిపేవారు. “ఖుర్‌ఆన్ మజీద్ ఒక సముద్రం లాంటింది. ఆ సముద్రం లోనికి ఎవరు వెళ్ళిన ఖాళి చేతులతో బయటికి రారు.”  హజ్రత్ నవాబ్ సాహెబ్ రజి సాధారణముగా రోజు డైరిని వ్రాయక పోయినా కూడ వారు వ్రాసిన డైరిని చూసినచో వారి జీవిత చరిత్రకు చెందిన ఎన్నో విలువైన అంశాలు స్వయముగా వారి కలం ద్వారా మన ముందుకు వస్తాయి. హజ్రత్ నవాబ్ సాహెబ్ రజి 75 సంవత్సరాల వయస్సులో క్రీ|| శ|| 1945 ఫిబ్రవరి 10 వ తేదిన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

హజ్రత్ నవాబ్ రజి జనాజను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి తమ భుజస్కంధాలపై మోసారు. బహిష్తి మఖ్బురా ఖాదియాన్ ప్రక్కన ఉన్నటు వంటి తోటలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి హజ్రత్ నవాబ్ రజి గారి జనాజ నమాజ్‌ను చదివించారు. ఆపై వారిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మఖ్బురా ఉన్నటు వంటి ప్రత్యేక భాగంలో సమాధి చేశారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!. వారికి తనకు అత్యంత సమీపంలో స్థానంను కల్పించుగాకా!. ఆమీన్.

శ్రోతలారా!. హజ్రత్ అఖ్దస్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులైన సయ్యదినా హజ్రత్ ఉస్మాన్ ఘని రజి మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన  హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజి గార్ల పవిత్రమైన జీవితపు ముఖ్య ఘట్టాలను మీరు ఆలకించారు. ఈ ఘట్టాల ద్వారా  “ వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్ హఖూ బిహిం ” కి చెందిన నిజమైన చిత్రములు మన ముందుకు వస్తాయి. ఇరువురి జీవిత చరిత్రకు చెందిన ఘట్టాలలో చాలా వరకు పోలికలు ఉన్నాయి. హజ్రత్ అఖ్దస్  గారి ఈ పద్యపు పంక్తులు వారి పక్షంలో చాలా వరకు  నిలుస్తాయి.

**ముబారక్ ఓ జో అబ్ ఈమాన్ లాయా**
**సహాబా (రజి) సే మిలా జబ్ ముజ్‌కో పాయా**
**వహి మఏ ఉన్‌కో సాఖీనే పిలాది**
**ఫసుబ్‌హానల్లజి అఖ్‌జల్ ఆది.**

వ ఆఖిరు దఅవానా అనిల్ హంద్‌లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను  సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సద్గుణములు.

**" నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలను ఇప్పుడు ప్రస్తావించెదము. వారి ప్రవక్తృత్వ ప్రకటనకు పూర్వము వారి జాతి వారిని " విశ్వసనీయుడు" మరియు "సత్యవంతుడు" అని నామకరణం చేయుట వారి సద్గుణముల గూర్చి సామూహిక సాక్ష్యముగా నిలిచినది.

అవినీతి నిరూపణ కాని వారు ప్రపంచములో చాలా మంది ఉంటారు. కఠిన పరీక్షను ఎదుర్కొనే అవకాశము రాని వారు కూడ చాలా మంది ఉంటారు. సామాన్య పరీక్షలు వారికి ఎదురైనప్పుడే వారి నిజాయితి తెలియవచ్చును. అయిన కూడ వారి జాతి వారికి ఎలాంటి ఒక ప్రత్యేక నామమును బహూకరించదు. ఎందుకనగా ఒక ప్రత్యేక లక్షణములో ఇతరులందరిని మించి గుర్తింపు పొందినప్పుడే ఆ వ్యక్తిని ప్రజలు ప్రత్యేక నామముతో సత్కరించెదరు. యుద్ధములో పాల్గొను ప్రతి సైనికుడు తన ప్రాణమును పణంగా పెట్టును. కాని ఆంగ్ల జాతి తమ ప్రతి సైనికునికి విక్టోరియా క్రాస్‌ను ప్రధానము చేయదు. లేదా జర్మని జాతి తమ ప్రతి సైనికునికి అయిరన్ క్రాస్‌తో సన్మానించదు. ఫ్రాన్స్‌లో విద్యారంగములో ఆసక్తి కనబర్చువారు లక్షలాది మంది ఉంటారు. కాని ప్రతి ఒక్కరికి లిజన్ ఆఫ్ ఆనర్ పట్టా లభించదు. కనుక ఒక వ్యక్తి " విశ్వసనీయుడు" "సత్యవంతుడు" గా ఉండుటకు అతని ఉన్నతమునకు నిదర్శనము కాదు. కాని ఒక వ్యక్తికి జాతి మొత్తం " విశ్వసనీయుడు" " సత్యవంతుడు" అను బిరుదు ప్రాధానం చేయుట సాధారణ విషయం కాదు. ప్రతి తరములో ఒక్కొక్కరికి " విశ్వసనీయుడు" సత్యవంతుడు" అనే బిరుదు మక్కా ప్రజలు ఇచ్చినను ఆ బిరుదు పొందు వాడు గొప్ప వ్యక్తి అనబడును. కాని అరబ్ చరిత్ర సాక్ష్యముగా అరబ్ ప్రజలు ఏ తరములో ఎప్పుడు కూడ ఏ వ్యక్తికి ఈ బిరుదును ప్రదానం చేయడం జరుగలేదు. వందలాది సంవత్సరముల అరబ్ చరిత్రలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం మాత్రమే ఒక ఉదాహరణగా కనిపించెదరు. అరబ్ వాసులు వారికి " విశ్వసనీయుడు" " సత్యవంతుడు" అనే బిరుదులు ప్రదానం చేసిరి. అరబ్ వందలాది సం॥ల చరిత్రలో జాతిలోని ఒక్క వ్యక్తికి " విశ్వసనీయుడు" " సత్యవంతుడు" అనే బిరుదులు ప్రధానం చేయుట అతని విశ్వసనీయత, సత్యము ఈ రెండింటిలో వారి ఉదాహరణ మరో వ్యక్తిలో ఉన్నట్లు అరబ్‌లు చూడలేదు. సూక్ష్మ దృష్టిలో అరబ్బులు పేరు పొంది ఉంటారు. వారు నిరుపమాణమని తేల్చినది ప్రపంచములో నిశ్చయముగా సాటిలేనిదిగా భావించబడును.

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మికత మరియు శారీరక పవిత్రత.**

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎవ్వరిని దూషించేవారు కాదు. వృధా ప్రమాణములు చేయువారు కాదు. అరబ్‌లో నివసించు వారిలో ఇటువంటి ప్రవర్తన అరుదైన విషయమే. అరబ్బులు అలవాటుగా దుర్భాషలాడేవారని మేము అనలేము కాని నిస్సందేహముగా అలవాటుగా ప్రమాణములు చేసేవారని చెప్పవచ్చును. నేటి వరకు అరబ్‌లో అధికముగా ప్రమాణములు చేయు ఆచారము కొనసాగుచున్నది. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌ను అమితముగా గౌరవించడంతో అసందర్భముగా అతని పేరు ఉచ్చరించుటను ఎప్పుడు ఇష్టపడేవారు కాదు. పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేవారు. సదా దంతములను శుభ్రపరుచు కునేవారు. ఈ విషయమును గూర్చి గట్టిగా వారిట్లు ఆదేశించేవారు. ముస్లింలు ఇబ్బందులకు గురి అగుదురనే భయము నాకు లేనిచో ప్రతి ప్రార్ధనకు ముందు దంతములను శుభ్రము చేయవలెనని నేను ఆదేశించేవాడిని. (మిష్కాత్ కితాబు త్తహారత్)

భోజనము చేయుటకు ముందు కూడ చేతులను శుభ్రపర్చుకునేవారు. భోజనము తరువాత కూడ చేతులను శుభ్రపర్చుకొని పుక్కిలించేవారు. అంతేగాకా ఉడికిన పదార్థములను భుజించిన తరువాత పుక్కిరిల్లనిదే ప్రార్ధనకు వెల్లుటను ఇష్టపడేవారు కాదు. (బుఖారి, కితాబుల్ అత్‌యమహ్)

ముస్లిములు సమావేశమగు ఏకైక స్థలం మస్జిదులు. వాటి పరిశుభ్రత పట్ల వారు ప్రత్యేక శ్రద్ధ వహించేవారు. పరిశుభ్రమైన గాలిని పీల్చుకొనుటకు సమావేశములు జరుపు సమయంలో మస్జిద్‌లను శుభ్రపర్చి, వాటిని సుగంధపు పరిమళాలతో నింపాలని వారు (స) ముస్లిములను ప్రత్యేకముగా ఆదేశించేవారు.

దుర్వాసన గల పదార్థములు భుజించి మస్జిద్‌లకు రాకూడదని అనుచరులను వారు సదా అదేశించే వారు.

రహదారుల శుభ్రత గూర్చి వారు ప్రత్యేకముగా ఆదేశించే వారు. రహదారులలో ఏదేని హాని కర వస్తువులు గాని, రాళ్ళు, ఇబ్బందులకు గురి చేయు వస్తువులు కనిపించినచో వాటిని స్వయముగా వారే దూరం చేసేవారు. రహదరులను శుభ్రపరిచే వ్యక్తులతో అల్లాహ్ ఆనందపడునని అతనికి పుణ్యము చేకూర్చునని వారు (స) తెలుపేవారు.

రహదారులనుమూసివేయుట, రోడ్లకు ఇరువైపుల కూర్చొనుట, బాటసారులకు ఇబ్బంది కలిగించే వస్తువులను పడవేయుట, దారిలో కాలకృత్యాలు తీర్చుకొనుట మొ॥ వాటిని అల్లాహ్ ఇష్టపడడని వారు తెలిపేవారు.

నీటి శుభ్రత పట్ల వారు ప్రత్యేక జాగరూకత కలిగి ఉండేవారు. నిలిచి ఉన్న నీటిలో ఎన్నడు మూత్ర విసర్జన చేయకూడదని తమ అనుచరులకు ఎల్లప్పుడు సూచించేవారు. నిలిచి ఉన్న నీటితో కాలకృత్యములను తీర్చుకొనుటను వారు కఠినముగా నివారించే వారు. (బుఖారి, కితాబుల్ వజూ)

**ఆహారములలో నిరాడంబరత, ధార్మికత:-**

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్న పానీయములలో సదా నిరాడంబరతను పాటించేవారు. భోజనములో ఉప్పు అధికమైనను, ఉప్పు లేకున్నను, భోజనము రుచికరముగా లేకున్నను వారు అసంతృప్తి ప్రదర్శించే వారు కాదు. సాధ్యమైనంత వరకు ఇటువంటి భోజనము భుజించి వండిన వ్యక్తి బాధ పడకూడదనే ప్రయత్నించే వారు. మరీ భరించలేనట్లు వండినచో తక్కువ భుజించేవారు. కాని దీనితో నాకు బాధ కలిగినదని బహిర్గతం చేసేవారు కాదు.(బుఖారి).

వారు భోజనము చేయునప్పుడు అహారము వైపు దృష్టి సారించి ఇట్లనేవారు. కొందరు గర్వమును ప్రదర్శించుచు ఒక వస్తువును ఆధారముగా చేసుకొని అవసరము లేని విధముగా భుజించుటను నేను ఇష్టపడను. (బుఖారి కితాబుల్ అత్‌యమహ్)

వారి వద్దకు ఏదైనా తినుపదార్థం వచ్చినప్పుడు అనుచరులలో పంచిపెట్టి తరువాత వారు తినేవారు. ఒకమారు వారి వద్దకు కొన్ని ఖర్జూరములు వచ్చినవి. అనుచరుల సంఖ్యను వారు అంచనా వేయగా ఒక్కొక్కరికి ఏడు ఖర్జూరములు వచ్చుచుండెను. కనుక అనుచరు లందరికి ఏడు ఏడు ఖర్జూరములు పంచిరి.

(బుఖారి కితాబుల్ అత్‌యమహ్: అబూహురైరహ్ ఉల్లేఖనము)

హజ్రత్ అబూహురైరాహ్ ఉల్లేఖనం ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు కూడ ఒక్క రొట్టే పుష్టిగా భుజించ లేదు. వారు ఒకసారి దారిలో వెళ్ళుచుండగా కొందరు ఒక మేకను కాల్చి విందు చేసుకొనుచుండగా హుజూర్ (స) వారిని చూశారు. వారు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను చూసి విందుకు ఆహ్వానించారు. కాని హుజూర్ (స) తిరస్కరించారు.

(బుఖారి కితాబుల్ అత్‌యమహ్)

దీని అర్ధము కాల్చిన మాంసము తినుట వారికి ఇష్టము లేదని కాదు. వారికి సమీపములోనే కొందరు నిరుపేదలు ఆకలితో అలమటి ంచుచుండగా వారి కన్నుల ముందు ఈ విధముగా మేకను కాల్చి తినుటను వారు (స) ఇష్టపడలేదు. వారు (స) కాల్చిన మాంసమును భుజించేవారని ఇతర కథనములతో ఋజువైనది.

హజ్రత్ ఆయిషా (రజి) కథనము ప్రకారము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు వరుసగా మూడు రోజులు పుష్టిగా భుజించలేదు. ఇదే పరిస్థితి వారి మరణము వరకు కొనసాగెను.

(బుఖారి కితాబుల్ అత్‌యమహ్)

భోజనము పట్ల వారు ప్రత్యేకముగా పాటించిన విషయ మేమనగా ఆహ్వానము అందనిదే ఎవరు ఇతరుల ఇంటికి భోజనమునకు వెళ్ళకూడదు. ఒకసారి వారిని ఒక వ్యక్తి విందుకు పిలిచి, తమ వెంట మరో నలుగురిని కూడ తీసుకొని రాగలరని విన్నవించెను. రసూలు ల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఇంటి వద్దకు చేరుకున్నప్పుడు వారి వెంట ఐదవ వ్యక్తి కూడ ఉన్నాడని తెలిసెను. ఆహ్వానించిన వ్యక్తి బయటకు వచ్చినప్పుడు అతనితో వారిట్లనిరి. మీరు మా ఐదుగురిని విందుకు ఆహ్వానించిరి. మీరు కోరినచో ఇతన్ని అనుమతించగలరు లేనిచో ఇతన్ని తిరిగి పంపుము. అందుకు ఇంటి యజమాని ఇట్లనెను. నేను అతన్ని కూడ ఆహ్వానించుచున్నాను. ఇతడు కూడ లోనికి రావచ్చు ననెను.

(బుఖారి కితాబుల్ అత్‌యమహ్)

వారు ఎల్లప్పుడు బిస్మిల్లాహ్ చదివి భోజనము ప్రారంభించే వారు. భోజనము ముగిసిన తరువాత వారు క్రింది పదాలలో అల్లాహ్‌ను ప్రశంసించేవారు. " అల్ హంద్ లిల్లాహి హందన్ కసీరన్ తయ్యబన్ ముబారకన్ ఫీహి ఘైర ముకఫ్ఫి వలా మౌదుఉ వలా ముస్తఘ్ని అన్‌హు రబ్బన "

అనగా సర్వ ప్రశంసలకు అర్హుడు అల్లాహ్‌యే. అతడే మాకు ఆహారము అందించెను. చాలా చాలా ప్రశంసత, నిష్కల్మశ ప్రశంసత, ప్రశంస హక్కును నేను పూర్తి చేయలేనని భావించెదను. ఎన్నడు ప్రశంసించుటను నిలివేయను.

అల్లాహ్ ఏ కార్యము ప్రశంసనీయము కాదని, ప్రశంసకు అర్హత లేదనే ఆలోచన నాకు రాకూడదు. ఓఅల్లాహ్! మమ్ము ఇటులనే చేయుము.

మరి కొన్ని కథనముల ప్రకారము వారు ఒక్కొక్కసారి ఈ క్రింది పదాలలో కూడ దుఆ చేసేవారు. "అల్ హందు లిల్లాహిల్లజి కఫానా వ అర్‌వానా ఘైర ముకఫ్ఫి వలా మక్‌ఫూర"

అనగా సర్వ ప్రశంసలకర్హుడు అల్లాహ్‌యే. అతడే మా ఆకలి, దాహార్తిని తీర్చును. అతన్ని ప్రశంసించుటలో మేము ఎన్నడు అలసిపో కూడదు, ఎన్నడు మేము అతని పట్ల కృతఘ్నులుగా మారకూడదు.

పుష్టిగా తినక ముందే భోజనమును ముగించమని అనుచ రులను వారు సదా ఆదేశించేవారు. ఒక వ్యక్తి ఆహారము ఇద్దరికి సరిపోవలెనని వారనేవారు.

(బుఖారి కితాబుల్ అత్‌యమహ్)

వారి గృహములో ఏదేని రుచికరమైన వంటకము వండినచో ఇరుగు పొరుగు వారికి కూడ ఇవ్వవలెనని గృహిణులను వారు ఆదేశించేవారు.

(ముస్లిం కితాబుల్ బిర్రు వస్సిలహ్)

తమ చుట్టు ప్రక్కల వారికి తరచు కానుకలు పంపేవారు. నిరుపేదలైన తమ అనుచరులలో ఎవరైనా ఆకలితో వున్నారా అనే విషయమును వారి ముఖ కవలికలతోనే పసిగట్టేవారు.

హజ్రత్ అబూహురైర (రజి) ఇలా ఉల్లేఖించిరి: ఒకసారి వారు చాలా రోజులుగా ఆకలితో ఉండిరి. ఏడు పూటలు వారు భోజనం చేయనందున ఏర్పడిన ఆకలి బాధతో వారు ఒకరోజు మస్జిద్ ద్వారము ముందు నిలబడిరి. దైవికముగా హజ్రత్ అబూబకర్ (రజి) అక్కడి నుండి వెళ్ళుచుండిరి. పేదలకు ఆహారము తినిపించే ఆదేశము గల ఒక సూక్తి భావమును గూర్చి వారిని అడిగిరి. వీరికి ఈ సూక్తి భావము తెలియదని హజ్రత్ అబూబకర్ (రజి) భావించి, ఆ సూక్తి భావమును తెల్పి అక్కడి నుండి వెళ్ళిపోయిరి. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఈ సంఘటనను ఇతరులకు తెలుపేటప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి)నకు నా కన్న ఎక్కువ పవిత్ర ఖుర్‌ఆన్ భావము తెలుసునా?.వారు ఈ సూక్తి భావమును గమనించి నా ఆకలి తీర్చేదరని నేను ప్రశ్నించితినని కోపగించుకునేవారు. ఇంతలోనే హజ్రత్ ఉమర్ (రజి) కూడ అక్కడికి వచ్చిరి. వారిని కూడ నేను ఈ సూక్తి భావమును అడిగితిని. హజ్రత్ ఉమర్ (రజి) కూడ ఈసూక్తి భావమును తెలిపి అక్కడినుండి వెళ్ళి పోయిరి. అనుచరులు యాచించుటను ఇష్టపడేవారు కాదు. అబూ హురైరహ్ (రజి) ఇట్లు తెల్పిరి. ఇక అడుగనిదే ఆహారము లభించదని భావించి నేను నిర్భాంతపోయి ఆకలి బాధ భరించలేక క్రింద పడిపోవు చుంటిని. నేను ద్వారము నుండి ముఖము త్రిప్పక ముందే ఎంతో ప్రేమతో కూడిన పిలుపు వినిపించినది. అబూహురైరహ్! అబూ హురైరహ్! అని నన్ను ఎవరో పిలుచుచుండిరి. నేను నా ముఖమును త్రిప్పి చూడగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటిలోని కిటికి వద్ద నిలబడి నవ్వుచుండిరి. ఓ అబూహురైరహ్! ఆకలితో ఉన్నావా? అని ప్రశ్నించిరి. ఓ రసూలుల్లాహ్! అవును ఆకలితో ఉన్నానని సమాధానం ఇచ్చితిని. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంట్లో కూడ భుజించుటకు ఏమియు లేదు. ఇప్పుడే ఒక వ్యక్తి పాలు పంపించినాడు. నీవు మస్జిద్‌లోకి వెళ్ళి చూడుము. మన వలే ఎవరైన ఆకలితో ఉండవచ్చుననిరి. అప్పుడు అబూహురైర (రజి) తన మనస్సులో నేను ఎంతో ఆకలితో ఉన్నాను. నేను ఒక్కడినే ఆ పాలను త్రాగగలను. అలాంటింది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతరులను కూడ పిలుచుకొని రమ్మని ఆదేశించిరి. ఇకపై నాకు సరిపడునన్ని పాలు కూడ లభించవని ఆలోచించుకోసాగిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినందున వారు మస్జిద్‌కు వెళ్ళి చూడగా మరో ఆరుగురు కూర్చొని ఉన్నారు. వారిని కూడ వెంటబెట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారము వద్దకు వచ్చిరి. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆరుగురిలో ఒకరికి పాల పాత్రను ఇచ్చి త్రాగమని ఆదేశించారు. అతడు పాలు త్రాగి ఆగిన పిమ్మట మరికొన్ని పాలు త్రాగమని బలవంతపెట్టిరి. మూడవ సారి కూడ బలవంతపెట్టి అతనితో పాలు త్రాగించిరి. ఈ విధముగా ఆ ఆరుగురికి వరుసగా వారు (స) పాలు త్రాగించిరి. ప్రతి సారి ఇక నాకు వరకు వచ్చేసరికి ఏమియు మిగలవని నేను ఊహించుకునే వాడిని. అలా ఆ ఆరుగురు త్రాగిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పాల పాత్రను నాకు అందించారు. ఆ పాత్రను చూడగా అందులో చాలా పాలు ఉన్నట్లుగానే కనిపించినవి. నేను పాలు త్రాగిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బలవంతపెట్టి మూడుసార్లు నాతో పాలు త్రాగించారు. నేను త్రాగిన తరువాత మిగిలిన పాలను స్వయముగా వారు త్రాగి అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచూ ద్వారమును మూసివేసిరి. (బుఖారి, కితాబు ర్రిఖాఖ్)

అల్లాహ్ తాలానే నమ్ముచు ఆకలి బాధను భరించవలెనని, సైగలతో కూడ ఇతరులను అడుగరాదని అబూహురైరహ్ (రజి)కు సూచించుట కొరకే బహుశ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అందరి తరువాత వారికి పాల పాత్ర ఇచ్చి ఉండవచ్చును.

హుజూర్ (స) కుడి చేతితోనే భుజించే వారు. మంచినీళ్ళు కూడ కుడి చేతితోనే త్రాగేవారు. మంచినీళ్ళు త్రాగునప్పుడు మూడు సార్లు మధ్యలో ఆగి శ్వాస తీసుకొని త్రాగేవారు. ఇందులో ఒక వైద్య చిట్కా గలదు. ఒకే శ్వాసలో త్రాగడం వలన నీటి ఒత్తిడి వలన జీర్ణకోశము చెడిపోవును. ఆహారములో తాజాగా ఉన్న పదార్థములనే భుజించ వలెననే నిబంధనను వారు ఎల్లప్పుడు పాటించేవారు. కాని నిరుపేదల హక్కులకు భంగము కలగకుండా జాగ్రత్త పడేవారు. వారు చాలా సాధారణ ఆహారము తీసుకునేవారు. కాని ఎవరైన రుచికరమైన భోజనమును అందించినచో దానిని తిరస్కరించకుండా స్వీకరించేవారు. రుచికరమైన ఆహారము కొరకు వెదికేవారు కాదు. తేనే, ఖర్జూర వారికి అత్యంత ఇష్టకరమైనవి. ఖర్జూర పండుకు విశ్వాసికి ఒక బంధమున్నదని వారు (స) ప్రవచించే వారు. ఖర్జూరపు ఆకులు, పొట్టు కాయ, పండు, గింజలు అన్ని ప్రయోజనకరమైనవే. అందులో ఏ పదార్థము వృధా కాదు. అటులనే విశ్వాసి చేయు ఏ కార్యము కూడ వృధా కాదు. అతని ప్రతి కార్యము మానవ జాతికి లాభదాయ కముగా నుండును.

**దుస్తువులు, ఆభరణాలలో హుజూర్ (స) నిరాడంబరత.**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుస్తువుల విషయములో కూడ చాలా నిరాడంబరతను ఇష్టపడేవారు. వారు సాధారణముగా చొక్కా, లుంగి లేదా చొక్కా, పైజామా ధరించేవారు. వారు లుంగి పైజామాను చీలమండలి పైన మోకాళ్ల క్రిందికి ధరించే వారు. మోకాళ్లు లేదా మోకాళ్ల కన్న పైభాగములో ఉన్న శరీరము నగ్నముగా ఉంచుటను వారు ఇష్టపడేవారు కాదు. తప్పనిసరి పరిస్థితులలో తప్ప వారు మానవ దుస్తువులలో గాని తెరలలో గాని చిత్రములు గల వస్త్రమును ఇష్టపడేవారు కాదు. అన్యారాధనకు చిహ్నములుగా నున్న పెద్ద చిత్రములను అస్సలు అనుమతించే వారు కారు. ఇటువంటి ఒక వస్త్రము ఓ రోజు వారి గృహములో వేలాడదీసి ఉండగా దానిని చూచి వెంటనే తొలగింపజేసిరి. అన్యారాధనను కలిగించని చిన్న చిన్న చిత్రములు గల వస్త్రములను విస్మరించే వారు. పట్టు వస్త్రములు వారు ధరించేవారు కారు. పట్టు వస్త్రములను ధరించుటను ఇతర పురుషులకు కూడ అనుమతించే వారు కాదు. రాజులకు లేఖలు వ్రాయునప్పుడు వారొక ముద్రగల ఉంగరము చేయించుకున్నారు. కాని వారు ఆ ఉంగరమును బంగారముతో కాకుండా వెండితో చేయించుకున్నారు. ఎందుకనగా నా సమాజ పురుషులు బంగారము ధరించకూడదని అల్లాహ్ ఆజ్ఞాపి ంచెను. పట్టు వస్త్రములు, బంగారు ఆభరణాలు ధరించు అనుమతి స్త్రీలకు నిస్సందేహముగా ఉండెను. ఈ విషయములో వారు కూడ హద్దులు దాటకూడదని ఉపదేశించారు. ఒకసారి పేదల కొరకు వారు విరాళాలు సేకరించారు. ఒక మహిళ ఒక చేతి కడియమును తీసి వారికి ఇచ్చినది. అందుకు రెండవ చేయి నరకము నుండి తప్పించుటకు అర్హత లేనిదా? అని వారడిగిరి. అందుకు ఆ మహిళ రెండవ కడియమును కూడ తీసి పేదల కొరకు ఇచ్చినది. వారి సతీమణుల ఆభరణాలు కూడ ఉండి లేనట్టుగానే ఉండేవి. అనుచరుల స్త్రీలు కూడ వారి బోధనలను పాటించి ఆభరణములను చేయించు కొనుటకు వెనుకాడేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ బోధనానుసారము ధనమును కూడబెట్టుట పేదల హక్కును హరించుటయే అని వారు తెలిపేవారు. అందుకే వెండి, బంగారములను తమ ఇళ్లలో కూడబెట్టు కొనుట జాతీయ ఆర్థిక స్థితికి గొడ్డలి పెట్టు, నేరమని భావించేవారు.

ఒకసారి హజ్రత్ ఉమర్ (రజి) " మీతో మాట్లాడుటకు అగ్రదేశాల రాజుల దూతలు వస్తున్నారు. కావున మీరొక విలువైన వస్త్రముల జత కుట్టించుకొని ఇటువంటి సందర్భములలో ధరించమని" వారికి సలహా ఇచ్చిరి. హజ్రత్ ఉమర్ (రజి) సలహాను విని కోపగించు కొనిరి. ఆపై అల్లాహ్ నన్ను ఇలాంటి ఆడంభరమైన జీవనం కోసం పుట్టించలేదు, అట్టి జీవనం గర్వితుడిని చేయును. మేము ధరించే దుస్తువులు ఎలా ఉన్నను మేము మాత్రం వాటితోనే ప్రపంచీకులను కలుసుకొందుమని సమాధానం ఇచ్చారు.

ఒక సందర్భములో వారికి పట్టువస్త్రములను బహుకరించగా వారు ఆ వస్త్రములను హజ్రత్ ఉమర్ (రజి) గారికి కానుకగా ఇచ్చారు. మరసటి రోజు హజ్రత్ ఉమర్ (రజి) ఆ వస్త్రములను ధరించి తిరుగు చుండగా చూసి అసంతృప్తికి గురి అయ్యారు. విషయం తెలుసుకున్న హజ్రత్ ఉమర్ (రజి) ఓ రసూలుల్లాహ్ ! ఈ వస్త్రములను మీరే కదా నాకు కానుకగా ఇచ్చితిరని విన్నవించగా , ప్రతి వస్తువును మనమే వాడుకోవాలని ఎక్కడా లేదు కదా? అని సమాధానం ఇచ్చిరి. అనగా ఈ పట్టు వస్త్రములను నీ భార్యకు గాని, నీ కుమార్తెకు గాని ఇచ్చినచో బాగుండును కదా?. లేదా మరో విధముగా వీటిని ఉపయోగించుకున్నచో బాగుండును కదా? వీటిని దుస్తువులుగా వినియోగించడం మంచిది కాదని అర్థం.

# ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్సలాం జీవిత చరిత్ర

## వైభవో పేతమైన మక్కా విజయపు కోణంలో

ప్రస్థానమునకు 8వ సంవత్సరము రమజాన్ మాసం అనగా క్రి.శ 629 డిసంబర్‌లో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్‌లో ఇస్లాంను స్థిరపరచిన అంతిమ యుద్ధము కొరకు పయనమైరి. ఈ సంఘటన ఇట్లు సంభవించెను.

హుదైబియా శాంతి ఒప్పందము సందర్భమున ఇట్లు తీర్మాణించ బడియుండెను. ఇష్టమున్న వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పక్షమున చేరవచ్చును. ఒకరు మరొకరిపై దాడికి దిగి ఒప్పందమును భంగపరచితే తప్ప పది సంవత్సరాల వరకు ఇరువురికి పరస్పరం యుద్ధము చేయు అనుమతి లేదు. ఈ ఒప్పందాను సారము బనూబకర్ అను అరబ్ జాతి మక్కా వారి పక్షమున జతకట్టెను. ఖజాఅ జాతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసెను. అరబ్ అవిశ్వాసులు ఒప్పందమును తక్కువే పాటించేవారు. ప్రత్యేకముగా ముస్లిముల విషయంలో. బనూబకర్‌కు ఖజాఅ జాతితో ప్రాచీన విభేదము యుండెను. హుదైబియా శాంతి ఒప్పందమైన కొంత కాలము తరువాత వారు మక్కా వారిని ఇట్లు పురిగొల్పిరి. ఒప్పందము వలన ఖజాఅ వారు సంతృప్తిగా ఉన్నారు. కావున వారితో మనము ప్రతీకారము తీర్చుకొనుటకు ఇదే మంచి అవకాశము. కనుక మక్కా ఖురైష్, బనూబకర్ కలసి ఖజాఅ జాతిపై రాత్రికి రాత్రి గుప్త దాడి చేసి వారిలో చాలా మందిని హతమార్చిరి. ఖురైష్ బనూబకర్ వారితో కలసి ఈ దాడి చేశారని ఖజాఅకు తెలియగానే ఈ ఒప్పంద ఉల్లంఘన విషయమును తెలుపుటకు 40 మందిని వేగంగా పరుగెత్తే ఒంటెలతో మదీనా పంపిరి. పరస్పరం ఒప్పందము మెరకు ఇప్పుడు మా ప్రతికారము తీసుకొనుటకు మీరు మక్కాపై దాడి చేయగలరని రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లంను వారు కోరిరి. ఈ బృందం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోగా వారిట్లు అనిరి. మీ దు:ఖము, మా దు:ఖము. నేను నా ఒప్పందము పై స్థిరముగా నున్నాను. ఈ కురుస్తున్నా మేఘాలలో (అప్పుడు వర్షం కురుస్తుంది) నుండి వర్షం పడచున్నట్లు అతి త్వరలోనే ముస్లిం సైన్యములు మీ సహాయము కొరకు చేరును. మక్కా వారికి ఈ బృందం గురించి తెలిసిప్పుడు వారు తీవ్ర ఆందోళనకు గురి అయ్యి ముస్లింలను దాడి నుండి విరమింపజేయుటకు అబూసుఫ్యాన్‌ను మదీనా పంపిరి. అబూసుఫ్యాన్ మదీనా చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఇట్లు ఒత్తిడి చేసెను. హుదైబియా శాంతి ఒప్పందము సమయములో నేను లేను . కావున నూతనంగా ఒప్పందము కుదుర్చుకొనెదము. కాని జవాబు చెప్పడంతో రహస్యము బహిర్గతమవుతుందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని మాటకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అబూసుఫ్యాన్ నిరాశతో భయపడి మస్జిద్‌లో నిలబడి ఇట్లు ప్రకటించెను. ఓ ప్రజలారా! నేను మక్కా వారి తరుపున మీతో నూతన శాంతి ప్రకటన చేయుచున్నాను.

ఈ మాట విని ముస్లింలు అతని అవివేకముపై నవ్విరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. అబూసుఫ్యాన్ నీవు ఇది ఏకపక్షముగా ప్రకటించుచున్నావు. మేము నీతో ఎలాంటి ఒప్పందము కుదుర్చుకోలేదు.

ఇంతలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నలువైపులలో ముస్లిం జాతులన్నిటి వద్దకు దూతలను పంపిరి. ముస్లిం జాతులన్ని సిద్దమై ఉన్నట్లు, అవి మక్కా వైపు వెళ్ళుచుండగా మార్గమధ్యలో కలుస్తాయని వార్తలు అందిన తరువాత మదీనా ప్రజలు ఆయుధాలు ధరించవలెనని ఆజ్ఞాపించిరి. క్రీ.శ 630 జనవరి మొదటి తేదీన ఈ సైన్యము మదీనా నుండి బయలుదేరెను. మార్గమధ్యలో నలువైపుల నుండి ముస్లిం జాతులు వచ్చి చేరుచుండెను. కొన్ని మైళ్ళ దూరం ప్రయాణించిన తరువాత ఈ సైన్యము ఫారాన్ వనములో ప్రవేశించినప్పుడు దీని సంఖ్య సులెమాన్ సందేశహరుని భవిష్యవాణి ప్రకారము 10వేలకు చేరుకున్నది. ఈ సైన్యము ఇటు మక్కా వైపు వెళ్ళుచుండెను. అటు మక్కా వారు ప్రస్తుత పరిస్థితులపై ఉన్న ఈ స్తబ్దత వలన మరింత ఆందోళన చెందుచుండిరి. తుదకు వారు సలహా చేసుకొని ముస్లిం అసలు ఏమి చేయుచున్నారో తెలుసుకొనుటకు మరల అబూసుఫ్యాన్‌ను మక్కానుండి బయటికి పంపిరి. మక్కా నుండి ఒకమైలు దూరాన బయటికి రాగానే అరణ్యమంత అగ్నితో ప్రకాశించుచున్నట్లు అబూసుఫ్యాన్ చూసెను. అన్ని గుడారాల ముందు నిప్పు రాజేయాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞాపించిరి. అరణ్యములో 10వేల మంది కొరకు ఏర్పాటు చేసిన గుడారాల ముందు ప్రకాశించుచున్న ఈ అగ్ని ఎంతో భయంకర దృశ్యాన్ని సృష్టించెను. ఇది ఏమిటి? ఆకాశము నుండి ఏదైనా సైన్యము దిగినదా? అని అబుసుఫ్యాన్ తన అనుచరులను ప్రశ్నించెను. ఎందుకనగా అరబ్‌లోని ఏజాతి సైన్యం ఇంత పెద్దగా లేదు. అతని సహచరులు వివిధ జాతుల పేర్లు చెప్పిరి. కాని అరబ్‌లో ఎవరికి కూడ ఇంత పెద్ద సైన్యము లేదని అబూసుఫ్యాన్ సమాధాన మిచ్చెను. వీరు మాట్లాడుకుంటున్న మధ్యలోనే చీకటిలో అబూ హన్జల! (ఇది అబూ సుఫ్యాన్ మారు పేరు) అని ఎవరో పిలిచారు. అటువైపు తిరిగిచూసిన అబూసుఫ్యాన్ అబ్బాస్! నీవు ఇక్కడెక్కడా! అని ఆశ్చర్యముతో ప్రశ్నించెను. అందుకు అబ్బాస్ ఇట్లనిరి: ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యము ఇక్కడే ఉన్నది. మీరు ఏదైనా ఉపాయము ఆలోచించినచో పరాజయము, అవమానము మీ వాకిట్లో ఉన్నదని తెలిపిరి. వారు అబూసుఫ్యాన్‌కు ప్రాచీన మిత్రులు. ఈ సంభాషణల తరువాత తన వాహనముపై కూర్చొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ముందు హాజర్ కావలెనని వారు అబూసుఫ్యాన్‌ను బలవంతముచేసిరి. అతని హస్తము లాగి తన ఒంటేపై తన వెంట కూర్చోబెట్టుకొని, ఒంటెను పరుగెత్తించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పహారా ఇస్తున్నా హజ్రత్ ఉమర్ (రజి) అబూసుఫ్యాన్‌ను ఎక్కడ హతమార్చునో అని అబ్బాస్ భయపడుచుండిరి. కాని మీలో ఎవరికైనా అబూసుఫ్యాన్ కనిపించినచో అతనిని హతమార్చకూడదని అంతకు ముందే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించి ఉండిరి. వారు అబూసుఫ్యాన్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టినప్పుడు అతడు చూసిన ఈ దృశ్యమంతయు అబూసుఫ్యాన్ హృదయములో ఒక పెద్ద మార్పుకు నాంది పలుకెను. కొన్ని సంవత్సరాల క్రితమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తన ఒక మిత్రునితో కలసి మక్కా నుండి బయటకు వెళ్లిపోవునట్లు మేము బలవంతము చేసియుంటిమి. కాని 7 సంవత్సరాలు పూర్తి కాగానే వారు 10వేల మంది పవిత్రులతో కలసి మక్కాపై దౌర్జన్యము, హింసతో గాకుండా సమంజసమైన పద్దతిలో దాడి చేయుటకు వచ్చిరని వారిని ఎదుర్కొను శక్తి మక్కా వారికి లేదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశమునకు చేరుకునే లోపు ఇటువంటి ఆలోచనలతో భయము, భీతి వలన అబూసుఫ్యాన్ నోట మాట రాని పరిస్థితి ఏర్పడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని పరిస్థితిని చూసి ఇట్లనిరి. అబ్బాస్! అబూసుఫ్యాన్‌ను నీ వెంట తీసుకవెళ్లి, నీ వద్ద రాత్రి ఉంచుకొని ఉదయం నా ముందు ప్రవేశపెట్టుము.

ఆదేశానుసారం అబూసుఫ్యాన్ రాత్రియంతయు అబ్బాస్ (రజి) వద్ద యుండిరి. ఉదయం ఫజర్ నమాజ్ సమయమున అతన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టబడెను. ఉదయం లేచి నమాజ్ చేయు విషయం మక్కా వారికి తెలియదు. నీళ్ళతో నిండిన చెంబులను తీసుకొని అటు ఇటు తిరుగుచున్న ముస్లిములను అతడు చూసెను. ఒకరు వజూ చేసుకుటున్నట్లు, మరొకరు వరసలో నిలబడుచున్నట్లు అతనికి కనిపించెను. బహుశా ఏదో విచిత్రమైన శిక్ష నా కొరకు నిర్ణయించారని అబూసుఫ్యాన్ భయపడెను. అతడు భయపడి వీరు ఇంత పొద్దున ఏమి చేయుచున్నారని హజ్రత్ అబ్బాస్(రజి)ను అడిగెను. నీవు భయపడాల్సిందేమి లేదు. వీరు నమాజ్‌కు సిద్దమవుచున్నారని హజ్రత్ అబ్బాస్ (రజి) అనిరి. వేలాది ముస్లింలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంవెనుక నిలబడిరి, వారు రుకూలోకి వెళ్లినప్పుడు అందరు రుకూలోకి వెళ్ళుచుండిరి. వారు (స) సాష్టంగములు చేయుచున్నప్పుడు అందరు సాష్టంగాములు చేయుచుండిరి. ఈ దృశ్యమును అబూసుఫ్యాన్ చూసెను. హజ్రత్ అబ్బాస్ (రజి) కాపాల ఉన్నందున ఆ సమయంలో నమాజ్ చేయకుండిరి. అబూసుఫ్యాన్ వారితో వీరేమి చేయుచున్నారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయునదే వారు అనుసరించుచున్నారని ప్రశ్నించగా, అబ్బాస్ (రజి) ఇట్లనిరి. నీవు ఏ ఆలోచనలో ఉన్నావు?. ఇప్పుడు నమాజ్ చేయుచున్నారు. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని అన్నపానియీాలు వదలమని ఆదేశించినచో వీరు అన్నపానియాలు వదలివేయుదురు. అబూ సుఫ్యాన్ ఇట్లనెను. నేను కిస్రా, ఖైసర్ వారి ఆస్థానములను కూడ చూసితిని. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం

పట్ల ప్రజలకు ఉన్న అభిమానాన్ని నేను ఏ ఇతర ప్రజలలో చూడలేదు.

తరువాత అతడు హజ్రత్ అబ్బాస్ (రజి)తో ఇట్లు వేడుకొనెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నేడు తమ జాతిని క్షమించమని మనవి చేయలేరా?. ప్రార్థన ముగిసిన తరువాత హజ్రత్ అబ్బాస్ (రజి) అబూసుఫ్యాన్‌ను తీసుకొని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. వారిట్లనిరి. అబూసుఫ్యాన్! అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవము లేదను విషయము నీకు ఇంకా అర్థం కాలేదా?. అబూసుఫ్యాన్ ఇట్లనెను. నా తల్లిదండ్రులు మీ కొరకు బలి అగుగాకా!. మీరు సహనశీలురు. మర్యాదస్తులు, బంధుత్వమును నిలబెట్టువారు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవమున్నచో మాకు కొంతైనా సహాయము చేసేదని నాకిప్పుడు అర్థమైనది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ఇట్లనిరి: అబూసుఫ్యాన్ ! నేను అల్లాహ్ ప్రవక్తనని నీవు తెలుసుకునే సమయం ఇంకనూ రాలేదా? నాతల్లిదండ్రులు మీకొరకు అంకితము గాను! ఈ విషయములో నా హృదయంలో ఇంకా కొన్ని సందేహాలు గలవని అబూసుఫ్యాన్ తెలుపెను. ముస్లింల సైన్యం గుర్చి వార్త తెలుసుకొనుటకు మక్కా నుండి అబూసుఫ్యాన్‌తో కలసి వచ్చిన మిగితా ఇద్దరు అబూసుఫ్యాన్ సందేహాలను లెక్కచేయకుండా ఇస్లాంను స్వీకరించిరి. వీరిలో ఒకరు హకీమ్ హజామ్. వారి తరువాత అబూసుఫ్యాన్ కూడ ఇస్లాంను స్వీకరించెను. కాని మక్కా విజయము తరువాతయే అతను హృదయపూర్వకముగా మారిపోయెను. విశ్వసించిన తరువాత హకీమ్ బిన్ హజామ్ ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్! మీరు తమ జాతిని నాశనం చేయుటకు ఈ సైన్యముతో వచ్చితిరా?. రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం ఇట్లనిరి. వీరు హింసకు పాల్పడిరి. వీరు నేరములు చేసిరి. వీరు హుదైబియాలో కుదుర్చుకున్న ఒప్పందమును ఉల్లంఘించిరి. ఖజాఅకు విర్దుదముగా క్రూరమైన యుద్దము చేసిరి. అల్లాహ్ శాంతి ప్రసాదించిన పవిత్ర ప్రాంతములో చేసిరి. హకీమ్ బిన్ హజామ్ ఇట్లనెను. అవును . ఓ రసూలుల్లాహ్! మీ జాతి నిస్సందేహముగా అటులనే చేసెను. కాని మీరు మక్కాపై దాడి చేసే బదులు హవాజిన్ జాతిపై దాడి చేయవలెను కదా!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి: ఆ జాతి క్రూరమైనదే. కాని మక్కా విజయము, ఇస్లాం ఆధిక్యము, హవాజిన్ పరాజయములన్నింటిని నా ద్వారా పూర్తి చేయునని నేను అల్లాహ్‌తో ఆశిస్తున్నాను. ఆ తరువాత ఓ రసూలుల్లాహ్! మక్కా వారు ఖడ్గము పట్టుకొనకునిచో వారు సురక్షితముగా ఉండగలరా?. అని అబూసుఫ్యాన్ అడిగెను. వారిట్లనిరి? అవును. తమ ఇంటి ద్వారములు మూసుకున్న ప్రతి వ్యక్తికి రక్షణ లభించును. హజ్రత్ అబ్బాస్ ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్! అబూసుఫ్యాన్ కాస్త గౌరవము గల వ్యక్తి అని గుర్తుచేయగా, వారు (స) ఇట్లనిరి: అతని గౌరవమును కూడ గుర్తించడం చాలా మంచిది. ఎవరైతే అబూసుఫ్యాన్ గృహములో ప్రవేశించెదరో వారికి కూడ రక్షణ లభించును.

ఎవరైతే కాబా మస్జిద్‌లో ప్రవేశించెదరో వారు కూడ రక్షణ పొందెదరు. తన ఆయుధములను పడవేసిన వారు రక్షణ పొందెదరు. తమ ద్వారములను మూసుకొని కూర్చున్న వారికి రక్షణ లభించును. హకీమ్ బిన్ హజామ్ ఇంట్లో ప్రవేశించిన వారికి రక్షణ లభించును. ఆ తరువాత బిలాల్ హబ్షి (రజి)కి సోదరులైనా అబూరవీహా గురించి ఇట్లనిరి. మేము మా పతాకమును అబూరవీహాకు ఇచ్చుచున్నాము. అబూరవీహా పతాకము క్రింద నిలచిన వ్యక్తులను కూడ మేము ఏమి చేయము. ఆపై ఎవరైతే అబూరవీహా పతాకము క్రిందికి చేరుదురో వారికి రక్షణ కల్పించబడునని ప్రకటించుమని బిలాల్(ర)కు తెలుపడం జరిగింది.

ఈ ఆదేశములో ఎంతో గొప్ప వివేకము గలదు. మక్కా వారు బిలాల్ (రజి) కాళ్ళనుతాళ్లతో కట్టి వారిని మక్కా వీధులలో ఈడ్చుకెళ్ళేవారు. మక్కా వీధులు, మక్కా మైదానము బిలాల్ కొరకు శాంతియుతంగా లేక శిక్ష, అవమానము, ఎగతాళి ప్రాంతములుగా గోచరించసాగెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు భావించిరి. బిలాల్ హృదయము నేడు ప్రతీకారము కొరకు తహతహలాడు చుండును. ఈ విశ్వాసపాత్రుడైనా అనుచరుని ప్రతీకారము తీర్చుకొనుట కూడ ముఖ్యమే. కాని మా ప్రతీకారము ఇస్లాం బోధనలకు అనుకూలముగా ఉండడం కూడ అనివార్యము. అందుకే ఖడ్గముతో శత్రువుల తలలు నరకి బిలాల్ యొక్క ప్రతీకారము తీసుకోకుండా, బిలాల్ సోదరునికి ఒక పతాకమునిచ్చి, నేడు నా సోదరుని పతాకము క్రిందచేరిన వారికి ఎలాంటి ప్రాణహాని ఉండదని ప్రకటించి ప్రతీకారము తీర్చుకొమ్మని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్‌ను ఆదేశించిరి. ఇది ఎంతటి మధురమైన, అందమైన ప్రతీకారము. ఓ మక్కా ప్రజలారా! రమ్ము నా సోదరుని పతాకము క్రింద నిలబడుము! మీకు శాంతి ప్రసాదించబడునని బిలాల్ (రజి) పెద్ద ధ్వనితో ప్రకటించుచున్నప్పుడు అతని హృదయములో ప్రతీకార భావము తగ్గవచ్చును. అంతేగాకా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా కొరకు సూచించిన ప్రతీకారము కంటే గొప్ప, అందమైన ప్రతీకారము మరొకటి ఉండదని అతను అర్థము చేసుకొని ఉండవచ్చును.

సైన్యము మక్కా వైపు వెళ్లుచున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాస్ (రజి) ను ఇట్లు ఆదేశించిరి. ముస్లింల సైన్యమును దాని త్యాగ స్ఫూర్తిని చూపించుటకు అబూసుఫ్యాన్‌ను అతని సహచరులను తీసుకొని రహదారి ప్రక్కన నిలబడుము. హజ్రత్ అబ్బాస్ (రజి) అటులనే చెసిరి. మక్కా వారు తమకు సహాయము లభించునని నమ్ముకున్న ఒక్కొక్క అరబ్ జాతి సైన్యం అబూసుఫ్యాన్ మరియు అతని సహచరుల ముందు నుండి వెళ్ళడం ప్రారంభించెను. నేడు వారు అవిశ్వాస పతాకము క్రింద కాకుండా ఇస్లాం పతాకమును ఎగరవేయుచుండిరి. వారి నోట శక్తి వంతుడైనఅల్లాహ్ ఏకత్వము ప్రతిధ్వనించుచుండెను. మాక్క వారు ఊహించినట్లు వీరు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణంను హరించుటకు గాకుండా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు తమ రక్తపు తుది బొట్టును కూడ ప్రవహింపజేచుటకు సిద్ధమైరి. అల్లాహ్ ఏకత్వమును, దాని ప్రచారమును ప్రపంచములో స్థిరపర్చాలన్నదే వారి బలమైన తుది కోరిక. ఒకసైన్యము తరువాత మరో సైన్యము మక్కా వైపు కదులుచుండెను. ఈ క్రమములోనే అశ్జ జాతి సైన్యము కూడ ముందుకు వెళ్ళుచుండెను. వారి ముఖములో, వారి నినాదాలలో ఇస్లాంపై మమకారం, దానికై ప్రాణాలర్పించుటకు తగిన ఉద్రేకము కనిపించుచుండెను. అబ్బాస్ వీరేజాతి వారని అబూసుఫ్యాన్ అడుగగా, వీరు అశ్జ జాతికి చెందినవారని అబ్బాస్ (రజి) సమాధానం ఇచ్చెను. అందుకు అబూసుఫ్యాన్ అబ్బాస్ (రజి) వైపు చూస్తు అరబ్ మొత్తంలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వీరే అతి పెద్ద శత్రువులుగా భావించబడేవారని తీవ్రమైన ఆశ్చర్యమును వ్యక్తపర్చసాగెను. అప్పుడు అబ్బాస్ (రజి) ఇట్లనెను. ఇది అల్లాహ్ అనుగ్రహము. అతడు కోరినప్పుడు వీరి హృదయాలలో ఇస్లాంకై ప్రేమను పుట్టించెను. అందరి తరువాత ముహాజిర్ల, అన్సార్‌ల సైన్యమును తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా వైపు వెళ్ళుచుండిరి. వీరి సంఖ్య రెండు వేలకుపైగా గలదు. వీరు తల నుండి పాదముల వరకు రక్షణ కవచమును ధరించి ఉండిరి. హజ్రత్ ఉమర్ (రజి) వీరి వరసలను చక్కదిద్దుచూ వరుసల మధ్య సమాన దూరము ఉండునట్లు జాగ్రతగా అడుగులు వేయమని సూచించుచుండిరి. ఈ ప్రారంభ ఇస్లాం ప్రేమికుల ఉత్సాహం, వారి దృఢ సంకల్పం, వారి ధైర్యం వారి ముఖముల నుండి ప్రత్యక్షమగుచుండెను. వారిని చూడగానే అబూసుఫ్యాన్ గుండె తరుక్కుపోయెను. దాంతో అబ్బాస్! వీరేవరని వారిని ప్రశ్నించెను. అన్సార్, ముహాజిర్ల సైన్యముతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళుచున్నారని సమాధానం ఇచ్చిరి. ఈ సైన్యమును ఎదుర్కొను శక్తి ప్రపంచములో ఎవరికి ఉన్నదని అబూసుఫ్యాన్ బదులిచ్చెను. మరల అతడు అబ్బాస్ (రజి) ఇలా సంబోధించెను. అబ్బాస్! మీ సోదరుని కుమారుడు నేడు ప్రపంచములో అందరికన్న గొప్ప రాజయ్యేను. ఇప్పటికి నీ హృదయము తెరుచుకోలేదా? ఇది రాజరికము కాదు, ప్రవక్తృత్వం అని అబ్బాస్ (రజి) సమాధానం ఇచ్చెను. అవును, అవును ప్రవక్తృత్వమే గావచ్చునని అబూసుఫ్యాన్ అనెను.

అబూసుఫ్యాన్ ముందు నుండి అన్సార్‌ల సైన్యం వెళ్ళుచుండగా అన్సార్ సేనాపతి సాద్‌బిన్ ఉబాదాహ్ (రజి) అబూసుఫ్యాన్‌ను చూసి ఇట్లనిరి. నేడు మక్కాలో ఖడ్గ బలముతో ప్రవేశించుటకు అల్లాహ్ అనుమతించెను. నేడు ఖురైష్ జాతి అవమానపరచబడును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంఅబూసుఫ్యాన్ ముందు నుండి వెళ్ళుచుండగా ఓ రసూలుల్లాహ్ ! మీరు మీజాతిని హత్య చేయుటకు అనుమతించితిరా? అని గట్టిగా అడిగెను. అప్పుడే అన్సార్ నాయకుడు సాద్ (రజి) వారి సహచరులు " నేడు యుద్ధము జరుగును. నేడు యుద్దము చేయుటకు మక్కా పవిత్రత మాకు అడ్డురాదు. ఖురైష్ వారిని మేము అవమానించి తీరెదము" అని గట్టిగా అనుచుండిరి. అప్పుడు అబూసుఫ్యాన్ ఓ రసూలుల్లాహ్! మీరు ప్రపంచములో అందరికన్న గొప్ప పుణ్యులు. అందరికంటే పెద్ద దయామయులు. అందరిని మించి బంధుత్వమును రక్షించే మానవులు. నేడు మీ జాతి హింసలను మర్చిపోలేరా?. అని వేడుకొనగా, మక్కా వీధులలో దెబ్బలు తిన్న, గృహముల నుండి, ఆస్తుల నుండి బహిష్కరించబడిన ముహాజిర్ల హృదయాలలో కూడ మక్కా వారిపై దయ కలిగెను. మరల అబూసుఫ్యాన్ ఇట్లు వేడుకొనెను. ఓ రసూలుల్లాహ్!

మక్కా వారి క్రూర ఘటనలు విన్న అన్సారులు నేడు మక్కా వారితో ఏ విధముగా ప్రవర్తించెదరో మాకు తెలియదని ఆవేదన చెందగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూసుఫ్యాన్ ! సాద్ వ్యాఖ్యలు తప్పు. నేడు కరుణించు దినము. అల్లాహ్ నేడు ఖురైష్, ఖానా కాబాకు గౌరవమును ప్రసాదించును. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరిని సాద్ వద్దకు పంపి, నీ పతాకము నీ కుమారుడు ఖైస్‌కు అప్పగించుమని, అన్సార్ సైన్యానికి నీ బదులు అతడు సేనాపతిగా వ్యవహరించునని సందేశమునిచ్చిరి.

ఈ విధముగా వారు మక్కా వారిని ఆనందపరచి, అన్సార్‌లకు కూడ బాధ కలుగకుండా చేసిరి. ఖైస్ మీద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పూర్తి నమ్మకం ఉండెను. ఎందుకనగా ఖైస్ చాలా నిర్మల స్వభావం గల నవయువకుడు. ఎంతటి నిర్మలమనగా వారిని గూర్చి చరిత్రలో ఇలా వ్రాయబడెను. వీరికి మరణం సమీపించినప్పుడు కొందరు వీరిని పరామర్శించుటకు వచ్చిరి. మరి కొందరు పరామర్శించుటకు రాలేదు. అందుకు వీరు నాకు తెలసిన వారిలో కొందరు నన్ను పరామర్శించుటకు ఎందుకు రాలేదని తమ మిత్రులను అడిగిరి. అందుకు వారి మిత్రులు మీరు పెద్ద ధనికులు. ఆపదలో ఉన్న వారందరికి మీరు ఋణం ఇచ్చారు. నగరంలో చాలా మంది మీకు ఋణం తిరిగి చెల్లించవలసిన వారున్నారు. బహుశా మీకు ధనము అవసరముండి మీరు ఋణము చెల్లించమని ఎక్కడ అంటారో అనే భయముతో వారు రాలేదని సమాధానం ఇచ్చిరి. అందుకు ఖైస్ అవునా! అలా అయినచో నేను నా మిత్రులకు అకరాణంగా ఇబ్బందిని కల్గించాను. కావున మీరు ఖైస్ ద్వారా ఋణం పోందినవారందరి ఋణం మాఫి చేయబడిందని నా తరుపున నగరమంతా చాటింపు చేయించగలరని వారు తెల్పిరి. అప్పుడు వారిని పరామర్శించుటకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చిరి. ఫలితముగా వారి గృహములోని మెట్లు విరిగిపోయెను.

సైన్యము వెళ్లిన తరువాత హజ్రత్ అబ్బాస్ (రజి) అబూసుఫ్యాన్‌తో " నీవు నీ ఒంటెను వేగంగా పరుగెత్తించి మక్కా చేరుకొని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చేరుకున్నారు. వారు (స) ఈ విధముగా మోక్షమును కల్పించినారని మక్కా వారికి తెలుపమని" అనిరి. అందుకు అబూసుఫ్యాన్ నేను మక్కా వారికి మోక్షము కల్పించానని లోలోన ఆనంద పడసాగెను. కాని అతని భార్య హిందా ఇస్లాం ఆరంభకాలం నుండి ముస్లింల పట్ల ఈర్ష్య, ద్వేషములను ప్రదర్శిస్తుండెను. అవిశ్వాసి అయినను సాహసవంతురాలు. అబూసుఫ్యాన్ జరిగిన వృత్తాంతంను వినిపించగానే ఆమే ముందుకు వచ్చి తన భర్త గడ్డంను పట్టుకొని " ఈ తెలివి తక్కువ ముసలివాడిని హతమార్చుము. తమ ఆత్మ గౌరవమును, నగర ప్రతిష్టను కాపాడుట కొరకు యుద్ధము చేయుచూ తమ ప్రాణాలను కూడ త్యాగం చేయాలని ఉత్సాహం నింపే బదులు మీకు శాంతి చేకూర్చుటకు రాయబారంను మోసకవచ్చెను" కావున ఇతడిని హతమార్చుమని రెచ్చగొట్టెను. ఆమే స్పందనను చూసి అబూసుఫ్యాన్ " ఓ మూర్ఖపు మహిళ! ఇప్పుడు అంత సమయం మన వద్ద లేదు. వెళ్లి ముందు తమ తమ గృహాలలో దాచుకొమ్ము. నేను స్వయముగా వారి (స) సైన్యమును చూసి వచ్చాను. ఆ సైన్యమును ఎదురించు శక్తి అరబ్ మొత్తంలో ఏ జాతికి లేదు" అని నచ్చజెప్పెను. ఆ తరువాత అబూసుఫ్యాన్ శాంతి ప్రకటిత జాబితాలో ఉన్న ఆయా గృహాలను, ప్రాంతాలను, ప్రదేశాలను గూర్చి అందరికి వినబడునట్లు ప్రకటించెను. ప్రజలు ఆయా ప్రాంతాలవైపు, గృహాలవైపు వేగంగా పరుగెత్తిరి.

కేవలం 11 మంది పురుషులు, 4గురు స్త్రీలను గూర్చి మాత్రమే హత్యా నేరములు ఋజువయ్యేను. వారు యుద్ధ నేరస్తులుగా కూడ పరిగణించబడిరి. కావున వారినే హత్య చేయాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఎందుకనగా వారు అవిశ్వాసము, జగడపు నేరస్తులే గాకా యుద్ధ నేరస్తులై ఉండిరి.

అంతేగాకా రసూలే కరీం సల్లల్లాము అలైహి వసల్లం ఈ సందర్భముగా మీతో ఎవరు యుద్ధమునకు దిగనిదే మీరు ఎవరితో యుద్ధము చేయారాదని ఖాలిద్ బిన్ వలీద్(రజి) ను గట్టిగా ఆదేశించిరి. కాని ఖాలిద్ (రజి) నగరములో ప్రవేశించిన వైపు శాంతి ప్రకటన అందలేదు. ఆ ప్రాంత సైన్యము ఖాలిద్(రజి)ను ఎదుర్కొనినందున 24 మంది హతమార్చబడిరి. ఖాలిద్ (రజి) చాలా ఉత్సాహ భరిత స్వభావము గల వ్యక్తి. కనుక ఒకరు పరుగెత్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు జరిగిన వృత్తాంతమును వార్తగా అందించి వెంటనే ఖాలిద్‌ను అడ్డుకోవాలని లేనిచో మక్కా వారందరిని ఖాలిద్ హతమార్చినను హతమార్చ వచ్చునని విన్నవించుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం వెంటనే ఖాలిద్‌ను పిలిపించి నేను యుద్ధము చేయకూడదని చెప్పలేదా? అని ప్రశ్నించిరి. అందుకు ఖాలిద్ (రజి) " ఓ రసూలుల్లాహ్! మీరు వద్దని ఆజ్ఞాపించిరి, కాని ముందు వారు మాపై దాడి చేసిరి. బాణములు విసరడం మొదలు పెట్టిరి. నేను కొద్ది సమయం నిరీక్షించితిని. మీపై దాడి చేయు ఉద్దేశం మాకు లేదు. అలా చేయకూడదని కూడ చెప్పితిని. ఏ విధముగాను వారు మా మాట వినలేదు. అందుకే నేను వారితో యుద్ధం చేసితిని. ఫలితముగా అల్లాహ్ వారిని నలువైపులకు పారిపోవునట్లు చేసెను.

ఈ చిన్న సంఘటన తప్ప మరే ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండానే మక్కా నగరం ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లలాహు అలైహి వసల్లం ఆధిపత్యంలోకి వచ్చి చేరింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ప్రవేశించినప్పుడు ప్రజలు ఓ రసూలుల్లాహ్! మీరు మీ గృహములో బస చేయుదురా? అని హుజూర్ (స) అభిప్రాయమును తెలుసుకొనుటకు ప్రయత్నించసాగిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అఖీల్ ( వారి పనితండ్రి కుమారుడు) నా కొరకు ఏదైనా గృహమును విడిచిపెట్టినాడా? అనగా నా ప్రస్థానం తరువాత నా బంధువులు నా ఆస్తి మొత్తంను విక్రయించి ఆరగించిరి. ఇప్పుడు మక్కాలో నాకు ఎలాంటి నివాసము లేదు. కావున నేను ఖైస్ బనీ కనానా జాతిలో బస చేయుదునని సమాధానం ఇచ్చిరి. ఇది మక్కాలో ఒక మైదానము. ఖురైష్, కనాన జాతులు కలిసి ఇక్కడ ఈ విధముగా ప్రమాణం చేసిరి. బనూ హాషిమ్, బాను అబ్దుల్ ముత్తలిబ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను బంధించి మా వద్దకు తీసుకవచ్చి హాజరుపర్చి, వారికి సహాయ నిరాకరణ చేయనంత వరకు మేము వారితో వివాహము చేసుకోము. వారితో క్రయ విక్రయాలు జరుపము. ఈ ప్రతిజ్ఞ తరువాతనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం , వారి చిన్నాన్న అబూతాలిబ్, వారి అనుచర గుణం వ్యక్తులందరు అబూతాలిబ్ లోయలో శరణము పొంది యుండిరి. మూడు సంవత్సరాల కఠిన బాధలు అనుభవించిన తరువాత వారికి అల్లాహ్ తాలా విముక్తి కల్పించెను. రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం ఈ ఎన్నిక ఎంతో మధురమైనది. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మాకు అప్పగించనంత వరకు మేము మీ జాతితో రాజిపడేది లేదని ఇదే ప్రాంతములో మక్కా వారు ప్రమాణములు చేసి యుండిరి. నేడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అదే మైదానములో బస చేసి మాక్కావారికి సవాలు విసిరిరి. మీరు కోరుకున్న చోటుకు నేను వచ్చాను. నన్ను హింసించే శక్తి మీకు ఉన్నదా? నన్ను అవమానించి, భయకంపితున్ని చేయాలని మీరు భావించారు. నన్ను బంధించి మీకు అప్పగించాలని మీరు నా జాతిని ఆదేశించి ఉండిరి. అక్కడే నేను చేరుకున్నాను. నాతో నా జాతి మాత్రమే కాకుండా యావత్ అరబ్ ప్రజానికం కూడ ఉన్నది. నా జాతి నన్ను మీకు అప్పగించలేదు. నా జాతి మిమ్ములనే నా ఆధీనములోకి చేర్చెను. దైవికముగా ఆ రోజు సోమవారమై ఉండెను. సూర్ గుహ నుండి కేవలం అబూబకర్ (రజి) తో కలసి ప్రస్థానం చేసినది కూడ సోమవారమే. సూర్ పర్వతము నుండే ఆరోజు మక్కావైపు ఎంతో నిరాశతో చూస్తు "ఓ మక్కా ! నీవు నాకు ప్రపంచ నగరాలన్నింటిలో అన్నింటికన్న ప్రీతికరమైనదానివి. కాని నీ పౌరులు నన్ను ఇక్కడ ఉండనీయడం లేదు " అని సంబోధించిరి.

మక్కా లో ప్రవేశించునప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) వారి (స) ఒంటె ముక్కుతాడు పపట్టకొని వారితో మాట్లాడుచుండిరి. మక్కా విజయ వార్త తెలుపబడిన ఫతహ్ అధ్యాయమును కూడ పఠించుచుండిరి. వారు (స) నేరుగా ఖానా కాబా చేరుకొని ఒంటెపై కూర్చొని7 పర్యాయములుఖానా కాబా ప్రదక్షణలు చేసిరి. అప్పుడు వారి (స) చేతిలో ఒక కర్ర ఉండెను. హజ్రత్ ఇబ్రాహీం (అ), హజ్రత్ ఇస్మాయిల్ (అ) ఏకదైవారాధన కొరకు ఖానా కాబా నిర్మించి యుండిరి. సన్మార్గము కోల్పోయిన వారి సంతానము దానిని విగ్రహాల ఖనిగా మార్చిరి. హుజూర్ (స) దాని చుట్టు తిరుగుచూ అక్కడ పెట్టబడిన 360 విగ్రహాలలో ఒక్కొక్కదానిని కర్రతో కొట్టుచూ " జా అల్ హఖ్ఖ్ వజహఖల్ బాతిలు ఇన్నల్ బాతిల కాన జహుఖా " అని పఠించసాగిరి.

ఈ సూక్తి ప్రస్థానము కంటే ముందు బనీ ఇస్రాయిల్ అధ్యాయములో అవతరించి యుండెను. ఇందులో ప్రస్థానాము మరియు మక్కా విజయమును గూర్చి వార్తనివ్వబడినది. ఇది ప్రస్థానము కన్న ముందే అవతరించిన అధ్యాయమని ఐరోపా రచయితలు కూడ అంగీకరించిరి. ఈ అధ్యాయములో ఇట్లు తెలుపబడెను.

"వ ఖుల్ రబ్బి అద్‌ఖిల్నీ ముద్‌ఖల సిద్‌ఖిన్ వఅఖ్‌రిజ్‌నీ ముఖ్‌రజ సిద్‌ఖిన్ వజ్‌అల్లీ మిల్ల దున్‌క సుల్తానన్ నసీర. వఖుల్ జా అల్ హఖ్ఖ్ వజహఖల్ బాతిలు

ఇన్నల్ బాతిల కాన జహూఖా." (బనీ ఇస్రాయిల్ : 81-82)

అనగా నీవిట్లనుము: ఓనా ప్రభువు! ఈ నగరము అనగా మక్కాలో సత్యవంతునిగా నన్ను ప్రవేశింపజేయుము. ఈ ప్రస్థానము తరువాత విజయము, ఆధికారము ప్రసాదించి ఈ నగరము నుండి నా బయలుదేరుటను సత్యముతో నుండునట్లు నన్ను వెడలనిమ్ము. తన సన్నిధి నుండి నాకు విజయము, సహాయము ప్రసాదించుము. ఇంకను ఇట్లనుము. సత్యము వచ్చెను, అసత్యము అనగా అన్యారాధన పరాజయముతో పలాయనమయ్యేను. అసత్యము నిశ్చయముగా పలాయనమే అగును. ఈ భవిష్యవాణి అక్షరాల పూర్తగుచున్న అబూబకర్ (రజి) దీనిని పఠించుచున్న సందర్భమున ముస్లిముల, అవిశ్వాసుల హృదయాలలో మెలకెత్తిన మనోభావాలను అక్షరాలలో వివరించుట అసంభవం. ఎట్టకేలకు ఇబ్రహీమ్ (అ) ప్రదేశమును మరల ఏక దైవారాధన కొరకు ఆ దినము ప్రత్యేకించబడెను. విగ్రహాలు శాశ్వతముగా విరగగొట్టబడెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహివసల్లం హుబుల్ నామము గల విగ్రహంపై కర్రతో కొట్టగా అది క్రింద పడి విరిగిపోయెను. అప్పుడు హజ్రత్ జుబైర్ (రజి) అబూసుఫ్యాన్ వైపు హాస్యముతో చూచి ఇట్లనెను. అబూసుఫ్యాన్ నీకు గుర్తుందా! ఒహద్ రోజు ముస్లిములు తీవ్రముగా గాయపడి ఒకచోట నిలిచి ఉన్నప్పుడు నీవు గర్వముతో " అ అలు హుబుల్, అ అలు హుబుల్ " అని నినాదించితివి. అనగా హుబుల్ స్థానము గొప్పది, హుబుల్ స్థానము గొప్పది. మీరు ఆరోజున హుబుల్‌యే విజయమును ప్రసాదించి యుండెను. నేడు చూచుచున్నావా! అదిగో హుబుల్ ముక్కలు ముక్కలై పడి యున్నది. అబూసుఫ్యాన్ ఇట్లనెను. జుబైర్ (రజి) ఇకపై ఆ మాటలను వదిలివేయుము. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆరాధ్యుడు కాకుండా మరొక ఆరాధ్యుడు ఉన్నచో నేడు మనము చూస్తున్నది ఎన్నటికి జరగకపోవును.

ఖానా కాబాలోపలి భాగములో చిత్రించబడిన హజ్రత్ ఇబ్రాహీం (అ) చిత్రాలను తుడిచి వేయాలని హుజూర్ (స) ఆజ్ఞాపించిరి. అల్లాహ్ వాగ్దానములు నెరవేరినందున కృతజ్ఞతగా కాబా గృహములో రెండు రకాతుల నమాజ్ సల్పిరి. ఆ తరువత బయటకు వచ్చి కూడ రెండు రకాతుల నమాజ్‌లు సల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా లోపలి చిత్రాలను తుడిచి వేయు బాధ్యతను హజ్రత్ ఉమర్ (రజి) కు అప్పగించిరి. హజ్రత్ ఇబ్రహీం (అ)ను మేము కూడ సందేశహరుడిగా విశ్వసించెదమని హజ్రత్ ఇబ్రహీం చిత్రమును తుడిచివేయలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ఆ చిత్రమును అలాగే ఉండుటను చూసి " ఓ ఉమర్! నువ్వు చేసిన ఈ పని ఏమిటి?. అల్లాహ్ తఆలా " మా కాన ఇబ్రాహీము యహూదియ్యన్ వలా నస్రానియ్యన్ వలాకిన్ కాన హనీఫన్ ముస్లిమ వమా కాన మినల్ ముష్రికీన్. " (ఆలే ఇమ్రాన్: 68) అని అదేశించలేదా? అని అడిగిరి. అనగా ఇబ్రాహీం యూదుడు కాదు, క్రైస్తవుడు కాదు. అతడు ఎల్లప్పుడు అల్లాహ్ యందు భక్తి నిలిపి విధేయుడిగా నుండేడి వాడు. అతడు ఇతరులను అల్లాహ్‌తో జత గూర్చి ఆరాధించేవాడు కాదు. కావున హుజూర్(స) ఆజ్ఞతో ఆ చిత్రమును కూడ తుడిసివేయబడెను. దైవ చిహ్నములను చూసి ముస్లిముల హృదయాలు విశ్వాసముతో పొంగిపొర్లాడుతుండెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవము పట్ల వారికి గల నమ్మకము రెట్టింపు అగుచుండెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జంజం చెలిమ నుండి త్రాగుటకు నీరు తెప్పించినప్పుడు దానిలో కొంత నీటిని త్రాగి మిగిలిన నీటితో ప్రక్షాళన చేసుకొనిరి. అప్పుడు వారి శరీరము నుండి ఒక్క బిందువు కూడ క్రిందపడలేకుండెను. ముస్లిములు వెంటనే ఆ నీటిని శుభముగా భావించితమ శరీరమునకు అద్దుకొనేవారు. తమ ప్రజలతో ఇంతటి గౌరవమును పొందిన రాజును మేము ఎన్నడు చూడలేదని అన్యారాధకులు వాఖ్యానించుచుండిరి.

తర్వాత మక్కా ప్రజలు వారి ముందు ప్రవేశ పెట్టబడిరి. వారిట్లనిరి. ఓ మక్కా ప్రజలారా! అల్లాహ్ సంకేతములు ఏ విధముగా అక్షరాల పూర్తి అయినవో చూచితిరిగదా!. ఏకదైవారాధన చేయుచున్న నిరుపేదలను మీరు హింసించి, దౌర్జన్యమునకు పాల్పడినందుకు మీతో ఎలా ప్రతీకారము తీసుకోవలెను?. అందుకు మక్కా ప్రజలు యూసుఫ్ అలైహిస్సలాం తన సోదరులతో వ్యవహరించినట్లే మీరు కూడ మాతో వ్యవహరించాలని మేము ఆశిస్తున్నామని సమాధాన మిచ్చిరి. అల్లాహ్ మహాత్యముతో పవిత్ర ఖుర్‌ఆన్‌లోని యూసుఫ్ అధ్యాయంలో ముందే భవిష్యవాణి చేయబడిన అక్షరములే వారి నోటి నుండి వెలువడినవి. "యూసుఫ్ (అ) తన సోదరులతో వ్యవహరించినట్లే నీవు మక్కా వారితో వ్యవహరించెదవని" అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు మక్కా విజయానికి 10 సంవత్సరాల ముందే తెలిపెను. మక్కా ప్రజల నోట హుజూర్ (స) యూసుఫ్ (అ) ను పోలిన వారని స్పష్టమైనది, పైగా యూసుఫ్‌కు తన సోదరులపై విజయం లభించినట్లే మక్కా వారిపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లంనకు విజయం లభించినట్లు ఋజువైనది. అందుకే హుజూర్ (స) కూడ " తస్రీబ లా తస్రీబ అలైకుముల్ యౌమ్ " అనగా అల్లాహ్ ప్రమాణముగా నేడు మీకు ఎటువంటి శిక్ష, మందలింపు ఉండదు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాబా సందర్శనకు చెందిన ఇతర ప్రార్థనలో నిమగ్నమై, తమ జాతిని కరుణిస్తూ, క్షమిస్తూ ఉండగా అన్సార్‌లు మాత్రం అంతర్గతముగా విచారపడుచుండెను. సైగలతో ఒకరినొకరు ఇట్లనుకొను చుండిరి. బహుశా నేడు మనము మరియు అల్లాహ్ ప్రవక్త విడిపోవుచున్నాము. ఎందుకనగా వారి నగరమును అల్లాహ్ వారి చేత జయింప జేశాడు. వారి జాతి వారిని విశ్వసించినది. అన్సార్‌ల సందేశాలను వెంటనే అల్లాహ్ తాలా సువార్త వాణి ద్వారా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపినాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తలను పైకెత్తి అన్సార్‌ల వైపు చూస్తు ఇట్లు ప్రవచించిరి. ఓ అన్సార్‌లారా! ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తన నగర ప్రేమ బాధించునని, తన జాతి వారి అనురాగం గుర్తుకువచ్చునని మీరు ఆలోచించుచున్నారా?. అని ప్రశ్నించగా, అందుకు అన్సార్‌లు ఓ రసూలుల్లాహ్! మీరు తెల్పునది నిజమే. మా హృదయాలలో అట్టి ఆలోచనలు తట్టినాయని సమాధాన మిచ్చిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఇలా ప్రశ్నించిరి. నా పేరు ఏమిటో మీకు తెలుసునా?. అనగా నేను అల్లాహ్ దాసుడను, అతని ప్రవక్తను. ఇస్లాం ధర్మము బలహీనముగా ఉన్న కాలములో మీరు మీ ప్రాణాలు త్యాగము చేసినారు. అలాంటి మిమ్ములను విడిచి నేను ఎక్కడికి వెళ్ళగలను. మరల ఇట్లనిరి. అలా ఎన్నడు జరుగదు. నేను అల్లాహ్ దాసుడను. అతని ప్రవక్తను. నేను అల్లాహ్ కొరకే నా స్వస్థలమును వీడితిని. ఆ తరువాత నేనెప్పుడు నా స్వస్థలమునకు తిరిగి రాలేదు. నా జీవితము మీతోనే మమేకమై ఉన్నది. నా మరణము మీ మరణముతోనే ముడిపడి యున్నది. అన్సార్‌లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రసంగమును విన్న తరువాత రోదిస్తూ ముందుకు వచ్చి " ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ ప్రమాణము! మేము అల్లాహ్‌పై, అతని ప్రవక్తపై అపోహపడితిమి. వాస్తవమేమనగా అల్లాహ్ ప్రవక్త మమ్ములను గాని మా నగరమును గాని వదిలివేసి మరోచోట స్థిరపడిపోవును అనే ఆలోచననే మేము తట్టుకోలేక పోవుచుంటిమి" అని వివరణ ఇచ్చుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " అల్లాహ్, అతని ప్రవక్త మీరు నిర్దోషులని భావించి, మీ విశ్వసనీయతను బలపర్చిరి" అని సాక్ష్యమిచ్చెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అన్సార్‌ల మధ్య జరుగుచున్న ఈ ప్రేమానురాగల సంభాషణలను వినుచున్న మక్కా ప్రజలు తమ కంట నీరు కార్చకుండా హృదయముతోనే నిశ్చయముగా రోదించసాగిరి. ప్రపంచములో అత్యంత విలువైన వజ్రమును అల్లాహ్ మక్కా వారికి ప్రసాదించెను. కాని వారు దానిని తమ గృహముల నుండి తీసిపారవేసిరి. ఇప్పుడది అల్లాహ్ కృప, సహాయముతో మరల మక్కాకు వచ్చియుండెను. తన వాగ్దానము వలన, తన ఇష్టముతో, తన సంతోషముతో మరల మక్కాను వీడి మదీనాకు తిరిగి వెళ్ళిపోవుచున్నాడు.

క్రూరముగా హత్యలు చేసినందున, హింసలు పెట్టినందున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొందరిని హత్య చేయవలెనని తీర్మానించిరి. వారిలో చాలా మందిని పలువురు ముస్లిముల మధ్యవర్తిత్వముతో వారు క్షమించిరి. అటువంటి వారిలోనే అబూజహ్ల్ కుమారుడు అక్రమ కూడ ఉండెను. అక్రమ భార్య హృదయపూర్వకముగా ఇస్లాం స్వీకరించి ఉండెను ఓ రసూలుల్లాహ్! అక్రమను కూడ క్షమించుమని ఆమె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వేడుకొనెను. అవును! మేము అతన్ని క్షమించితిమని వారు (స) తెలిపిరి. అక్రమ ఎబిసినియాకు పారిపోవుచుండెను. భార్య తన భర్త ప్రేమలో అతన్ని వెతుకుచు వెంటాడెను. వారు యన్బూ ఓడ రేవు వద్ద ఒక పడవలో కూర్చొని అరబ్‌ను శాశ్వతంగా వీడుటకు సిద్ధముగా నుండిరి. ఇంతలోనే చెరిగిపోయినా తల వెంట్రుకలతో, బాధాతప్త భార్య భయపడుచు సముద్ర తీరమునకు చేరుకొని ఇట్లనెను. ఓ నా చిన్నాన కుమారుడా! ( అరబ్ స్త్రీలు తమ భర్తలను చిన్నాన కుమారుడా అని పిలుచుకునేవారు) ఇంతటి నిర్మల హృదయుడైనా, ఇంతటి దయాసాగరున్ని వదిలి నీవెక్కడికి వెళ్ళుచున్నావు. అక్రమ ఆశ్చర్యముతో తన భార్యను ఇట్లడిగెను. ఇన్ని శత్రుత్వములకు పాల్పడిన నన్ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను క్షమించుదురా?. అక్రమ

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 01- 08 AUG 2024 Issue No. 31 - 32.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

భార్య ఇట్లనెను. అవును. అవును నేను వారితో వాగ్దానము తీసుకొంటిని. వారునిన్ను క్షమించిరి. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు ఓ రసూలుల్లాహ్! మీరు నాలాంటి వాడిని కూడ క్షమించినారని నా భార్య నాకు తెల్పింది. అందుకు వారు(స) ఇట్లనిరి. అవును నీ భార్య చెబుతున్నది నిజమే. మేము నిన్ను క్షమించితిమి. అక్రమ ఇట్లనెను. ఇంతటి కఠిన శత్రువులను క్షమించువారు అసత్యులు కాలేరు. అల్లాహ్ ఒక్కడే, అతనికి సమానులు ఎవరు లేరని నేను సాక్షమిచ్చుచున్నాను. ఓ ముహమ్మద్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు అతని దాసులు. అతని ప్రవక్త అని నేను సాక్షమిచ్చుచున్నాను. తర్వాత పశ్చాత్తాపముతో తల దించుకొనెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఈ పశ్చత్తాపమును చూసి, అతని సంతృప్తి కొరకు ఇట్లనిరి. అక్రమ మేము నిన్ను క్షమించడమే గాకుండా నీవు కోరుకున్నదానిని నాకు సాధ్యమైనచో నీకు నేను బహుకరించెదనని తెలుపెను. అందుకు అక్రమ ఓ రసూలుల్లాహ్! నేను మీ పట్ల చూపిన శత్రుత్వమును అల్లాహ్ తాలా క్షమించవలెనని మీరు ప్రార్థన చేసినచో ఇంతకంటే ఎక్కువ నేనేమి కోరెదను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌ను సంబోధించుచు ఇట్లనిరి. ఓనా అల్లాహ్! అక్రమ నాతో చేసిన శత్రుత్వములన్నింటిని క్షమించుము. అతని నోట వెలువడిన దూషణములన్నింటిని క్షమించుము. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి తన దుప్పటి తీసి అతనికి కప్పి ఇట్లనిరి. ఎవరైన అల్లాహ్‌ను విశ్వసించి మా వద్దకు వచ్చినచో మా గృహము అతని గృహము, మా ప్రాంతము అతని ప్రాంతమగును.

చాలా సంవత్సరాల క్రితం ముమమ్మద్ రసలూఉల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల ముందు ప్రస్తావించిన భవిష్యవాణి అక్రమ విశ్వాసమును ప్రకటించటముతో పూర్తి అయినది. వారిట్లు తెల్పియుండిరి. నేను స్వర్గములో ఉన్నట్లు స్వప్నమును చూసితిని. అక్కడ నేను ద్రాక్ష గుచ్ఛములను చూసి ఇది ఎవరి కొరకని అక్కడి వారిని ప్రశ్నించితిని. సమాధానం ఇచ్చువారు ఇది అబుజహల్ కొరకని సమాధానం ఇచ్చిరి. ఈ విషయము నాకు విచిత్రముగా అనిపించి ఇట్లనుకొంటిని. స్వర్గములో విశ్వాసులు తప్ప మరెవరు ప్రవేశించరు. మరి అబుజహల్ కొరకు ద్రాక్ష ఎట్లు అందించబడును. అక్రమ విశ్వసించినప్పుడు వారిట్లనిరి. ఆ గుచ్ఛము అక్రమ కొరకు యుండెను. అల్లాహ్ తనయుని బదులు తండ్రి పేరును చూపించెను. స్వప్నములో తరుచుగా ఇటులనే జరుగును.

హత్యాదేశము ఇవ్వబడిన వారిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూతురు హజ్రత్ జైనబ్ (రజి) మృతికి కారకుడైనా హబ్బార్ కూడ ఉండెను. హజ్రత్ జైనబ్ ఒంటె త్రాడును అతడు కత్తిరించినందున హజ్రత్ జైనబ్ క్రింద పడి పోయిరి. అందువలన వారికి గర్భస్రావం జరిగెను. కొద్ది కాలము తరువాత ఆమే మృతి చెందిరి. ఇతర నేరములతో పాటు ఈ నేరము వలన కూడ అతడు మరణశిక్షకు అర్హుడయ్యేను. ఈ వ్యక్తి కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లనెను. ఓ దైవ సందేశహరుడా! నేను మీతో పారిపోయి ఈరాన్ వెళ్లియుంటిని. అప్పుడు నేను ఇలా ఆలోచించితిని, అల్లాహ్ తన సందేశహరుని ద్వారా మా అన్యారాధ భావాలను దూరము చేసెను. మమ్ములను ఆధ్యాత్మిక వినాశనము నుండి రక్షించెను. ఇతరుల వద్దకు పోయే బదులు వారి వద్దకు వెళ్లి నా నేరములను ఒప్పుకొని క్షమాపణలు కోరవలెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ హబ్బార్ ! నీ హృదయంలో అల్లాహ్ ఇస్లాం ప్రేమను పుట్టించినప్పుడు నేను నీ నేరములను ఎందుకు క్షమించను. బాధపడకు బాధపడకుము . నేను నిన్ను క్షమించితిని. నీ గత నేరములను ఇస్లాం అంతమొదించెను.

ఈ అధ్యాయమును పొడిగించుటకు ఇక్కడ అవకాశం లేదు. ప్రమాదకర నేరస్తులను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొద్ది సాధారణ సాకులతో క్షమించిరి. అధికుల సంఘటనలు బాధకరమైనను రసూలుల్లాహ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణించిన తీరును ప్రస్తావించినచో కఠిన మనస్సు గల మానవడు కూడ ప్రభావితము కాక మానడు. ✡✡✡

ఒక సంఘటన సాటిలేనిది. దానిని ఎప్పుడు చదివినా ఒక నూతన ఉత్సాహము కలుగును. ఒక అనుచరుడు, ఆం హజ్రత్ (స.అ.స) గారి అతిథి కొరకు తన పిల్లలను మభ్యపెట్టి, బుజ్జగించి పడుకోబెట్టెను. స్వయముగా ఆకలితో ఉండిరి. కాని అతిథికి తెలియకుండా జాగ్రత్త పడిరి. ఆ అన్సారీ ఇలా తెలిపినారు: ఆం హజ్రత్ (స.అ.స) గారు ఒక అతిథిని అప్పగించినారు. నేను ఇంటికి వెళ్ళి భోజనానికి ఎదైన ఉందా అని భార్యను అడుగగా, కేవలం పిల్లలకు సరిపోవు ఆహరమే కలదనెను. ఇరువురు చర్చించుకొని పిల్లలను నిద్రపుచ్చారు. అతిథి ముందు ఆహారాన్ని ఉంచి, దీపము ఆర్పిము అని సలహా ఇవ్వగా,ఆమే అలాగే చేసినారు. మరియు వారిద్దరు కూడ భోజనం చేస్తున్నట్లు శబ్దం చేయసాగిరి. ఈవిధంగా ఆ అతిథికి ఆహరం తినిపించగా. అలా ఆ అతిథి తృప్తిగా భోజనం చేసిరి. మరుసటి రోజు ఆ అన్సారి ముహమ్మద్ సల్లలాహు అలైహివసల్లం సన్నిదికి హాజరైనప్పుడు, ప్రవక్త గారు చిరునవ్వు చిందించి ఇట్లనిరి. మీరు ఉపాయముతో అతిథికి భోజనము తినిపించిన విధానమును చూసి అల్లాహ్ తఆలా కూడ హాస్యించెను.

(సహీ బుఖారీ కితాబుల్ మనాకిబ్ బాబ్ ఖౌలుల్లాహ్ వ యుఉస్సరూన అలాఅన్ ఫుసహుమ్ వలౌ కానబిహిమ్ ఖసాసత హదీస్-3798)

అల్లాహ్ తఆలాకు ఈ అతిధ్యము ఎంత నచ్చెననగా దీనిని గూర్చి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కూడ తెలిపెను. ఈ అనుచరులు తమపైనే కాకా తమ పిల్లలపై కూడ అతిధులకు ప్రాధాన్యత నిచ్చేవారు. నిశ్చయముగా ఇటువంటి వ్యక్తులు అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొంది ఇరు లోకాల వరములకు వారసులగుదురు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును చూచి, వారి బోధన వలన అనుచరులలో ఈ స్ఫూర్తి కలిగినది.

ఒక ఉల్లేఖనములో హజ్రత్ ముహమ్మద్ సల్లలాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు: అల్లాహ్ తఆలాను, ప్రళయ దినమును విశ్వసించు వ్యక్తి, మంచి మాటలు చెప్పాలి, లేదా మౌనంగా ఉండాలి.. అల్లాహ్ తఆలాను, ప్రళయ దినమును విశ్వసించు వ్యక్తి తమ పొరుగువారిని గౌరవించవలెను. అల్లాహ్ తఆలాను, ప్రళయ దినమును విశ్వసించు వ్యక్తి తమ అతిధిని గౌరవించవలెను.

(అల్ ముఅజ్జముల్ కబీర్ అల్ తిబ్రానీ-సంపుటి 5, పుట-233, బాబ్ జాయి అబ్దుర్రహ్మాన్ బిన్ అబీ ఉమర్‌హు అన్ జైద్ బిన్ ఖాలిద్, హదీసు-5187, దార్ అహ్యాఅ అల్ తిరాస్ అల్ అరబీ- క్రీ.శ.॥ 2002)

విశ్వాసిగా మారుటకు ఈస్థాయే కావాలి. విశ్వాస పరిపూర్ణతకై ముందుకు సాగానిచో అల్లాహ్ తాఅలా సహకారము లభిస్తుంది. అల్లాహ్ తాఅలా సహయం లభించినప్పుడే, మానవుడు ఇరులోకాల వరములను పొందుతాడు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతిధులను (అనుచరులకు) అప్పగించి, ఆథిధ్యం ఎలా జరిగిందని అడిగి తెలుసుకునేవారు. ఒక ఉల్లేఖనంలో ఇట్లు కలదు: ఒక సారి అబ్దుల్ ఖైస్ తెగ అతిధుల బృంధం రాగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరి ఆతిధ్యాన్ని అన్సార్‌లకు అప్పగించిరి. అన్సార్‌లు వారిని తమ వెంట తీసుకువెళ్లారు. మర్నాడు ఉదయం వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాగా, ఆతిధ్యం ఏలా జరిగినదని అడిగి తెలుసుకొనగా, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! వారు మాకొరకు మెత్తని పడకను ఏర్పరచి, మాకు సు:ఖాన్ని అందించారు. మంచి భోజనాన్ని ఎర్పాటు చేసినారు. మరియు గ్రంధాన్ని, సాంప్రధాయాన్ని బోధించారు. వారు చాలా ఉత్తములు.

(ముస్నద్ బిన్ బల్-సంపుటి 6, పుట-118-119, హదీసు నెం॥ 17985,ఆలిముల్ కుతుబ్ బేరూత్-1999)

(ప్రవక్త స.అ.స అనుచరులు) తమ సమావేశలలోను అల్లాహ్‌తాఅలా మరియు ప్రవక్త (స.అ.స) మాటలనే మాట్లాడుకునేవారు. అతిథులు ఎవరి గృహములలోనైతే బసచేస్తున్నారో వారు రాత్రుల్లో వ్యర్థమాటల్లో తమ సమయాన్ని వృధా చేయకుండా ఈ రోజులలో అల్లాహ్, ప్రవక్త ఉపదేశాల స్మరణలో గడపండి. ఇందులో పిల్లలు, యువకులు కూడా ఉంటారు. కావున మంచి మాటలు మాట్లాడాలి, మంచినే బోధిచాలి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz